మార్చి 8 నూరేళ్ల ప్రత్యేక సంచిక

# క్రాంతి

లోపలి పేజీల్లో...


| | |
|---|---|
| చరిత్రలో మహిళా ప్రస్థానం | ........ 6 |
| చారిత్రక పోరాటాల్లో మహిళ | ........ 8 |
| సామ్రాజ్యవాద వ్యతిరేక... | ........ 14 |
| డీకే మహిళా ఉద్యమం | ........ 17 |
| పోరాట వార్తలు | ........ 21 |
| రెక్టిఫికేషన్ వ్యాసం | ........ 26 |
| తమిళ ఈళం పోరాటం... | ........ 35 |
| కా. రాజు జీవిత చరిత్ర | ........ 39 |


సి.పి.ఐ. (మావోయిస్టు) ఎ.పి., ఎస్.టి., ఎ.ఒ.బి. కమిటీల అధికార పత్రిక

సంపుటి: 34 సంచిక: 2 మార్చి - ఏప్రిల్ 2010 వెల: పది రూపాయలు

# వందేళ్ల అంతర్జాతీయ మహిళా దినపు వారసత్వాన్ని సమరశీలంగా కొనసాగిద్దాం!

## స్త్రీ విముక్తి పోరాటాలను బలోపేతం చేద్దాం!!

అంతర్జాతీయ మహిళా దినానికి వందేళ్లు నిండాయి. అంతర్జాతీయ కమ్యూనిస్టు నాయకురాలు క్లారా జెట్కిన్ ఎత్తి పట్టిన అంతర్జాతీయ మహిళా పోరు స్ఫూర్తికి వందేళ్లు నిండాయి.

ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని భారత దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా విప్లవ ప్రజానీకం, ప్రత్యేకించి మహిళా ప్రజానీకం ఈ వందేళ్ల వేడుకలను అత్యంత స్ఫూర్తి దాయకంగా, పోరాటోత్తేజంతో జరుపుకున్నారు. మహిళా విముక్తికి బాటలు వేసే కార్మిక వర్గ విముక్తి పోరును ముందుకు తీసుకెళ్లడానికి ఈ సందర్భంగా మరోసారి ప్రతిన పూనారు.

### శ్రామిక మహిళల ఎత్తిన పిడికిళ్ల నుంచి ఉద్భవించిన 'అంతర్జాతీయ మహిళా దినం'

పార్లమెంటులో 33 శాతం సీట్లను మహిళలకు రిజర్వ్ చేసే మహిళా బిల్లును వందేళ్ల అంతర్జాతీయ మహిళా దినం సందర్భంగా మహిళా లోకానికి కానుకగా ఇస్తున్నామనీ సోనియా–మన్మోహన్‌ల సర్కార్ ప్రకటించింది. అంతేకాదు ఈ సందర్భంగా ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎన్నో సభలనూ, సమావేశాలనూ, ర్యాలీలను జరిపింది. బహుళ జాతి సంస్థలూ, సామ్రాజ్యవాద నిధులతో నడిచే ఎన్నో స్వచ్ఛంద సంస్థలూ కూడా ప్రభుత్వానికి ఏమీ తీసిపోని విధంగా మహిళా దినపు 'వేడుకలను' జరిపాయి. ఈ సంవత్సరమే కాదు ప్రతి సంవత్సరం కూడా ఈ దినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలూ, బహుళజాతి సంస్థలు మహిళా సభలూ, సమావేశాలు జరుపుతాయి. మహిళలకు ముగ్గుల పోటీలూ, వంటల పోటీలూ, కుట్లు అల్లికల పోటీలూ జరుపుతున్నాయి. వీటన్నింటినీ చూస్తుంటే చరిత్ర తెలియని వాళ్లు అంతర్జాతీయ మహిళా దినపు స్ఫూర్తిని వ్యతిరేకంగా అర్థం చేసుకునే అవకాశం వుంది. అంతర్జాతీయ మహిళా దినం ఎలా పుట్టిందో, ఎందుకు పుట్టిందో, నడుస్తున్న చరిత్రలో దాని ప్రాధాన్యత ఏంటో, భవిష్యత్ తరాలకు దాని స్ఫూర్తిని ఎందుకు అందించాలో కూడా అర్థం చేసుకోలేరు.

ఏ దోపిడీ పాలక వర్గాలు నేడు అంతర్జాతీయ మహిళా దినాన్ని పండుగలా, జాతరగా జరపడానికి తెగ ఉబలాటం చూపిస్తున్నాయో, సరిగ్గా ఆ దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా శతాబ్దాలుగా మహిళలు చేస్తోన్న సాహస పోరాటాల్లోంచి అంతర్జాతీయ మహిళా దినం పుట్టింది.

పోరాటం, ఆందోళన, తిరుగుబాటు అనేవి పురుషులకే వర్తింప జేసేలా పితృస్వామ్య సమాజం చేసే ప్రయత్నాలను విఫలం చేస్తూ, వాటిల్లో తమ భాగస్వామ్యం కొరకు, పితృస్వామ్య సమాజ ఆవిర్భావం నుంచీ మహిళలు పోరాడుతూ వస్తున్నారు. ఆ పోరాటం పెట్టుబడిదారీ సమాజంలో ఒక సంఘటిత రూపం తీసుకుంది.

అంతకు ముందటి సమాజాలకు భిన్నంగా పెట్టుబడిదారీ సమాజం మహిళలను స్వతంత్రులుగా సామాజిక ఉత్పత్తిలోకి తీసుకువచ్చింది. అయితే తాను ముందుకు తెచ్చిన స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం అనే విప్లవకర నినాదాలను మహిళలకు వర్తింపజేయాలనే (పురుషులకు కూడా వర్తింప జేయలేదు, వర్తింప జేయడం దాని స్వాభావిక లక్షణం కాదన్నది వేరే విషయం) చిత్తశుద్ధితో అది మహిళలను సామాజిక ఉత్పత్తిలోకి తీసుకురాలేదు. దాని దోపిడీ ప్రయోజనాల కోసం మాత్రమే, శ్రామికుల లభ్యతను పెంచడం కోసం మాత్రమే అది మహిళలను సామాజిక ఉత్పత్తి రంగంలోకి తీసుకువచ్చింది. అదే సమయంలో సూపర్ లాభాలను గడించడానికి, మహిళల శ్రమను మరింత చవకగా దోచుకోవడానికి, ముందటి సమాజాల్లోని పితృస్వామ్యాన్ని బలంగా కాపాడింది. అబలలు, నాజూకైన వారు అనే నమూనాలను కొనసాగిస్తూ దానికి అనుగుణమైన లైంగిక శ్రమ విభజనను ముందుకు తెచ్చింది. దీనివల్ల మహిళల శ్రమను చవకగా దోచుకోవడంతో పాటు, పెట్టుబడిదారీ సమాజానికి చేకూరే మరొక ప్రయోజనం కూడా వుంది– అది శ్రామికుల మధ్య ఒక బలమైన ఐక్యత రాకుండా వుండడం.

అందుకే పెట్టుబడిదారీ సమాజం ఆవిర్భావం నుండి దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక పోరాటాలు జరుగుతూనే వున్నప్పటికీ మహిళల పాత్ర వీటిల్లో నామమాత్రంగానే వుంది. పోరాటాలకు నాయకత్వం వహించిన కార్మిక సంఘాలకు వున్న పితృస్వామ్య దృక్పథం వల్ల అవి మహిళలను సంఘటితం చేసే కృషిని చేపట్టలేదు. వారిని కేవలం సహాయక పాత్రధారులుగానే గుర్తించాయి.

అయితే సామాజిక ఉత్పత్తి క్రమంలో సామాజిక చైతన్యాన్ని సంతరించుకున్న మహిళలు ఎల్లకాలమూ కేవలం పోరాటాల్లో సహాయక పాత్రధారులుగానే వుండలేకపోయారు. కార్మికులుగా తాము అనుభవిస్తున్న దుర్భర పరిస్థితులు వాళ్లను సహాయక పాత్రధారులుగానే ఉండిపోనివ్వలేదు. రోజుకు 15 గంటల పనిదినం, కనీస సౌకర్యాలు లేని నికృష్టమైన పని పరిస్థితులూ, తక్కువ వేతనాలతో వాళ్లు విసిగిపోయారు. పురుష ట్రేడ్ యూనియన్లు తమ సమస్యలను సరిగా పట్టించుకోవడం లేదనే విషయాన్నీ వాళ్లు గ్రహించారు. ఫలితంగా తమ పోరాటాలకు తామే నాయకత్వం వహించడం ప్రారంభమైంది. అలా మొదటిసారిగా మొత్తంగా మహిళలే చేసిన సమ్మెలు 1820లలో అమెరికాలోని న్యూ ఇంగ్లండ్ టైలరింగ్ ట్రేడ్స్‌లో చోటుచేసుకున్నాయి. ఈ సమ్మెల్లో అత్యంత ప్రసిద్ధి చెందిన సమ్మె మసాచుసెట్స్‌లోని లోవెల్ కాటన్ మిల్లులో జరిగింది. ఇలా మహిళలే చేసిన అనేక ఆందోళనల తర్వాత 1844లో 'లోవెల్ మహిళా శ్రామిక సంస్కరణ సంఘం' ఏర్పడింది. మహిళలతోనే ఏర్పడిన యూనియన్ ఇది. రోజుకు 10 గంటల పనివిధానం ఈ సంఘం ప్రధాన డిమాండ్‌గా వుంది. ఈ సంఘం కృషి వల్లనే జౌళి పరిశ్రమల స్థితిగతుల్లో మొట్టమొదటిసారి సంస్కరణలు చోటుచేసుకున్నాయి. క్రమంగా పలురంగాల్లో పని చేస్తున్న మహిళలు యూనియన్లను ఏర్పాటు చేసుకోవడం మొదలైంది. ఇలా సంఘటితం అవుతున్న క్రమంలో మహిళా కార్మికుల పోరాట ఉధృతి పెరిగింది.

1857, మార్చి 8న న్యూయార్క్ నగరంలోని బట్టల, జౌళి కర్మాగారాల్లో పనిచేసే మహిళా కార్మికులు నిరసన చేపట్టారు. పనిపరిస్థితుల మెరుగుదలనూ, 10 గంటల పని దినాన్నీ, సమాన హక్కులనూ, శ్రమకు తగిన వేతనాలనూ డిమాండ్ చేస్తూ వీరు కవాతు చేశారు. ఈ నిరసనకారులపై పోలీసులు దాడులు చేసి నిరసనను అణచివేశారు. అయితే అణచివేత పోరాటాలను శాశ్వతంగా రూపుమాపలేదనే సత్యాన్ని ఆవిష్కరిస్తూ ఈ మహిళలు రెండేళ్ల తర్వాత ఇదే నెలలో తమ మొదటి లేబర్ యూనియన్‌ను స్థాపించుకున్నారు. ఆ తర్వాతి సంవత్సరాల్లోనూ మార్చి 8న నిరసన ప్రదర్శనలు చేపడుతూనే వుండినారు.

51 సంవత్సరాల తర్వాత 1908, మార్చి8న న్యూయార్క్‌లోని కుట్టుపని చేసే మహిళా కార్మికులు తొలి మార్చి 8 పోరాటాన్ని గౌరవిస్తూ కవాతు చేశారు. మహిళలకు ఓటు హక్కు కావాలనీ, శ్రమను అతి చౌకగా దోచుకునే స్వెట్‌షాపులనూ, బాలకార్మిక వ్యవస్థనూ అంతం చేయాలనీ డిమాండ్ చేస్తూ వీరి కవాతు సాగింది. దీన్ని కొనసాగిస్తూ ఇదే సంవత్సరం వివిధ కుట్లు కర్మాగారాల్లో మహిళా కార్మికులు విధులను బహిష్కరించడం, సమ్మెలు చేయడం ప్రారంభించారు.పనిగంటల తగ్గింపునూ, మెరుగైన వేతనం, ఓటింగ్ హక్కులను డిమాండ్ చేస్తూ ఈ సందర్భంగా 15 వేల మంది మహిళలతో ఒక భారీ ప్రదర్శన జరిగింది.

ఈ పోరాటాల పరంపర ఇలాగే కొనసాగుతూ 1909, నవంబర్ 22న 'అప్‌రైజింగ్ ఆఫ్ ట్వెంటీ థౌజండ్' (20వేల మంది తిరుగుబాటు) ప్రారంభమైంది. దీర్ఘకాలికమైన, కష్టతరమైన పోరాటాలను మహిళలు చేయలేరనే వాదనలను పటాపంచలు చేస్తూ ఈ సమ్మె కొనసాగింది. 13 వారాల పాటు, గడ్డకట్టించే చలిలో 16 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసు యువతులు ప్రతిరోజూ పికెటింగ్ చేశారు. ప్రతి రోజూ పోలీసుల లాఠీల దెబ్బలు తిన్నారు. అరెస్టులనూ, జైలు శిక్షలనూ ఎదుర్కొన్నారు.

అమెరికన్ మహిళా కార్మికులు చేసిన ఈ పోరాటాల పరంపర ప్రపంచ చిత్రపటంపై బలమైన ప్రభావాన్ని వేసింది. విదేశాల్లోని విప్లవ ప్రజానీకం, ఉద్యమకారులు సైతం ఎంతో ఉత్తేజాన్ని పొందారు. కామ్రేడ్ క్లారా జెట్కిన్‌ను సైతం ఈ పోరాటాలు గొప్పగా ఉత్తేజపరచాయి. ఈ నేపథ్యంలోనే ఆమె ప్రతి సంవత్సరం ఒక నిర్దిష్టమైన రోజున ప్రపంచవ్యాప్తంగా మహిళలు తమ డిమాండ్ల కోసం వత్తిడి తెచ్చేందుకు కేంద్రీకరించడం కోసం అంతర్జాతీయ మహిళా దినాన్ని స్థాపించాలని భావించింది. దాని కోసం ఒక ప్రణాళికను తయారు చేసి, 1910లో కోపెన్‌హేగెన్‌లో జరిగిన సోషలిస్టు మహిళా అంతర్జాతీయ మహాసభలో ప్రవేశపెట్టింది. ఆమె ప్రతిపాదనను ఆ మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఆ తర్వాత జరిగిన సాధారణ అంతర్జాతీయ సోషలిస్ట్ కాంగ్రెస్‌లో దీనిని మళ్లీ ఏకగ్రీవంగా ఆమోదించారు. అంతర్జాతీయ మహిళా దినాన్ని స్థాపించాలని ఓటు వేసిన వారిలో రష్యన్ విప్లవ నేత కామ్రేడ్ లెనిన్ కూడా వున్నారు.

అంతర్జాతీయ లక్షణాన్ని కలిగి వుండి, మహిళల హక్కుల వుద్యమాన్ని గౌరవించేందుకూ, మహిళలకు విశ్వవ్యాప్త ఓటుహక్కును సాధించేలా సహాయం చేసేందుకూ స్థాపించబడిన ఈ అంతర్జాతీయ మహిళా దినం అమెరికా మహిళా కార్మికులు చేసిన పోరాటాన్ని స్మరించుకుంటుంది. ప్రపంచవ్యాప్తంగా మహిళా శ్రామికులను గౌరవిస్తుంది.

## అంతర్జాతీయ మహిళా దినపు స్ఫూర్తిని నిరంతరం రగిలిస్తున్న శ్రామిక పోరు మహిళలు

1910లో స్థాపించబడిన అంతర్జాతీయ మహిళా దినాన్ని, 1911 నుండీ శ్రామిక మహిళలు ఉత్సాహభరితంగా, ఉత్తేజపూరితంగా జరుపుకోవడం ప్రారంభమైంది. అంతర్జాతీయ మహిళా దినాన్ని జరుపుకోవడానికి నిర్దిష్టమైన తేదీని మహాసభ ఎంపిక చేయలేదు. 1913 వరకూ వేరు వేరు తేదీల్లో దీనిని జరపుకున్నారు. అమెరికాలో ఫిబ్రవరిలో జరుపుకునేవారు, 1911 మార్చి 19న ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్, ఇంకా ఇతర యూరప్ దేశాలలో అంతర్జాతీయ మహిళా దినం మొదటిసారిగా జరిగింది. జర్మనీలో క్లారాజెట్కిన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినం ఉత్తేజభరితంగా జరిగింది. మొదటి అంతర్జాతీయ మహిళా దినం ఎంత గొప్పగా విజయవంతం అయిందంటే, జర్మనీ, ఆస్ట్రియాలు పోటెత్తుతున్న మహిళా సంద్రాలయ్యాయి. చిన్న పట్టణాల్లోని చివరికి గ్రామాల్లోని హాళ్లు కూడా మహిళలతో కిక్కిరిసిపోయాయి.

1913 నుండీ అంతర్జాతీయ మహిళా దినాన్ని మార్చి 8న జరుపుకోవడం ప్రారంభమైంది. రష్యాలో 1913లో మొదటిసారిగా అంతర్జాతీయ మహిళా దినాన్ని జరుపుకున్నారు. అది రష్యాలో చాలా గడ్డుకాలం. అన్ని సభలనూ, సమావేశాలను నిరంకుశ జారు ప్రభుత్వం నిషేధించిన కాలం. ఈ నిర్బంధాన్ని ధిక్కరించే ప్రతిఘటనా చర్యగా రష్యన్ శ్రామిక మహిళలు అంతర్జాతీయ మహిళా దినాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు అరెస్ట్ అయ్యారు. విప్లవం విజయవంతం అయ్యే వరకూ కొనసాగిన అత్యంత నిర్బంధ కాలంలోనూ రష్యాలో అంతర్జాతీయ మహిళా దినపు కేతనాన్ని శ్రామిక వర్గ మహిళలు ఎగరేస్తూనే వుండినారు. అంతర్జాతీయ మహిళా దినాన్ని నిర్వహించడానికి ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని 1914లో బోల్షివిక్ పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయించిందంటే రష్యన్ కమ్యూనిస్టు పార్టీ ఈ దినానికి ఇచ్చిన ప్రాధాన్యతను అర్థం చేసుకోవచ్చు. విప్లవం విజయవంతం అయిన తర్వాత మార్చి 8ని అధికారిక సెలవు దినంగా ప్రకటించారు.

చైనాలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 1924 నుంచీ 'మార్చి 8'ని జరుపుకున్నారు. రష్యాలో వలెనే చైనాలోనూ విప్లవ విజయం తర్వాత మార్చి 8 అధికారిక సెలవు దినమైంది.

ఇలా అంతర్జాతీయ మహిళా దినాన్ని స్థాపించినదీ, దాన్ని తీవ్ర నిర్బంధం నడుమ సైతం ముందుకు తీసుకుపోయిందీ, తీసుకుపోతున్నదీ కమ్యూనిస్టు పార్టీలే.

మన దేశంలో కూడా 80వ దశకం నుంచీ విప్లవ పార్టీల నేతృత్వంలో శ్రామిక మహిళలు 'మార్చి 8'ని జరుపుకుంటున్నారు. దేశవ్యాప్తంగా విప్లవోద్యమం బలంగా వున్న ప్రాంతాల్లో గ్రామ గ్రామాన మార్చి 8ని జరుపుకోవడాన్ని ఒక విప్లవ సాంప్రదాయంగా కొనసాగిస్తున్నారు. మారుమూల ఆదివాసీ గ్రామాల్లోనూ మహిళలు అత్యంత ఉత్తేజభరితంగా మార్చి 8ని జరుపుకుంటూ అంతర్జాతీయతను ఎత్తి పడుతున్నారు. విప్లవ, ప్రగతిశీల మహిళా సంఘాల ఆధ్వర్యంలో పట్టణాల్లోనూ మార్చి 8ని స్ఫూర్తి దాయకంగా జరుపుకుంటున్నారు. 90వ దశకం నడుమ నుంచీ మావోయిస్టు పార్టీ ప్రతీ సంవత్సరం మార్చి 8 సందర్భంగా ఒక పిలుపును ఇస్తూ ఆ పిలుపు చుట్టూ మహిళలను సమీకృతులను చేస్తోంది.

కమ్యూనిస్టు పిలుపుగానే ప్రారంభమైనప్పటికీ జాతి విముక్తి పోరాటకారిణులు సైతం మార్చి 8ని ఒక విముక్తి సంకేతంగా గుర్తిస్తూ దాన్ని జరుపుకుంటున్నారు.

'మార్చి 8' ని జరుపుకుంటున్నారు అంటే కేవలం ఆనాటి పోరాటాలను స్మరించుకోవడం మాత్రమే కాదు. అసమానత్వానికీ, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా నాటి మహిళలు చేపట్టిన ఉద్యమాన్ని నేటి పోరు మహిళలు కొనసాగిస్తున్నారు. నాటి ఉద్యమకారులు ఆశించిన లక్ష్యాన్ని అందుకోవడానికి తీవ్రంగా పెనుగులాడుతూ దృఢంగా ముందుకు సాగుతున్నారు. ఈ ప్రయాణం శాస్త్రీయమైన

మార్గంలో మానవ జాతి విముక్తి లక్ష్యంతో జరుగుతోంది. ఈ క్రమంలో అనన్యమైన త్యాగాలను చేస్తూ నాటి పోరాటకారులకు సగర్వమైన వారసులుగా నిరూపించుకుంటున్నారు. ఎన్నో విజయాలను చరిత్ర పుటల్లో నమోదు చేస్తున్నారు. నాటి పోరాట స్ఫూర్తిని నిరంతరం రగిలింపజేస్తూ భవిష్యత్ తరాలకు అందిస్తున్నారు.

మన దేశంలో మార్చి 8 వారసత్వాన్ని సగర్వంగా కొనసాగిస్తున్నది నక్సల్బరీ పంథాలో నడుస్తున్న శ్రామిక వర్గ మహిళలే! ఆంధ్రప్రదేశ్, ఒడిషా, దండకారణ్యం, బీహార్, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర తదితర మరెన్నో రాష్ట్రాల్లో ఈ మార్గంలో పయనిస్తున్న మహిళలు ఎన్నో చారిత్రత్మక పోరాటాలను నడిపారు, నడుపుతున్నారు.

మహిళా పోరాటశక్తి పట్ల ఎనలేని విశ్వాసం వున్న మావోయిస్టు పార్టీ, సాయుధ దళాలూ, ప్రజా సంఘాల్లో మహిళలను సంఘటితం చేస్తున్నది. వారి శక్తిని మరింతగా వెలికి తెచ్చే ఉద్దేశ్యంతో 80వ దశకం మధ్య నుండి అటవీ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక విప్లవ మహిళా సంఘాల ఏర్పాటుకు పూనుకుంది. ఈ క్రమంలో మొదటి మహిళా సంఘం 1986లో దండకారణ్య ప్రాంతంలో క్రాంతికారీ ఆదివాసీ మహిళా సంఘటన్ పేరుతో ఏర్పడింది. అదే విధంగా బీహార్, ఝార్ఖండ్‌లలో నారీ ముక్తి సంఘటన్, ఆంధ్రప్రదేశ్‌లో విప్లవ మహిళా సంఘం తదితర సంఘాలు అటవీ, గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పడ్డాయి. ఇక పట్టణ ప్రాంతాల్లో వివిధ పేర్లతో దేశవ్యాప్తంగా అనేక మహిళా సంఘాలు ఏర్పడ్డాయి. నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యాన్ని ప్రకటించుకున్న ఈ మహిళా సంఘాలు 90వ దశకంలో ఒక బలమైన ధోరణిగా ముందుకు వచ్చి సామాజిక చిత్రాన్ని విశేషంగా ప్రభావితం చేశాయి. అటవీ, గ్రామీణ ప్రాంతాల్లో ఆదివాసీ, పేద, మధ్య తరగతి రైతాంగ మహిళలు భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లో తమ వర్గ సోదరులకు దీటుగా విస్తృతంగా కదిలి భూమిపై, ఉత్పత్తి సాధనాలపై తమ హక్కును సాధించుకున్నారు. పోరాటాల్లో పెరిగిన మహిళల పాత్ర విప్లవ పార్టీల దృక్పథంలో సైతం మార్పును తెచ్చింది. అంత వరకూ పురుషుల పేరుతోనే వుంటున్న భూమి పట్టాలను స్త్రీ, పురుషులిరువురి పేరిటా ఇవ్వడం మొదలయింది. ఆ విధంగా భూమిపై పురుషులతో పాటు మహిళలు సమాన హక్కులను సాధించుకుంటున్నారు. తమ విప్లవ ఆచరణ ద్వారా మహిళలు 'దున్నేవాడికే భూమి' అనే నినాదంలోని పితృస్వామ్య దృక్పథాన్ని సవరించి 'దున్నేవారికే భూమి'గా ఆ నినాదాన్ని విప్లవీకరించారు. ఆదివాసీ ప్రాంతాల్లో భూమిపై హక్కు కోసమే కాకుండా మొత్తంగా అడవిపై, అడవిలోని సమస్త వనరులపై తమ అధికారం కోసం ఆదివాసీ మహిళలు పోరాడుతున్నారు.

గ్రామీణ, పట్టణ మహిళలు ఏకమై చేసిన చారిత్రక సారా పోరాటం 90వ దశకమంతటినీ తీవ్రంగా ప్రభావితం చేసి మహిళాశక్తిని ప్రపంచానికి చాటింది. సామాజిక రంగంలో తమ భాగస్వామ్యాన్ని గెలుచుకోవడానికి జరుగుతున్న ఈ మహిళా పోరాటాలు మహిళల వ్యక్తిగత జీవితాలను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. వ్యక్తిగత సమస్యలకూ, సామాజిక సమస్యకూ వున్న గతితార్కిక సంబంధాన్ని అర్థం చేయిస్తూనే ఈ మహిళా సంఘాలు స్త్రీలు ఎదుర్కుంటున్న వ్యక్తిగత సమస్యలనూ పోరాట అంశాలుగా మలుస్తున్నాయి.

కుటుంబంలో మహిళలు అనేక విధాల హింసను అనుభవించడం ఒకప్పుడు సాధారణ విషయమే. అదసలు సమాజం దృష్టిలో సమస్యే కాదు. కానీ నేడు మహిళలు ఈ హింస 'ఇంకానా ఇకపై చెల్లదు' అంటున్నారు.

మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, వరకట్న హత్యలకూ, ఇంకా మరెన్నో అణచివేత చర్యలకు వ్యతిరేకంగా మహిళలు ఎన్నో పోరాటాలు చేశారు, చేస్తున్నారు. మహిళా సమస్యలపైనే కాక ఎన్నో సాధారణ సమస్యలపై జరుగుతున్న పోరాటాలకు సైతం మహిళలు నాయకత్వం వహిస్తున్నారు. ఉద్యమ ప్రాంతాల్లో విచ్చలవిడిగా జరుగుతున్న రాజ్యహింసను ప్రతిఘటించడంలో మహిళలే ముందుంటున్నారు.

మావోయిస్ట్ పార్టీలోనూ, పి.ఎల్.జి.ఎ.లోనూ, పార్టీకి చెందిన అన్ని విభాగాల్లోనూ మహిళల పాత్ర పరిమాణాత్మకంగానూ, గుణాత్మకంగానూ పెరుగుతున్నది. శత్రు బలగాలపై సాహసంగా పోరాడుతున్న మహిళా పి.ఎల్.జి.ఎ. సభ్యులు ఎన్నో దాడులకు స్వయంగా నాయకత్వం వహిస్తున్నారు. దండకారణ్యం, బీహార్-ఝార్ఖండ్ వంటి ప్రాంతాల్లో నూతనంగా ఏర్పడుతున్న ప్రజా రాజ్యాధికార అంగాల్లో మహిళల పాత్ర క్రియాశీలకంగా వుంది.

పెరుగుతున్న మహిళల భాగస్వామ్యం విప్లవోద్యమంలోని పితృస్వామ్యంతో తలపడుతూ ఉద్యమాన్ని మరింతగా విప్లవీకరిస్తోంది. ఈ నేపథ్యంలోనే మహిళా విముక్తి మన దృక్పథం అనే డాక్యుమెంటును పార్టీ రూపొందించింది. తర తరాల దోపిడీ, అణచివేతల సంస్కృతి, పితృస్వామిక భావజాలం విప్లవ సంస్థల్లో వ్యక్తమయిన సందర్భాల్లో అంతర్గత పోరాటం, దిద్దుబాటు ఒక అవసరంగానే ముందుకొచ్చాయి. మొత్తంగా 'మహిళ లేని విప్లవం గెలవబోదు' అనే అవగాహన పార్టీ శ్రేణుల్లో మరింతగా అవగతమైంది.

ఈ విధంగా 'మార్చి 8' వారసత్వం అప్రతిహతంగా మన దేశంలో కొనసాగుతోంది.

నిజానికి నేడు మార్చి 8 కేవలం మహిళలు మాత్రమే జరుపుకునే, మహిళలను మాత్రమే సమీకృతులను చేసే అంశంగా లేదు. మహిళల పోరాట దీక్షకు ప్రతీకగా దాన్ని ఎత్తిపడుతూనే స్త్రీ పురుష బేధం లేకుండా శ్రామిక వర్గ ప్రజలందరూ మార్చి 8ని సొంతం చేసుకున్నారు. నాడు పరిమితమైన డిమాండ్లతోనే మొదలైన మార్చి 8 పోరాటం నేడు ఒక సమూల మార్పుకు దిక్సూచిగా మారింది.

ఇదీ అంతర్జాతీయ మహిళా దినపు చరిత్ర... ఇదీ దాని వారసత్వం కొనసాగుతున్న తీరు!

## రూపాన్ని ఎత్తి పడుతూ అంతర్జాతీయ మహిళా దినపు సారాన్ని దెబ్బతీస్తున్న పాలకవర్గాల కుట్ర

మొదటే చెప్పుకున్నట్టు నేడు పాలకవర్గాలు మార్చి 8న పలు కార్యక్రమాలు జరుపుతూ మహిళా ఉద్ధారక పోజు పెడుతున్నాయి. మార్చి 8ని 'ఘనంగా' జరుపుతున్న పాలకవర్గాలకు మార్చి 8 పట్ల వాస్తవంగా ఉన్న దృక్పథం ఏంటీ? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పుకోవాలంటే నాటి మార్చి8 పోరాటాల పట్ల కానీ, ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ జరుగుతున్న నేటి పోరాటాల పట్లగానీ వాటి వైఖరి ఎలా వుందో చూస్తే సరిపోతుంది.

150 సంవత్సరాల క్రితం జరిగిన మార్చి 8 పోరాటంపై పాలకవర్గాలు విరుచుకు పడ్డాయని తెల్సుకున్నాం. ఆ ఒరవడిలో సాగిన అన్ని పోరాటాల పట్లా అదే వైఖరి చేపట్టిందనీ తెల్సుకున్నాం. అంతర్జాతీయ మహిళా దినం స్థాపించబడిన తర్వాత ఆ రోజున సభలూ, సమావేశాలు జరుపుకోవడాన్ని కూడా పలు దేశాల్లోని పాలక వర్గాలు ఎలా అడ్డుకున్నాయో చూశాం. మన దేశంలోనూ విప్లవ మహిళలు జరుపుకొనే మార్చి 8 కార్యక్రమాలను అడ్డుకోవడానికి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం తెల్సిందే. అంతేకాదు మార్చి8 ఒరవడిలో నేడు మన దేశంలో జరుగుతున్న ఎన్నో మహిళా హక్కుల పోరాటాలపై విరుచుకుపడుతున్న, మహిళా ఉద్యమకారులను హత్యలు సైతం చేస్తున్న చరిత్ర మనకు తెలిసిందే.

మరి మార్చి 8 పట్ల ఇటువంటి వైఖరిని చేపడుతున్న పాలకవర్గాలు, మార్చి 8ని ఎందుకు జరుపుతున్నాయంటే మార్చి 8 సారాన్ని దెబ్బ తీసి దాన్ని ఉత్తి డొల్లగా మిగిల్చేందుకు తప్ప మరెందుకూ కాదు.

ఎంత అణచివేతను ప్రయోగించినా శ్రామిక మహిళలు, మహిళలే కాదు పురుషులు సైతం విశేషంగా సొంతం చేసుకున్న మార్చి 8 వారసత్వాన్ని కొనసాగకుండా అడ్డుకోవడం అసాధ్యమని పాలక వర్గాలకు ఆచరణలో అర్థమైపోయింది. అంతే కాదు అవి కప్పుకున్న కుహనా ప్రజాస్వామ్యపు ముసుగుకు 'మార్చి 8' ని బహిరంగంగా అణచివేయడం అనేది పొసగదు. అందుకే అవి మార్చి 8ని గుర్తిస్తున్నట్టే, గౌరవిస్తున్నట్టే, పాటిస్తున్నట్టే నటిస్తూ దాన్ని వక్రీకరించడానికీ, నీరుకార్చడానికి దాని అర్థాన్నే మార్చడానికీ కుటిల ప్రయత్నాలు చేస్తున్నాయి. అందులో భాగంగానే దానిలోని పోరాట స్ఫూర్తిని తీసివేసి దాన్నొక వేడుకగా మార్చి వేసే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ ఉద్దేశ్యంతోనే 1975లో ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ మహిళా దినాన్ని గుర్తించింది. అప్పటి నుండీ ప్రపంచవ్యాప్తంగా పాలకవర్గాలు అంతర్జాతీయ మహిళా దినాన్ని పాటిస్తున్నాయి.

మార్చి 8 పోరాటం ఎక్కుపెట్టబడిందే పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా, కానీ నేడు బహుళ జాతి కంపెనీలు మార్చి 8ని జరపడానికి పోటీపడుతున్నాయి. అంతేకాదు అవి తయారు చేసిన వస్తు సామాగ్రిని వినియోగించుకోవడం ద్వారా మహిళా విముక్తిని సాధించవచ్చని ప్రచారం చేస్తూ మహిళల పోరాటాన్ని అపహాస్యం చేసే సాహసం చేస్తున్నాయి.

మార్చి 8 పోరాటం సమానత్వం కోసం జరిగింది. కానీ మహిళలను అసమానత్వం లోకి నెట్టి వేసే, లైంగిక శ్రమ విభజనను స్థిరపరిచే ముగ్గుల, వంటల, కుట్లు, అల్లికల పోటీలను ఈ సందర్భంగా నిర్వహిస్తున్నారు. ఫ్యాషన్ పెరేడ్‌లు, అందాల పోటీలనూ నిర్వహిస్తున్నారు. శ్రామిక మహిళా పోరాట దినం రోజున ఫ్యాషన్ పెరేడ్‌లు, అందాల పోటీలు నిర్వహించడమంటే శ్రమైక జీవన సౌందర్యాన్ని వెక్కిరించడమే కాదు, మహిళల వ్యక్తిత్వాన్ని కించపరడం కూడా. మొత్తంగా తమపై ఆపాదించించబడిన ఏ నమూనాలకు వ్యతిరేకంగా మార్చి 8 పోరాటం ఎక్కుపెట్ట బడిందో ఆ నమూనాలను స్థిరపరిచే ప్రయత్నం మార్చి 8 సాక్షిగా చేస్తున్నారు. ఇవన్నీ మార్చి 8 స్ఫూర్తిని తీవ్రంగా దెబ్బ తీసే చర్యలు. ఇదంతా మార్చి 8 నిర్వచనాన్నే మార్చే కుట్ర.

విముక్తిమార్గం నుంచి ఎన్నడో వైదొలిగిన రివిజనిస్టు పార్టీలూ, వాటి అనుబంధ మహిళా సంఘాలు సైతం మార్చి 8ని పాటిస్తూ శ్రామిక వర్గ శ్రేణులను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాయి.

మార్చి 8కి నిజమైన వారసులైన శ్రామిక వర్గ పుత్రికలు, విముక్తి మార్గంలో మరింతగా సంఘటితం అవుతూ బలమైన మహిళా వుద్యమాన్ని నిర్మించి పాలక వర్గాల ఈ కుట్రలను భగ్నం చేయాలి. మార్చి 8 గురించి మాట్లాడే అర్హత దోపిడీ పాలక వర్గాలకు లేనేలేదని చాటాలి.

వందేళ్ల మార్చి 8 సందర్భంగా శ్రామిక వర్గ మహిళలు ఈ కర్తవ్యానికి పునరంకితం కావాలి. ★

నూరేళ్ల మార్చి 8 సందర్భంగా...

చరిత్రలో మహిళా ప్రస్థానం:

# మానవ సమాజ పురోగమనంలో ముందుకు వేసిన ప్రతి ఒక్క అడుగు సాపేక్షిక దృష్టితో వెనుకడుగే

స్త్రీ పురుషుల మధ్య ప్రప్రథమంగా జరిగిన శ్రమ విభజన సంతానోత్పత్తి కోసం జరిగినదే. పునరుత్పత్తి ప్రకృతి సహజమైనది. సహజ శ్రమ విభజన అది. ఆ ప్రక్రియను యాంత్రికం చేసిన వర్గ సమాజం దుర్మార్గమైనది. దంపతీ వివాహంలో స్త్రీ పురుషుల మధ్య ఉండిన వైషమ్యమూ, మొట్ట మొదటి వర్గ వైషమ్యమూ చరిత్రలో ఏక కాలంలో తలెత్తినమాట నిజమే.

తల్లి హక్కు రద్దుకావడంతో స్త్రీల శ్రమకున్న సామాజిక స్వభావం కూడా రద్దయిపోయింది. స్త్రీలు రెండవ శ్రేణికి చెందిన వారుగా మారిపోయారు. మాతృస్వామ్యం పోయి పితృస్వామ్యం వచ్చింది. కుటుంబ వ్యవస్థ గానీ, వివాహ వ్యవస్థ గాని నేటి సమాజపు సూక్ష్మ రూపాలే. సమాజంలో కనబడే వైషమ్యాలూ, వైరుధ్యాలూ కుటుంబంలో కూడా కనిపిస్తాయి.

ఒకప్పుడు వర్గాలు లేవు. ఇవి నాగరిక సమాజానికి చెందినవి. అనాగరిక సమాజం నుండి నాగరిక సమాజం అభివృద్ధి చెందింది. అనాగరిక సమాజాన్ని కూడా దిగువ, నడిమి, ఎగువ అని మూడు భాగాలు చేస్తే అందులో నడిమి, ఎగువ దశల సంధి కాలంలో దంపతీ వివాహ పద్ధతి లేదా దంపతీ కుటుంబం ఉనికిలోకి వచ్చింది. అంతకు ముందు దశల్లో జంట పెండ్లి పద్ధతి వుంది. అది అంతకు ముందున్న గుంపు పెండ్లి నుండి మార్పు చెందింది. గుంపు పెండ్లి నుండి జంట పెండ్లికి మార్పు తెచ్చినది మహిళలే అని సామాజిక పరిశోధకుడు మోర్గాన్ చెప్పినది నిజం. అయితే ఈ దంపతీ వివాహ పద్ధతిని పురుషుడే తెచ్చాడు. ఎందుకు తెచ్చాడు?

ఒకానొక నిర్దిష్ట చారిత్రక దశలో మహిళలపై అణచివేత వునికిలోకి వచ్చింది. దానికి కారణం పితృస్వామ్యపు సామాజిక మూలాలే. వ్యక్తిగత ఆస్తి పుట్టుకతో వర్గ సమాజ ఆవిర్భావం జరిగింది. పురుషాధిపత్యం పుట్టుకతోనే దంపతీ కుటుంబం ఉనికిలోకి వచ్చింది. వ్యక్తిగత ఆస్తిని సమకూర్చుకోవడానికీ, దాన్ని వారసత్వంగా బదలాయించుకోడానికి ఇదొక సాధనంగా మారింది. తల్లి హక్కును కాలదోయడం ద్వారా పితృస్వామిక అణచివేత వ్యవస్థీకృతమయింది. స్త్రీల శ్రమకున్న సామాజిక స్వభావం రద్దయింది. వ్యక్తిగత, గృహ శ్రమగా అది కుదించబడింది. పురుషాధిపత్యం, పితృస్వామ్యం కొరకు పురుషుడు దీనిని తెచ్చాడు. నాగరిక మానవ సమాజ పురోగమన చరిత్ర అయిన వర్గ సమాజంలో పితృస్వామ్యం వ్యవస్థీకృతమైన కారణంగా మహిళల పరిస్థితి అథమ స్థితికి దిగజారి పరాధీనంగా కొనసాగుతున్నది. అందుకే ఎంగెల్స్ "కుటుంబం–వ్యక్తిగత ఆస్తి–రాజ్యాంగాల పుట్టుక' అనే సుప్రసిద్ధ గ్రంథంలో **మహిళా ప్రస్థానం సాపేక్షికంగా తిరోగమనమే** అని వ్యాఖ్యానించాడు.

"తల్లి హక్కు రద్దుకావడం ప్రపంచ వ్యాపితంగా స్త్రీ జాతికి సంభవించిన చారిత్రక ఓటమి. ఇంటిలోనూ పురుషుడే యజమాని అయ్యాడు. స్త్రీ పరిస్థితి హీనమై చాకిరీకి కుదించబడింది. అతడి కాముకత్వానికి ఆమె బానిసగా చేయబడింది. అతనికి పిల్లల్ని కనిచ్చే యంత్రంగా మారిపోయింది" అన్నాడు.

స్త్రీలు సామాజిక ఉత్పత్తిలో తమ ప్రాధాన్యతను కోల్పోయి ఆధీనతా స్థితిలోకి నెట్టబడ్డారు. 2600 సంవత్సరాల క్రితం భారతదేశంలో భూస్వామ్య విధానం ఆవిర్భావంతో పితృస్వామ్య వ్యవస్థీకరణ పూర్తయింది. భూస్వామ్య వర్గ దోపిడీ పీడనలతోపాటు పితృస్వామ్యానికి బలియైన మహిళలు బానిసత్వపు స్థితికి చేరుకున్నారు.

స్త్రీపట్ల భూస్వామ్య విధానపు వైఖరికి అచ్చుగుద్దిన రూపమే మనుధర్మ శాస్త్రం. భూస్వామ్య విధానంలోని పితృస్వామ్యం స్త్రీకిగానీ, ఆమె శ్రమకు గాని ఎటువంటి ప్రత్యేక సామాజిక గుర్తింపు నివ్వలేదు. ఆ విధంగా పితృస్వామిక భావజాలం కారణంగా శ్రామిక మహిళల శ్రమను భూస్వామ్య వర్గాలు ఉచితంగానూ, కారుచౌకగాను దోచుకోవడం సాధ్యం అయింది. మతం, రాజకీయాలు కూడా శ్రమ దోపిడీనే కాకుండా సామాజిక అణచివేతను, మానసిక, శారీరక హింసలను సమర్థించి, పూర్తిగా భూస్వామ్య పితృస్వామ్యానికి సహకరించాయి. భూస్వామ్య సమాజంతో పాటు వర్గ సమాజాలన్నింటిలోనూ కుటుంబం ఒక ఉత్పత్తి యూనిట్, ఒక వినియోగ యూనిట్ కూడా. ఇంటి పనికి, ఇతర పనులకు మధ్య

తేడా లేకపోవడంతో మహిళల పనిలో అత్యధిక భాగాన్ని విస్తృత పరిధి గల ఇంటిపని మింగేసేది. లెనిన్ చెప్పిన విధంగా పితృస్వామికం చిన్న ఉత్పత్తి ఆర్థిక వ్యవస్థలో ఒక భాగంగానూ, పితృస్వామిక ప్రధాన ఆర్థిక లక్షణాల్లో విడదీయరానిదిగాను ఉంది. భూస్వామ్య వ్యవస్థ–కుటుంబ చట్రంలో పితృస్వామ్యం అంతర్భాగం అనేది చరిత్ర నడిచిన క్రమం చూపిన సత్యం కూడా.

ఆస్తిపై, వారసత్వంపై, ఉత్పత్తి సాధనాలపై ఎటువంటి యాజమాన్య హక్కు లేకుండా పోయింది. తమ ఇంటి పనికి, యజమానుల ఇంటి పనికి, ఉత్పాదక పనికి, అంటే నాట్లు, కోతలు, కలుపు తీయడం లాంటి స్త్రీలకు పరిమితమైన నైపుణ్యపు పనికి వేతనం లేని బానిసను చేశారు. ఆమె పనికి స్వతంత్ర ఉనికి లేకుండా తండ్రి, భర్త, కొడుకుల ద్వారా మాత్రమే గుర్తింపునిచ్చారు. పశువులతో సమాన 'హోదా' కల్పిస్తూ, ఒక్కోసారి పశువుల కన్నా హీనంగా, విలువ లేనిదిగా పరిగణించారు. మతం పేరుతో లైంగిక బానిసత్వం (బసివిని, దేవదాసీ)లోకి నెట్టి భోగ వస్తువును చేశారు. ప్రపంచంలో ఏ దేశ చరిత్ర చూసినా భూస్వామ్యపు చీకటి చాచిన పితృస్వామ్యపు కోరలు భయానకం, బీభత్స ప్రధానం కూడా. ఆ చారిత్రక వాస్తవ క్రమంలోనే మనం ఉన్నాం. కొనసాగుతున్నాం.

పెట్టుబడిదారీ సమాజం స్త్రీల జీవితాలలో తీవ్రమైన మార్పులు తెచ్చినట్లు రూపంలో కనబడినా సారాంశంలో పితృస్వామిక దోపిడీ అణచివేత పద్ధతుల్లో మార్పు రాలేదు. పితృస్వామ్యపు భావజాలాన్ని కాపాడుతూ లైంగిక శ్రమ విభజనను ప్రవేశపెట్టి సామాజిక వుత్పత్తిలో మహిళల నుండి అధిక శాతం అదనపు విలువ రాబడుతుంది. సంక్షోభ కాలాల్లో రిజర్వ్ సైన్యంగా వాడుకుంటుంది. ఇంటి పని ద్వారా ప్రత్యక్షంగా శ్రమ శక్తి ఉత్పాదకతను, పరోక్షంగా శ్రమజీవుల ఉత్పాదకతను (పునరుత్పత్తి) సృష్టిస్తున్న మహిళల శ్రమకు పితృస్వామ్యం ఎటువంటి ప్రాధాన్యత లేకుండా చేసి వేసింది. పైగా స్త్రీని సరుకును చేసి సెక్స్ సింబల్‌గా, సెక్స్ వర్కర్‌గా మార్చి వేసింది. సామ్రాజ్యవాద పితృస్వామ్యం సాంస్కృతికంగా స్త్రీని పురుషుని విశృంఖలత్వానికి బలిచేసింది. ప్రపంచీకరణ తెచ్చిన నూతన విధానాలు సామాజిక విలువల పతనానికి, దారితీసి నగ్న, నేరమయ చరిత్రకు పట్టం కడుతున్నాయి.

నేటి భారత అర్ధవలస, అర్ధభూస్వామ్య ఆర్థిక వ్యవస్థ నయా వలస రూపంలో కొనసాగుతున్నది. భూస్వామ్యం, పెట్టుబడిదారీ విధానం రెండూ కలిసి లింగ వివక్షతో మొరటుగా పితృస్వామ్యాన్ని అమలు చేస్తూ, పరమ వికృతంగా మహిళల పరిస్థితులను దుర్భరం చేస్తున్నాయి. బ్రిటీష్ రాకతో వ్యవసాయాధార ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నది. చేతి వృత్తుల ఉత్పత్తి, మహిళల సాంప్రదాయ గృహ ఉత్పత్తి ధ్వంసమయి, అభివృద్ధి నిరోధక పితృస్వామిక దోపిడీ ఆర్థిక వ్యవస్థ ఛిద్రం చేసిన బతుకులకు పరిష్కారంగా సెక్స్ పరిశ్రమకు ఆడ పిల్లలను అమ్ముకునే దుస్థితిని కల్పించింది. ప్రపంచీకరణ, నూతన ఆర్థిక విధానాలు చేసిన వ్యవస్థాగత మార్పులు తెచ్చిన విధ్వంసమే విస్థాపన సమస్య. ఆకలి, దరిద్రం, అనారోగ్యం, ఆత్మహత్యలు, అత్యాచారాలు, అనైతిక ప్రవర్తన, అవినీతి, ఆస్తుల విధ్వంసం, విశృంఖలత, ఒక్కటేమిటి సమస్త దిగజారుడులూ, దారుణాలు, విలువల విధ్వంసం నిత్యకృత్యమై విలయతాండవం చేస్తున్నాయి. సామ్రాజ్యవాదపు నూతన దాడిలో మహిళల బానిసత్వం, వర్గ దోపిడీ పీడన, పితృస్వామ్యాలకు నూతన జవజీవాలు వచ్చాయి. ఇప్పుడు మరింత తిరోగమనంగా, హింసాత్మకంగా, నేరమయంగా, నగ్నంగా, వికృతంగాను భయంగొలుపుతున్నాయి.

అసలు ఇంతకీ పితృస్వామ్యం పునాదా? ఉపరితలమా?

పితృస్వామ్యం, పితృస్వామిక సంబంధాలు ఆర్థిక సంబంధాలే. కేవలం రాజకీయంగా, సాంస్కృతికంగానే కాకుండా ఆర్థికంగా, సామాజికంగా కూడా పురుషులకు ముఖ్యంగా దోపిడీ వర్గాలకు లోబడిపోయిన సంబంధాలు. ఉత్పత్తి సాధనాలపై యాజమాన్య హక్కులు తిరస్కరించడం ద్వారా మహిళల అణచివేతకు భౌతిక పునాదిని కల్పిస్తుంది. వర్గాల ఆవిర్భావం నుండి ఇదే కొనసాగుతుంది. సామాజిక శ్రమ విభజనను లింగ ప్రాతిపదికన నిర్దేశిస్తుంది. ఇంటి పని మొత్తాన్ని స్త్రీల పనిగా మార్చివేసింది. పితృస్వామ్యపు ఆర్థిక పునాది లక్షణాన్ని ప్రధానాంశంగా గుర్తించగలిగితే మహిళా సమస్య పరిష్కారంలో మన విధానం స్పష్టంగా ఉంటుంది. ఒక భావజాలంగా, సామాజిక సంబంధంగా పితృస్వామ్యం ఉపరితల రంగంలో కూడా పని చేస్తుంది. అందుకని పునాది, ఉపరితలం రెండింటిలోనూ పితృస్వామ్యంతో పోరాడాలి.

రివిజనిస్టు పార్టీలు, కొందరు 'సోషలిస్టు ఫెమినిస్టులు' సర్వసాధారణంగా మహిళా సమస్యను ఉపరితలాంశంగానే పరిగణిస్తున్నారు. ఇది స్త్రీల అణచివేతను యాంత్రికంగా పైపైన చూడడంతప్ప మరొకటి కాదు. ఆర్థిక పునాదిని మౌలికంగా మార్చనంత కాలం పితృస్వామ్యంపై పోరాటం అవసరం లేదనే రివిజనిస్టులు వర్గ పోరాటానికీ, మహిళా విముక్తి పోరాటానికి మధ్య పరస్పర సంబంధం ఉందన్న మార్క్సిస్టు సిద్ధాంత దృక్పథంను సరిగా అర్థం చేసుకోలేదు. స్త్రీవాదులు పితృస్వామ్యపు మూలాలను కుటుంబంలోనే చూస్తున్నారు. విస్తృతమైన ఆర్థిక సామాజిక వ్యవస్థతో కుటుంబానికి ఉన్న సంబంధంకు తగిన ప్రాధాన్యతను ఇవ్వకపోవడంతో వీరు

⇨

నూరేళ్ల మార్చి 8 సందర్భంగా...

# భారతదేశ చారిత్రక పోరాటాల్లో మహిళల పాత్ర

రెండు పరస్పర వర్గాల సంఘర్షణలో చరిత్ర ముందుకు ప్రయాణిస్తుంది. కానీ మనదేశంలో ఈ ప్రయాణమంతా లిఖిత చరిత్రగా నమోదు కాలేదు. పాలకులుగా వున్న నాటి రాజులు చరిత్ర రచన పట్ల ఉదాసీనత చూపారు. ముస్లిం పాలకుల శ్రద్ధ వల్లనే చరిత్ర రచన ప్రారంభమైందంటారు. అయితే లిఖిత చరిత్ర పురోగామి వర్గమైన పీడితుల చరిత్రను చాలా వరకు విస్మరించింది, లేకుంటే వక్రీకరించింది. తిరోగామి వర్గమైన దోపిడీ వర్గాల చరిత్రనే అది చరిత్రగా నమోదు చేసింది. దోపిడీ వర్గాల ప్రాపకంలోని చరిత్రకారులు నిష్పాక్షికంగా గానీ, పీడిత వర్గ పక్షపాతంతో గానీ వ్యవహరించలేరు కనుక వారు రచించే చరిత్ర వాస్తవికతను పూర్తిగా ప్రతిబింబించేదిగా వుండదు.

పాలకవర్గాలు రచించిన చరిత్రలోని పరిమితులనూ, వక్రీకరణలనూ ఎత్తి చూపుతూ పీడిత వర్గం సరసన నిలబడ్డ చరిత్రకారులు ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి 'అట్టడుగున పడి కాన్పించని' పీడిత ప్రజల చరిత్రను వెలికి తీస్తూ నమోదు చేస్తూ చరిత్రకు న్యాయం చేకూర్చే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఈ చరిత్రలో సైతం మహిళల పాత్రకు సరైన న్యాయం జరగడం లేదు. బలంగా వేళ్లూనుకు పోయిన పితృస్వామ్య భావజాలమే దీనికి కారణం. మరుగుపరచడానికి, లేదా విస్మరించడానికి ఎంత మాత్రమూ సాధ్యం కాని సందర్భాల్లో మాత్రమే కొందరి మహిళల చరిత్ర కొన్ని పరిమితులతోనైనా సరే చరిత్ర పుటల్లో చోటుచేసుకుంటున్నది. కానీ చరిత్రను తీవ్రంగా ప్రభావితం చేసిన మలుపు తిప్పడంలో కీలకమైన భాగస్వామ్యం వహించిన ఎందరో సాధారణ మహిళల అసాధారణ చరిత్ర ఇప్పటికీ అట్టడుగునే పడివుంది. ఇది మహిళలకే కాదు చరిత్రకే జరుగుతున్న తీవ్రమైన అన్యాయం.

చరిత్రలో అరకొరగా నమోదయిన మహిళల పాత్రను పరిశీలించినా మనకు ఎంతో విస్మయం కలుగుతుంది. ఎన్నో అననుకూలతలనూ, బలమైన పితృస్వామ్య అడ్డంకులనూ ఎదుర్కుంటూ నిలబడ్డతీరూ, కొనసాగిన తీరూ, అద్భుతంగా తోస్తుంది. ఎన్ని అడ్డంకులనైనా ఎదుర్కొని చారిత్రక బాధ్యతను నెరవేర్చిన వారి దృఢ సంకల్పాన్ని ఎత్తిపడుతూ మనం వినమ్రంగా శిరస్సు వంచకుండా వుండలేం.

---

⇨

కూడా పోరాటాన్ని ఉపరితలానికి పరిమితం చేస్తున్నారు. 'స్త్రీ పురుషుల నిజమైన సమానత్వం మొత్తం సమాజం సోషలిస్టు సమాజంగా మారే క్రమంలోనే సాధ్యమవుతుంది' అని లెనిన్ చెప్పిన విషయం సదా గుర్తుండాలి. పితృస్వామ్యం మహిళలను ఆర్థికంగా దోపిడీ చేసి, భావజాలపరంగా అణచివేసే ఒక దృగంశం అనే వాస్తవాన్ని ఎప్పుడూ మరువకూడదు.

అందుకని పునాది ఉపరితలం రెండింటిలోనూ పితృస్వామ్యంతో పోరాడాలి. 1) ఈ పోరాటం వర్గ ఐక్యతను సాధించాలి 2) దోపిడీ పాలకవర్గాల దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా శత్రుపూరితంగా వుండాలి 3) పురుషులకు (వర్గ మిత్రులకు) వ్యతిరేకంగా శత్రురహితంగా ఉండాలి.

మహిళా విముక్తికి "మహిళా సమస్యల పట్ల మన దృక్పథం"లో మనం స్పష్టపరుచుకున్న పై విషయాలను లోతుగా అధ్యయనం చేయడం, ఆచరణలో సాధించడం మనందరి ప్రస్తుత కర్తవ్యం కావాలి.

మహిళల సమస్యలను లోతుగా అధ్యయనం చేయడం, వాటి పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టడం. మహిళా ఉద్యమ పురోగమనానికి అనుగుణంగా కార్యవిధానాన్ని రూపొందించుకుని అమలు చేయడం జరగాలి. మహిళా ఉద్యమ దృష్టితో మహిళల సమస్యల పట్ల శ్రద్ధ చూపడం, యథాలాపకతతో కూడిన పని స్థానంలో దీర్ఘకాలిక దృష్టితో పాటు ఉద్యమంలో పని చేస్తున్న మహిళల అభివృద్ధికి నిర్దిష్ట ప్రణాళిక, ప్రత్యేక కార్యక్రమం అవసరం. ఇదేదో కొద్ది మంది సమస్యగా కాకుండా ఉద్యమ సమస్యగా చూసి పరిష్కరించాలి. పార్టీలో పెరుగుతున్న పితృస్వామిక భావజాలాన్ని పోగొట్టాలి. పితృస్వామ్యంతో పోరాటంలో, పునాది, ఉపరితలాలు రెండింటిలో కూడా నిర్దిష్ట కార్యక్రమం వుండాలి. అందుకు అవసరమైన రాజకీయ ప్రచారం, సైద్ధాంతిక అవగాహన కల్పించడంతోపాటు ప్రజాసంఘ నిర్మాణాలను అభివృద్ధి చేయాలి. మహిళా విముక్తి పోరాటంలో పురుషుల్ని కలుపుకుంటూ మహిళల భాగస్వామ్యాన్ని విస్తృత స్థాయిలో పెంచి పితృస్వామ్య వ్యతిరేక పోరాటాన్ని, వర్గ పోరాటాన్ని సమన్వయించి నడపాలి. చరిత్ర పురోగమనంలోని సాపేక్షిక వెనుకడుగులను చెరిపివేసి సమసమాజ నిర్మాణంలో మహిళల సంపూర్ణమైన, సమానమైన భాగస్వామ్యాన్ని సాధించాలి.

★

లభ్యమవుతున్న వివరాల మేరకు బ్రిటీష్ కాలం నుండి జరుగుతున్న పోరాటాల్లో మహిళల పాత్రను రేఖామాత్రంగా చెప్పుకుందాం.

## ఆదివాసీ పోరాటాల్లో

ఒక దేశాన్ని మరొక దేశం ఆక్రమించుకొని కొల్లగొట్టే అత్యంత అవమానకరమైన, అన్యాయమైన వలస నీతిని ప్రశ్నిస్తూ, బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి మొదటగా సవాల్ విసిరినవారు ఆదివాసులే. బ్రిటీష్ సామ్రాజ్యపు దమననీతికి వ్యతిరేకంగా దేశంలో ఎన్నో ఆదివాసీ సాయుధ పోరాటాలు జరిగాయి. వీటిలో మహిళల భాగస్వామ్యం లేని పోరాటం ఏదీ లేదు. కొందరు మహిళలు నాయకత్వ పాత్రలోనూ కనిపిస్తారు. ఈ క్రమంలో వాళ్లు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. లైంగిక అత్యాచారాలనూ, చిత్ర హింసలను భరించారు, గాయాల పాలయ్యారు, జైలు శిక్షలను అనుభవించారు, చివరికి ప్రాణ త్యాగమూ చేశారు. ఆదివాసీ పోరాటాల్లో బస్తర్ పోరాటాలను ప్రథమంగా చెప్పుకోవాలి. 1774 నుండి 1910 మధ్యకాలంలో బస్తర్‌లో కనీసం పది పెద్ద తిరుగుబాట్లు జరిగాయి. 1824–25లలో జరిగిన పరాల్‌కోట తిరుగుబాటు వీటిలో ఒకటి. అన్ని పోరాటాల్లో వలెనే ఈ పోరాటంలో మహిళలు విస్తృతంగా కదిలారు. రమోతిన్ అనే యువతి ఈ తిరుగుబాటు నాయకుడైన గేంద్‌సింగ్‌కు అండ దండగా వుంటూ నాయకత్వ పాత్రను పోషించింది. ఆదివాసీ మాడియా యువతులను వెంటేసుకొని ఈమె గ్రామ గ్రామం తిరుగుతూ పోరాటజ్వాలలను రగిలించింది. కెప్టెన్ సేన్ నాయకత్వంలో పరాల్‌కోటపై దండెత్తి వచ్చిన ఆంగ్లో–మరాఠా సైన్యంతో, 500–1000 మంది ప్రజలకు నాయకత్వం వహిస్తూ వీరోచితంగా తలపడింది. తనదైన పద్ధతులలో గెరిల్లా యుద్ధతంత్రాన్ని అమలు చేసింది. ఇలా 18 రోజుల పాటు సాగిన భీకర సంగ్రామంలో వీరోచితంగా పోరాడి అమరురాలైంది.

బస్తర్ తిరుగుబాట్లన్నింటిలోకి 1910లో జరిగిన భూంకాల్ పోరాటం అతి పెద్దది. మహిళలు పెద్దెత్తున పాల్గొన్న ఈ పోరాట ఫలితంగా ఆదివాసీ ప్రజలు బ్రిటీష్ పాలనను కూలదోసి తమ రాజ్యాన్ని స్థాపించుకొని 40 రోజులపాటు నిలబెట్టుకున్నారు. రాణి సబరన్ కున్వర్ అనే మహిళ ప్రజల్లో పోరాటాగ్ని రగిలించడంలో ముఖ్యమైన పాత్రను వహించింది. బ్రిటీష్ ప్రభుత్వం ఈమెను అరెస్ట్ చేసి రాయ్‌పూర్ జైల్లో నిర్బంధించింది. జైలు నిర్బంధంలోనే ఆమె అమరత్వం చెందింది.

ఇదే విధంగా బెంగాల్‌లో 1776–1816 మధ్యకాలంలో రెండు దఫాలుగా జరిగిన చు–అర్ తిరుగుబాటు, చోటా నాగపూర్‌లోని కోల్ తిరుగుబాటు(1820–37), బీహార్‌లో జరిగిన సంథాల్ తిరుగుబాటు(1855), ఖర్వార్ ఉద్యమం(1874–79), బిర్సాముండా తిరుగుబాటు (1890–1900)లలోనూ మహిళలు విస్తృతంగా పాల్గొని ఈ పోరాటాలను చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిపారు. బిర్సాముండా తిరుగుబాటులో చురుగ్గా పాల్గొన్న పలువురు మహిళల పేర్లు చరిత్రలో నమోదు అయ్యాయి. ఉల్‌గులాన్ అనే మహిళ నాయకత్వ పాత్రను పోషించింది. మహిళల పాత్ర ఇంతగా వున్నందుకేమో ఈ పోరాటం పితృస్వామ్య వ్యతిరేక అంశాలపై కూడా దృష్టిపెట్టింది.

ఇక తెలుగునాట అల్లూరి నాయకత్వంలోని మన్యం తిరుగుబాటు (1922–24), కొమురం భీం తిరుగుబాటు (1940) ఆదివాసీల పోరాట చేవని ప్రపంచానికి శక్తివంతంగా చాటినవే. ఈ రెండు పోరాటాల్లోనూ మహిళల భాగస్వామ్యం విశిష్టమైనదే. రత్తి అనే మహిళ పేరు నాయకత్వ పాత్రలో వినబడుతుంది. అలాగే కొమురం భీం మరణించినప్పుడు, ఆయన సహచరి కొమురం సోంబాయి పసిబిడ్డను నడుముకు కట్టుకొని యుద్ధం చేసిన వైనం కూడా తరతరాలకూ స్ఫూర్తిదాయకమైనది.

ఆధునిక ఆయుధాలూ, మరెన్నో హంగులూ కలిగిన శక్తివంతమైన సామ్రాజ్యవాదంతో ఎక్కడికక్కడ పరిమితమైన ప్రాంతాల్లో సాంప్రదాయక ఆయుధాలతో చేసిన తిరుగుబాట్లు ఇవన్నీ. కనుక ఇవి అత్యంత పాశవిక అణచివేతకు గురై ఓడిపోయాయి. అయితే వాటి స్ఫూర్తి మాత్రం మాసిపోకుండా తరతరాలకు ప్రసారమవుతోంది. అదే విధంగా నాటి మహిళల పోరు వారసత్వం కూడా కొనసాగుతూనే వుంది.

## సాంఘిక సంస్కరణోద్యమాల్లో

19వ శతాబ్దంలో ముందుకు వచ్చిన సంస్కరణోద్యమాలు మహిళలను విశేషంగా కదిలించాయి. కొన్ని సాధారణ అంశాలను కూడా లక్ష్యంగా చేసుకున్నప్పటికీ సంస్కరణోద్యమాలు ప్రధానంగా మహిళా సమస్యను పట్టించుకున్నాయి. సతి, బాల్య వివాహాలు, బహు భార్యాత్వం, పెళ్లి చేసుకునే స్త్రీ–పురుషుల మధ్య అధిక వయోభేదం, పరదా, వితంతు వివాహాలపై నిషేధం, బాలికల విద్యపై నిషేధం, దేవదాసీ విధానం మొదలైన సమస్యలకు వ్యతిరేకంగా ఉద్యమాలు ముందుకు వచ్చాయి. ఈ సమస్యలు ప్రధానంగా అగ్రకుల మహిళల సమస్యలుగానే వుండినాయి. సంస్కరణోద్యమాలు పరిమిత లక్ష్యాన్ని కలిగినవి. అవి వ్యవస్థ మార్పును కోరుకోకుండా ఉనికిలో వున్న వ్యవస్థలోనే కొంత వెసులుబాటును కోరుకున్నాయి.

ఈ పోరాటాల్లో పాల్గొన్న మహిళలు కుటుంబపరంగా సామాజికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. సాంఘిక బహిష్కరణకు సైతం గురయ్యారు. అయినప్పటికీ నమ్మిన లక్ష్యం

కోసం చిత్తశుద్ధితో వారు పోరాడారు. వీరిలో సావిత్రీబాయి పూలే గురించి విశేషంగా చెప్పుకోవాలి. ఇదే కోవలో పండిత రమాబాయి, రమాబాయి రనడే, విద్యా రాణి నీలకంఠ్, ముత్తు లక్ష్మీ రెడ్డి వంటి వారు కృషి చేశారు.

తెలుగునాట ఉన్నవ లక్ష్మీ బాయమ్మ, కందుకూరి రాజ్య లక్ష్మీ, భండారు అచ్చమాంబ వంటివారు మహిళా ఉద్ధరణకు కృషి చేశారు. వీళ్లంతా కూడా వివిధ మహిళా సంఘాలను స్థాపించారు.

ఇదే సమయంలో ముస్లిం సమాజంలోనూ మహిళల స్థితిగతులపై సంస్కరణాభిలాష మొదలైంది. మహిళల విద్య గురించి చర్చ మొదలైంది. వాళ్ల కోసం ప్రత్యేకంగా పత్రికా, పాఠశాలలు మొదలయ్యాయి. బహు భార్యాత్వం మీద కూడా చర్చ మొదలైంది. ముస్లిం మహిళా సంఘాల ఏర్పాటు మొదలైంది.

సంస్కరణ ఉద్యమమే అయినప్పటికీ తమిళనాడులో పెరియార్ నాయకత్వంలో జరిగిన ఆత్మగౌరవ పోరాటం భిన్నమైనది. సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల మూలాల్లోకి కొంత మేరకు పోయి హిందూ మతాన్ని, బ్రాహ్మణ కులాన్నీ, లైంగిక అణచివేతనీ ప్రశ్నించింది. ఈ ఉద్యమంలో మహిళలు చురుగ్గా పాల్గొన్నారు.1938లో పెరియార్ నాయకత్వంలో ఉధృతంగా జరిగిన హిందీ వ్యతిరేక ఉద్యమంలోనూ మహిళలు విస్తృతంగా కదిలారు.

కుల సమస్యను, దళిత సమస్యను మరింతగా వెలుగులోకి తెచ్చినది అంబేద్కర్. అంబేద్కర్ నడిపిన ఉద్యమంలో కొట్టొచ్చినట్టు కనిపించే ఒక లక్షణం మహిళలు పాల్గొనడం.

## స్వాతంత్ర్య పోరాటంలో

విదేశీ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య సాధనకోసం సుదీర్ఘకాలం పోరాడిన చరిత్ర మన దేశానికి వుంది. 1857లో జరిగిన ప్రథమ స్వాతంత్ర్య పోరాటం సాయుధంగా జరిగింది. ఆ తర్వాత గాంధీ నాయకత్వంలో అది శాంతియుత పోరాటంగా జరిగింది. ఇదే సమయంలో భగత్‌సింగ్ తదితర విప్లవ కారుల నేతృత్వంలో సాయుధ మార్గంలో స్వాతంత్ర్య ఆకాంక్షలు బలీయంగా వ్యక్తమయ్యాయి.

ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం కన్నా ముందే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన తొలియుద్ధాలలో కిత్తూరు రాణి చెన్నమ్మ చేసిన యుద్ధం ప్రముఖమైనది.

ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో రాణుల పాత్ర గురించి కొంత సమాచారం వున్నప్పటికీ సాధారణ మహిళల పాత్ర గురించి చాలా తక్కువ సమాచారమే నమోదు అయివుంది. బ్రిటిష్ వాళ్లతో యుద్ధం చేశారు కనుక ఈ రాణులది పురోగామి వర్గమని మనం భావించరాదు. వారు ప్రాతినిధ్యం వహించింది, అత్యంత తిరోగామి వర్గమైన భూస్వామ్య వర్గానికే! వీరిలో కొంతమంది అనివార్యంగానే యుద్ధంలోకి దిగారు. మొదట వీరు బ్రిటిష్ వాళ్లతో రాజీపడ్డానికే ప్రయత్నించారు. కానీ బ్రిటిష్ వాళ్లు మొత్తం వీళ్ల రాజ్యాలను ఆక్రమించుకోవడానికి ప్రయత్నించినపుడు మాత్రమే, ప్రజలు లొంగిపోవడానికి సిద్ధంగా లేనపుడు మాత్రమే వీరు యుద్ధానికి దిగారు.

ఇలా ప్రతిఘటించిన వారిలో ఝాన్సీరాణి గురించి అందరికీ తెల్సిందే. రాజ్యానికి సరైన వారసులు లేరనే దానితో ఝాన్సీ రాజ్యాన్ని బ్రిటిష్ వాళ్లు స్వాధీనం చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ లక్ష్మీబాయి యుద్ధంలోకి దిగింది. ఆమె అద్భుతమైన యుద్ధ నిపుణురాలు, వ్యూహకర్త. యుద్ధంలో స్వయంగా పాల్గొని సేనలకు నేతృత్వం వహించేది. ఈమె గురించి విశేషంగా చెప్పుకోవాల్సిన విషయం ఏంటంటే యుద్ధరంగంలో మహిళలు పాల్గొని తీరాల్సిన ఆవశ్యకతను గుర్తించిన కొద్దిమందిలో ఈమె ఒకరు. అందుకే ఝాన్సీ రాజ్యంలో మిలిటరీ సంబంధ విషయాల్లో మహిళలు కీలకమైన పాత్రను పోషించారు. ఝాన్సీరాణి వలెనే పోరాడిన మరొక మహిళ బేగం హజ్రత్ మహల్. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన చారిత్రక లక్నో పోరాటానికి ఈమె నాయకత్వం వహించింది. అంతగా ప్రాచుర్యంలోకి రానప్పటికీ బేగం అలియా, తులసీపూర్ రాణి, రాణీ తేజ్‌బాయి, తుక్లాయి సుల్తానా, జమానీ బేగం, మహారాణి తపస్విని, పంజాబ్ మహారాణి జిందామ్ తదితర మరికొందరు రాణులు లక్ష్మీబాయి, హజ్రత్‌ల దారిలో నడిచిన వారే.

రాణులే కాక వేలాది మంది సామాన్య మహిళలూ ఈ తొలి సంగ్రామంలో సాహస పాత్రను నిర్వర్తించారు. వీరిలో అజీజున్ అనే పాతికేళ్ల యువతి వుంది. ఈమె ఒక ప్రత్యేక మహిళా బెటాలియన్‌ను తయారు చేసి దానికి నాయకత్వం వహించింది. ఆమె పోరాట నైపుణ్యాన్ని శత్రువులు కూడా ప్రశంసించారు. గాయపడి పట్టుబడినపుడు క్షమాపణ అడిగితే వదిలేస్తామని బ్రిటిష్ వాళ్లు చెప్పినపుడు ఆమె లొంగిపోవడానికి తిరస్కరించి అమరత్వాన్ని వరించింది. బ్రిటిష్ వారితో వీరోచితంగా పోరాడిన మరొక మహిళ అస్గరి బేగం. పట్టుబడినపుడు బ్రిటిష్ వాళ్లు ఆమెను సజీవ దహనం చేశారంటే ఆమె వారిని ఎన్ని ముప్పు తిప్పలు పెట్టి వుంటుందో అర్థం చేసుకోవచ్చు. హబీబా బేగం, రహిమా బేగం అనే ఇద్దరు మహిళలు కూడా తమ పరాక్రమాన్ని చాటుకున్నవారే. వారిద్దర్నీ బ్రిటీష్ వాళ్లు ఉరి తీశారు. ఒక లెక్క ప్రకారం కేవలం ముజఫర్‌పూర్‌లోనే 225 మంది మహిళలు అమరులయ్యారు. సికింద్రాబాగ్ వద్ద చనిపోయిన వారిలో కొద్ది మంది నల్ల స్త్రీలు వున్నారు. వారు అడవి పులుల్లా పోరాడారు. వారు చనిపోయిన తర్వాత వారి మృత దేహాలను చూసేంత వరకూ వారసలు స్త్రీలై

వుండవచ్చునే సందేహమే రాలేదు' అని గోర్డన్ అలెగ్జాండ్రా రాసిన దాన్ని బట్టి కూడా మహిళల పరాక్రమ చరిత్ర అర్థమవుతుంది.

ప్రథమ స్వాతంత్ర సంగ్రామం అణచివేయబడింది. కానీ ప్రజల్లోని స్వాతంత్రేచ్ఛ అణగారి పోలేదు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో సాగిన జాతీయోద్యమంలో అది మళ్లీ ముందుకు వచ్చింది.

స్వాతంత్ర్యం కోసం పోరాడే చిత్తశుద్ధి లేనప్పటికీ, స్వాతంత్ర్యం కోసం పోరాడే పార్టీగా కాంగ్రెస్ ప్రజల్లో భ్రమల్ని కల్గించింది. అందుకే ప్రజలు విస్తృతంగా దాని వెనుక కదిలారు.

1920-21 నాటి సహాయ నిరాకరణ ఉద్యమంలో మహిళలు విస్తృతంగా సంఘటితం అవడం మొదలైంది. అసంఖ్యాక మహిళలు ఇళ్ల నుండి బయటకు వచ్చి ఖాదీని, చరఖాలను అమ్మారు. విదేశీ వస్త్రాలను దహనం చేశారు.

శాసనోల్లంఘనోద్యమం(1930-35)లోనూ మహిళలు ఇంతే చురుగ్గా పాల్గొన్నారు. ఇందులో భాగంగా తలపెట్టిన దండియాత్రలో గాంధీ తనతోపాటు నడవడానికి మహిళలనెవరినీ ఎంపిక చేయలేదు. ఇది జాతీయోద్యమ మహిళల్లో తీవ్ర ఆగ్రహాన్ని కల్గించింది. చిట్ట చివరికి గాంధీకి మహిళలు పాల్గొనడాన్ని ఒప్పుకోవాల్సి వచ్చింది. ఆంధ్రలో కూడా ఉప్పును తయారు చేసి ఎందరో మహిళలు లాఠీ దెబ్బలనూ, అరెస్టులను ఎదుర్కొన్నారు.

1942లో మొదలైన క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో అజ్ఞాతంలోకి వెళ్లి, సమాంతర ప్రభుత్వాల్ని ఏర్పాటు చేసి, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు నాయకత్వం వహించీ దేశవ్యాప్తంగా వేలాది మంది మహిళలు ఉద్యమంలో భాగమయ్యారు.

స్వాతంత్ర్య పోరాటంలో ముస్లిం మహిళలు కూడా సముచితమైన పాత్రను వహించారు. పరదా జీవితం నుండి వీధుల్లోకి వచ్చి అన్ని పోరాటాల్లోనూ చురుకైన పాత్ర వహించారు. అనేక మంది మహిళలు నాయకత్వ పాత్రను వహించారు. ఎందరో స్త్రీలు జైలు శిక్షలూ అనుభవించారు.

## జాతీయ విప్లవోద్యమంలో

గాంధీ అహింసా మార్గం ద్వారా బ్రిటిష్ వాళ్లను తరిమి కొట్టలేమనీ, సాయుధ మార్గమే అందుకు పరిష్కారమనీ నమ్మిన భగత్‌సింగ్ వంటి ఎందరో విప్లవకారులు సాయుధ మార్గం పట్టారు. విప్లవం పట్ల శాస్త్రీయ అవగాహన లేనందువల్ల వీళ్లు పెద్ద ఎత్తున ప్రజలతో మమేకమయి ప్రజాయుద్ధంగా అభివృద్ధి చేయలేక పోయారు. కానీ అత్యంత ధైర్య సాహసాలతో, ఉన్నతమైన త్యాగనిరతితో, ఆదర్శపూరితమైన నడవడితో వీళ్లు చేసిన అనేక చర్యలు ప్రజల్లోని దేశభక్తి భావనలను గొప్పగా ప్రేరేపింపజేశాయి. ఈ సాయుధ మార్గంలో నడిచి బ్రిటీష్ గుండెల్లో బాంబులు పరిగెత్తించిన ఎందరో సాహస పుత్రికలు భారత దేశ విప్లవ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు.

ఇందులో భాగంగా బెంగాల్‌లో అనేక మంది మహిళలు శారీరక శిక్షణను పొందారు. తుపాకులను ఉపయోగించడం, వివిధ వాహనాలను నడపడం నేర్చుకున్నారు. ఒకరిద్దరు విమానాలను నడపడం కూడా నేర్చుకున్నారు. కర్ర, కత్తి సాము నేర్చుకున్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేసేవారు. వేగంగా పరుగెత్తడాన్ని సాధన చేశారు. వారిలో కొందరు సాయుధ చర్యలలో పాల్గొన్నారు. మరి కొందరు సంఘ నిర్మాణం చేశారు. తీవ్రమైన పోలీసు నిర్బంధం నడుమనే వారు కొరియర్లుగా పనిచేశారు. మందుగుండును సరఫరా చేశారు. కల్పనా దత్, ప్రీతిలతా వదేదర్ వంటివారు చిట్టగాంగ్ వీరవనితలుగా చరిత్రలో ప్రసిద్ధులు.

భగత్సింగ్ తదితరులు సభ్యులుగా వున్న హిందూస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీ జాతీయ విప్లవోద్యమంలో ప్రసిద్ధి గాంచినది. ఈ సంస్థలోనూ చాలామంది మహిళలు చురుకైన పాత్ర పోషించారు. సుశీలా దీదీ, దుర్గా భాభీ వంటి వారు వీరిలో ప్రసిద్ధులు. బొంబాయి కమీషనర్‌ను చంపడానికి ప్రయత్నించి దుర్గ అతనిపై కాల్పులు జరిపి తప్పించుకుంది. ఈ ఉద్యమంలో పాల్గొన్న మరొక వీరనారి ఆశాలతా సర్కార్. ఈమె 1928లో ఆండ్రూ కోలిన్స్ అనే బ్రిటిష్ అధికారిని కాల్చి చంపింది. ఈ 'నేరానికి' గాను ఈమె పదేళ్ల జైలు శిక్ష అనుభవించింది. ఈమె నేటికీ బతికే వుంది. ఇటీవల సింగూరు పోరాటాన్ని సమర్థిస్తూ శక్తివంతంగా ప్రసంగించి అందరినీ ఎంతో ఉత్తేజపరించింది.

సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్‌లోనూ మహిళలు క్రియాశీలక పాత్ర వహించారు. ఇందులో ఝాన్సీ లక్ష్మీబాయి పేరు మీద ఒక మహిళా రెజిమెంట్‌ను ఏర్పాటు చేశారు. లక్ష్మీ సెహగల్ దీనికి నాయకత్వం వహించింది.

## కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో

1925లో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ, పార్టీ నిర్మాణాల్లో కార్మిక సంఘాల్లో, అది చేపట్టిన వివిధ పోరాటాల్లో మహిళలను సంఘటితం చేసింది. భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ పుట్టుకతోనే మితవాద లక్షణాన్ని కల్గివుందనీ, కాంగ్రెస్ తోక పట్టుకుపోయిందనీ, అందువలన దాని చారిత్రక కర్తవ్యాన్ని నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని మనకు తెలుసు. ఈ నేపథ్యంలోనే అది నిర్మించిన మహిళా ఉద్యమాన్ని అర్థం చేసుకోవాలి. అయితే కొన్ని సార్లు పోరాట ఆచరణ నుండి సంతరించుకున్న చైతన్యంతో మహిళలు

పార్టీని మించి పోరాట తెగువను ప్రదర్శించారు.

సి.పి.ఐ. నాయకత్వంలో మహారాష్ట్రలో వర్లీ, కేరళలో పునప్రా–వాయలర్, బెంగాల్లో తెభాగ, హైదరాబాద్ సంస్థానంలో తెలంగాణా వంటి వీరోచిత, చారిత్రక పోరాటాలు జరిగాయి. వీటిన్నింటిలోనూ మహిళల పాత్ర చిరస్మరణీయమైనదే!

భూస్వామ్య పీడనకు వ్యతిరేకంగా వర్లీ తెగకు చెందిన ఆదివాసీలు చేసిన పోరాటమే వర్లీ పోరాటం (1945–47). గోదావరి పరులేకర్ అనే మహిళ నాయకత్వం వహించడం ఈ పోరాటానికి వున్న ఒక ప్రత్యేకత. (ఈమె సి.పి.ఐ. నాయకురాలూ, పట్టణ ప్రాంతపు విద్యావంతురాలు. సి.పి.ఐ. రివిజనిజంలోకి పూర్తిగా కూరుకుపోయి ప్రజాపోరాటాల పట్ల తిరోగామి పాత్ర వహించడం మొదలయ్యాక సహజంగానే ఈమె కూడా ఆ తర్వాతి కాలంలో వర్లీల పట్ల తిరోగామి పాత్ర వహించింది.) ఈ పోరాట కాలంలో నిర్బంధం నుండి రక్షించుకోవడానికి పురుషులు అడవుల్లోకి వెళ్లేవారు. ఆ సమయంలో పిల్లలతో మహిళలు మాత్రమే గ్రామాల్లో వున్నప్పుడు జరిగిన ఎన్నో పోలీసు దాడులను మహిళలు వీరోచితంగా ప్రతిఘటించారు.

కేరళ మహిళలకూ సంపన్నమైన పోరాట చరిత్ర వుంది. 1946లో నిరంకుశ పాలనకు వ్యతిరేకంగానూ, ఒక బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని పిలుపునిస్తూ లక్షమంది శ్రామికులు అతి గొప్ప రాజకీయ సమ్మె చేశారు. ఈ సమయంలో స్త్రీలు, పురుషులు, పిల్లలు ఆశ్రయమున్న వాయలర్ ప్రాంతంపై సైనికులు దాడి చేశారు. ఈ దాడిని సాంప్రదాయక ఆయుధాలతో ప్రజలు వీరోచితంగా తిప్పికొట్టారు. మహిళలు చేతుల్లో కొడవళ్లు, రాళ్లు పట్టుకొని యుద్ధంలోకి దూకారు.

ఇదే సందర్భంగా పదివేల మంది స్త్రీ పురుష శ్రామికులు కలిసికట్టుగా పునప్రాకు ఊరేగింపుగా వెళ్లారు. ఆ సమయంలో మిలిటరీ మందుగుండు ఖాళీ అయ్యేదాకా వారిపై కాల్పులు జరిపింది. ఆ తర్వాత బాయొనెట్లతో దాడి చేయాలనుకుంది గానీ శ్రామిక సైన్యం వారిని తిప్పికొట్టింది. కేప్టెన్‌ను శ్రామికుల ఈటెలు చీల్చేశాయి. దానితో సైనికులు పారిపోయారు. అలా పునప్రా పోరాటంలో ప్రజలు గెలుపొందారు.

1946లో మొదలైన తెభాగ పోరాటం బెంగాల్లో 19 జిల్లాల్లో జరిగింది. 'సగం కాదు మూడింట రెండు వంతుల పంట మాకు కావాలి' అని కౌలుదారులు భూస్వాములకు వ్యతిరేకంగా చేసిన పోరాటం ఇది.

ఈ పోరాటంలో మహిళలు ఎంత క్రియాశీలకంగా పాల్గొన్నారంటే వారు మహిళా బాహిని అనే ప్రత్యేక మహిళా మిలీషియాను ఏర్పాటు చేసుకున్నారు. భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఇదొక అపూర్వమైన అనుభవం. అనేక మంది మహిళలు నాయకత్వ పాత్రను సైతం వహించారు.

ఇదే సమయంలో జరిగిన వీర తెలంగాణా సాయుధ పోరాటం (1946–51) పైన చెప్పుకున్న పోరాటాల కంటే గుణాత్మకంగానే భిన్నమైనది. రాజ్యాధికార లక్ష్యంతో జరిగిన ఈ పోరాటంలో మూడువేల గ్రామాలు భూస్వామ్య పీడన నుంచి విముక్తి అయ్యాయి. భూస్వాముల పట్టులోంచి పది లక్షల ఎకరాల భూమి పేద ప్రజల స్వాధీనమైంది.

ఈ పోరాటంలో సాయుధ దళాలుగా ఏర్పడిన స్త్రీ పురుషులు నిజాం నిరంకుశ సేనతోనూ, భారత సేనతోనూ వీరోచితంగా తలపడ్డారు. అంతిమంగా రివిజనిస్టుల విద్రోహం వల్ల ఈ పోరాటం విరమించబడినప్పటికీ భారత దేశ సాయుధ పోరాట చరిత్రకు విలువైన అనుభవాలను చేకూర్చిన పోరాటమిది. ఈ విలువైన అనుభవాలను చేకూర్చడంలో మహిళలకూ సగర్వమైన భాగస్వామ్యముంది. ఈ పోరాటంలో పాల్గొన్న ఎందరో మహిళల తెగువ కథలు కథలుగా తెలుగునాట ప్రచారంలో వున్నదే. ఒక మహిళ (పాలకుర్తి ఐలమ్మ) భూమి కోసం చావుకు తెగించి చేసిన పోరాటం తెలంగాణా పోరాటానికి నాంది కావడం ఒక విశేషం. మహిళలు పూర్తి కాలపు సాయుధ దళాల్లోనూ, గ్రామ రక్షక దళాల్లోను చేరి మిలిటరీతో పోరాడారు. మరెందరో సంఘం మహిళలూ, సాధారణ మహిళలూ మిరపపొడినీ, రోకళ్లను శక్తివంతమైన ఆయుధాలుగా చేసి మిలిటరీని పరుగులు తీయించారు.

కార్మిక పోరాటాల్లోనూ మహిళలకు చురుకైన పాత్ర వహించిన చరిత్ర వుంది. 1920ల చివరి నాటికి మహిళా ట్రేడ్ యూనియన్ నాయకులు ఉద్భవించడమే కాకుండా మహిళా కార్మికులను ప్రత్యేకంగా సంఘటిత పరచసాగారు. క్రమంగా కార్మిక పోరాటాల్లో మహిళల పాత్ర గణనీయంగా పెరిగింది.

1938–1947లలో కమ్యూనిస్టు పార్టీ ప్రభావంతో విద్యార్థినులు స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా కదిలారు. ఆనాడు ఏర్పడిన ఎ.ఐ.ఎస్.ఎఫ్. వంటి సంఘాల్లో విద్యార్థినుల కమిటీలు వుండేవి. 1940లో దేశం నలుమూలల నుంచీ వచ్చిన విద్యార్థినులతో లక్నోలో ఒక సమావేశం జరిగింది. దేశంలో ఇది మొట్టమొదటి విద్యార్థినుల సమావేశం.

## నక్సల్బరీ పంథాను ఎత్తి పడుతూ...

భారత విప్లవ చరిత్రలో నక్సల్బరీకి వున్న ప్రాధాన్యత మనకు తెలియంది కాదు. రివిజనిజాన్ని చావు దెబ్బతీస్తూ, భారత విప్లవానికి

సరైన పంథాను నిర్దేశించిన పోరాటం ఇది. ఈ పోరాటంలో మహిళలు చురుగ్గా సమీకృతులయ్యారు. వాళ్లు గ్రామ స్థాయి సమావేశాలకు హాజరై ప్రదర్శనల్లో అగ్రభాగాన వుండేవారు. తరచూ కుటుంబాలు మొత్తంగా ఉద్యమంలో చేరేవి. పురుష కార్యకర్తలు అజ్ఞాతవాసంలోకి వెళ్లినపుడు మహిళలు పోలీసులను ఎదుర్కొనేవారు. సంఘ కార్యకర్తలతో వారే సంబంధాలు కొనసాగించేవారు. ఆయుధాలు ఉపయోగించడం కూడా నేర్చుకున్నారు.

1967 మే 25న మహిళా కార్యకర్తలు ప్రసాద్ జోతే అనే గ్రామంలో ఒక సమావేశం నిర్వహించడానికి ప్రయత్నించారు. ఈ ప్రదర్శనపై పోలీసులు జరిపిన కాల్పుల్లో ఏడుగురు మహిళలు సహా 9 మంది చనిపోయారు. ఈ అమరవీర నారీమణుల్లో ధనేశ్వరి సింగ్, సానమతి సింగ్, ఫూల్‌మతి సింగ్, సురబాల బర్మన్, నాగేశ్వరి మల్లిక్ తదితరులు వున్నారు. అలా నక్సల్బరీ పోరుకు తొలినెత్తురును చిందించిన వారు ప్రధానంగా మహిళలే కావడం గర్వదాయకం.

## శ్రీకాకుళం పోరాటంలో

నక్సల్బరీ పంథాను దేశంలోనే మొట్టమొదటగా అందుకున్నవారు శ్రీకాకుళ విప్లవప్రజానీకం, ప్రధానంగా ఆదివాసీ ప్రజానీకం. 1958 నుండి ఆదివాసీ స్త్రీ, పురుషులు సంఘటితం అవడం మొదలుపెట్టారు. 1962లో ఇక్కడ మహిళా సంఘాలు ఏర్పడ్డాయి. 1967 అక్టోబర్ 31న మొండెంఖల్‌లో ఒక సభను తలపెట్టారు. ఈ సభకు పెద్ద సంఖ్యలో మహిళలు కదిలారు. నాలుగువందల మంది మహిళలు ఎర్ర చీరలు కట్టుకొని, ఎర్ర జెండాలు పట్టుకొని విప్లవగీతాలు పాడుకుంటూ సమావేశానికి తరలివెళ్తుండగా లేవిడి అనే గ్రామం వద్ద భూస్వాముల గూండాలు దాడి చేసి మహిళల చీరలు లాగుతూ దౌర్జన్యం చేశారు. మహిళలు కారంపొడి, రోకళ్లతో గూండాలపై తిరగబడ్డారు. ఈ ఘర్షణ చివరికి కాల్పులకు దారితీసింది. భూస్వామి జరిపిన కాల్పుల్లో కోరన్న, మంగన్నలు అమరులయ్యారు.

ఈ ఘటన తర్వాత పోలీసులు అనేక మందిని అరెస్ట్ చేశారు. పురుషులను అరెస్ట్ చేయనీయకుండా మహిళలు ఎన్నో చోట్ల ప్రతిఘటించారు. కారంపొడి, చీపుళ్లు, రోకళ్లూ, కర్రలతో పోలీసులను తరిమి కొట్టిన ఘటనలు ఎన్నో వున్నాయి.

సాయుధ దళాల్లోనూ మహిళలు చేరి పోరాడారు. పంచాది నిర్మల, అంకమ్మ, సరస్వతి వంటి 50 మంది మహిళలు సాయుధ దళాల్లో చురుకైన పాత్ర వహించారు. పంచాది నిర్మల దళ కమాండర్‌గా పని చేసి భూస్వాములను గడ గడలాడించింది. ఆమె వీరోచిత చర్యల గురించి కూడా ఎన్నో గాథలు ప్రచారంలో వున్నాయి. అలా ఆమె తరతరాలకు స్ఫూర్తిదాయకమైన మహిళగా చరిత్రలో నిలిచిపోయింది.

## సమకాలీన విప్లవ మహిళా ఉద్యమం

నక్సల్బరీ, శ్రీకాకుళ పోరాటాలు తాత్కాలిక ఓటమికి గురయ్యాయి. నక్సల్బరీ ఓటమి సందర్భంగా కామ్రేడ్ చారుమజుందార్ 'భారత దేశంలో వందలాది నక్సల్బరీలు రాజుకుంటున్నాయి, నక్సల్బరీ అంతం కాలేదు, అదెన్నటికీ అంతం కాదు' అన్న మాటలను నిజం చేస్తూ నేడు మావోయిస్టు పార్టీ మెజారిటీ రాష్ట్రాల్లో తన ప్రభావాన్ని చాటుకుంటున్నది. తమ దోపిడీకి మావోయిస్టు పార్టీ మాత్రమే ఆటంకంగా వుందని పాలకవర్గాలు భావించేంతగా నేడది పీడిత ప్రజల పక్షాన దృఢంగా పోరాడుతున్నది. నేడు ఈ స్థాయిలో పార్టీ అభివృద్ధి చెందడం వెనుక మహిళల పాత్ర సముచితమైనది.

నేడు మావోయిస్టు పార్టీగా ఏకమైన పీపుల్స్‌వార్, పార్టీ యూనిటీ, ఎం.సి.సి.ఐలు మొదటి నుండీ మహిళలను సంఘటితం చేస్తున్నాయి. వెనుకా ముందుగా మూడు పార్టీలూ సాయుధ దళాల్లోనూ మహిళలను చేర్చుకున్నాయి. అదే విధంగా మహిళలను ప్రత్యేకంగా సంఘటితం చేయడం కోసం ప్రత్యేక మహిళా సంఘాలను ఏర్పాటు చేశాయి. ఈ మహిళా సంఘాలు మహిళలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలపై పోరాటాలు చేపడుతూనే, వ్యవస్థ మార్పుతోనే తమ విముక్తి ముడిపడి వుందనే అవగాహనతో మౌలిక సమస్యలపై పోరుకు సైతం మహిళలను కదిలిస్తున్నాయి. అలా ఇవి గతంలోని మహిళా ఉద్యమాలు ఎదుర్కొన్న పరిమితులను ఛేదించుకొని, నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యంతో విస్తృత కార్యాచరణను చేపట్టి ముందుకు సాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోనే కాక వివిధ రాష్ట్రాల్లోని పట్టణాల్లోనూ ఏర్పడిన విప్లవ మహిళా సంఘాలు కార్మిక, విద్యార్థి, ఉద్యోగ, మేధావి మహిళలను సంఘటితం చేస్తున్నాయి. వివిధ మహిళా సమస్యలతో పాటు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా బలమైన పోరాటాలను నిర్మిస్తున్నాయి. మహిళా సంఘాల్లోనే కాక మహిళలు ఇతర ప్రజా, ప్రజాస్వామిక, దళిత, సాంస్కృతిక ఉద్యమాల్లోనూ సంఘటితమై పోరాడుతున్నారు. ప్రస్తుతం మావోయిస్ట్ పార్టీ నిర్మాణాల్లోనూ, పి.ఎల్.జి.ఎ.లోనూ, ప్రజాసంఘాల్లోనూ, దాని అన్ని విభాగాల్లోనూ మహిళలు తమ వర్గ సోదరులతో భుజం భుజం కల్పి నడుస్తూ క్రియాశీలక పాత్రను వహిస్తూ సమకాలీన చరిత్రను ప్రభావితం చేస్తున్నారు.

విముక్తి ప్రాంత లక్ష్యంతో సాగుతున్న దండకారణ్య, బీహార్–ఝార్ఖండ్ పోరాటాల్లోనూ ఇటీవలి కాలంలో లాల్‌గఢ్, నారాయణపట్నం వంటి చారిత్రక పోరాటాల్లోనూ మహిళలు తెగించి పోరాడుతూ సాహసోపేత పాత్రను పోషిస్తున్నారు. ఇలా విప్లవ మహిళా ఉద్యమం దేశంలో ఒక బలమైన ధోరణిగా వుంది.

మావోయిస్ట్ పార్టీ ఆధ్వర్యంలోని మహిళా ఉద్యమమే కాకుండా

⇨

నూరేళ్ల మార్చి 8 సందర్భంగా...

# సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో మహిళ

సామ్రాజ్యవాదం మహిళలను ఆర్థికంగా, సాంస్కృతికంగా దోపిడీ, అణచివేతలకు గురి చేస్తున్నది. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణల విధానాలను మితిమీరిన వేగంతో ముందుకు తీసుకొస్తూ సామ్రాజ్యవాదం అందరికంటే స్త్రీలపై మరింత ఎక్కువ దోపిడీ సాగిస్తున్నది. బహుళజాతి కంపెనీలు ఈ రోజున అనేకమైన పనులకు మహిళలనే ఎక్కువగా చేర్చుకుంటున్నాయి. వారి శ్రమను కారుచౌకగా దోచుకోవడానికి వారి శ్రమను నైపుణ్యం లేని శ్రమగా గుర్తించి తక్కువ వేతనాలు చెల్లించే సౌకర్యం కోసం పెద్దయెత్తున మహిళలను చేర్చుకుంటున్నాయి. సెజ్‌లు, షాపింగ్ మాల్స్, గార్మెంట్ పరిశ్రమలు, సౌందర్య సాధనాల పరిశ్రమలు, హోటల్ రంగం, కార్పొరేట్ ఆస్పత్రులు సాఫ్ట్‌వేర్ కంపెనీలు, కాల్ సెంటర్‌లు మొదలైన వాటన్నింటిలో మహిళల శ్రమలో అధిక అదనపు విలువను రాబట్టటం ద్వారా సామ్రాజ్యవాద, బహుళజాతి కంపెనీలు విపరీతమైన లాభాలార్జిస్తున్నాయి.

ఇక దళారీ ప్రభుత్వాలు అమితోత్సాహంతో ముందుకు తీసుకువస్తున్న సామ్రాజ్యవాద ఎల్.పి.జి. విధానాల వల్ల దేశంలో నూటికి 70 శాతం మందికి జీవనాధారమైన వ్యవసాయం తీవ్రంగా దెబ్బతిన్నది. గ్రామీణ రైతాంగం ఉపాధి కోల్పోవటంతో కుటుంబ పోషణ భారం, పిల్లల పెంపకం మహిళలపై పడింది. ఆ విధంగా సామ్రాజ్యవాదం పథకం ప్రకారం గ్రామీణ ప్రజల జీవనాధారాన్ని దెబ్బతీసి, వారిని బతుకుదెరువుకు పట్టణాలకు వలసపోయే, బహుళజాతి కంపెనీల ముందు పనికోసం పడిగాపులు పడే రిజర్వ్ సైన్యంగా మార్చుతున్నది. ఇందులో కూడా కంపెనీలు మహిళలనే ఎక్కువగా పనిలో చేర్చుకుంటున్నాయి. ఇక ఆధునిక వలస రాజ్యాలుగా ముందుకొస్తున్న ప్రత్యేక ఆర్థిక మండలాలు (సెజ్‌లు) మహిళల శ్రమను దోపిడీ వనరుగా చూస్తున్నాయి. కొచ్చిన్, ముంబయి సెజ్‌లు ఇందుకు మంచి ఉదాహరణ. ఇక్కడ 60 శాతం మంది మహిళా శ్రామికులే. వీరికి ఎటువంటి సౌకర్యాలు లేవు. దశాబ్దాలుగా కార్మికులు అనేక ప్రాణ త్యాగాలతో సాధించుకున్న హక్కులను కూడా కాలరాచివేసే చట్టాలను సృష్టించుకుని, ఈ ఆధునిక వలస సంస్థానాలు కార్మికుల శ్రమశక్తిని విపరీతంగా దోచుకుంటున్నాయి.

ఈ బహుళజాతి సంస్థల పరిశ్రమల్లో సెజ్‌లలో మహిళలు శ్రమదోపిడికే గాక లైంగిక వేధింపులకు కూడా గురవుతున్నారు. మహిళలపై అత్యాచారం జరిగిన అనేక కేసులు బయటకు రాకుండా, బయటికి వచ్చిన కొద్దిపాటి కేసులు కంపెనీల యాజమాన్యంతో

⇨

దేశంలోని వివిధ ఎం.ఎల్. పార్టీల ఆధ్వర్యంలో కూడా మహిళలు పార్టీ నిర్మాణాల్లోనూ, మహిళా సంఘాల్లోనూ, సాంస్కృతిక సంఘాల్లోనూ సంఘటితమై వివిధ సమస్యలపై పోరాడుతున్నారు.

## మరి కొన్ని మహిళా ఉద్యమాలు

ఈశాన్య ప్రాంతాల్లోనూ, జమ్మూ కాశ్మీర్‌లోనూ జాతి విముక్తి పోరాటాల్లోనూ మహిళల పాత్ర క్రియాశీలకంగా వుంది. 2004లో మణిపూర్‌లో భద్రతా బలగాల ప్రత్యేక అధికారాల చట్టం రద్దు చేయాలంటూ మహిళలు చేసిన పోరాటం దోపిడీ పాలకవర్గాలకు చెంపపెట్టు వంటివి.

చారిత్రక పోరాటాల్లో మహిళల పాత్రను చెప్పుకుంటున్న సందర్భంలో స్త్రీవాద ఉద్యమాన్ని కూడా తడమాల్సి వుంటుంది. స్త్రీ వాద ఉద్యమం మహిళా సమస్యను మూలాల్లోకి వెళ్లి చూడ్డంలో విఫలమవుతుంది. అయితే అంత వరకూ అంతగా పట్టించుకోని అనేక పితృస్వామ్య కోణాలను సమాజం దృష్టికి తీసుకురావడంలో దాని కృషి వుంది. మహిళా సమస్యపై విప్లవోద్యమ కృషి మొదలైన నేపథ్యంలోనే స్త్రీ వాదం ముందుకొచ్చింది. అదే సమయంలో స్త్రీ వాదం ముందుకు తెచ్చిన పితృస్వామ్య కోణాలను విప్లవోద్యమం పట్టించుకుంది.

బూర్జువా దృక్పథాన్ని కల్గిన కొన్ని మహిళా సంఘాలు అత్యాచారాలు, వరకట్న హత్యలూ, విడాకులు, భరణం వంటి మహిళా సమస్యలపై విస్తృతంగా మహిళల్ని కదిలించాయి. మధుర, రమీజాబీలపై అత్యాచారం జరిగిన సందర్భాల్లోనూ, షాబానో మనోవర్తి విషయం వంటి కొన్ని సమస్యలపై విస్తృతంగా మహిళల్ని కదిలించాయి. వీళ్ల కృషి వల్ల అత్యాచార చట్టం, వరకట్న నిరోధక చట్టం మొదలైన చట్టాల్లో మార్పులు చోటుచేసుకున్నాయి.

ఇలా మహిళలు ఎన్నో పోరాటాల్లో చురుకైన పాత్ర వహిస్తున్నారు. ఈ విధంగా మహిళలు తరతరాలుగా తమను కట్టిపడేసిన సంకెళ్లను తెంచుకుంటూ, దేశ విముక్తి కోసం పోరాడుతున్నారు. ★

ప్రభుత్వం, పోలీసులు కుమ్మక్కు కావటం వల్ల ఎటువంటి విచారణ లేకుండా కనుమరుగైపోతున్నాయి. ఇటువంటి లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా చిత్తూరు జిల్లాలోని సత్యవేడు సెజ్‌లో మహిళాకార్మికులు ఎదిరించి పోరాడుతున్నారు. ఆర్థికంగా మహిళలపై జరుగుతున్న సామ్రాజ్యవాద దోపిడీలో మహిళలు శ్రమదోపిడికి, వేతనాల్లో వివక్షకు, ప్రత్యేకమైన పనులకు పరిమితం చేయబడుతూ దోపిడీకి గురవుతున్నారు. వీటన్నింటిని ఎదిరిస్తూ మహిళలు పోరాడుతూనే వున్నప్పటికీ సంఘటితమైన విస్తృత స్థాయి ఉద్యమం లేకపోవటం వల్ల ఈ పోరాటాలు బలమైన ప్రభావం వేయలేకపోతున్నాయి.

ఈ రోజున అందాల పోటీలు మిస్ యూనివర్స్, మిస్ వరల్డ్, మిస్ ఇండియా నుంచి మిస్ సిటీ, మిస్ టౌన్, మిస్ కాలేజీ వరకు వ్యాపించాయి. మహిళలకు మోడలింగ్, టి.వి, సినిమా రంగం వైపు ఆకర్షణ పెంచి అక్కడ విపరీతమైన పోటీని సృష్టించి, ఆ పోటీలో నిలబడలేని వారిని సెక్స్ ఇండస్ట్రీ వైపు మళ్ళిస్తున్నారు. ఈ నరక కూపంలో లక్షలాది మంది మహిళలు మగ్గి పోతున్నారు. సామ్రాజ్యవాదం పెంచి పోషించిన సెక్స్ వ్యాపారం ద్వారా ప్రాణాంతకమైన ఎయిడ్స్ వ్యాధిని వ్యాపింపజేసి, దానికి మందులను కూడా అదే తయారు చేసి అమ్ముకుని విపరీతమైన లాభాలార్జిస్తున్నది. లాభాల కోసం సామ్రాజ్యవాదం ఎంతటి దుర్మార్గానికైనా తెగబడుతుంది.

సామ్రాజ్యవాదం పెంచిపోషిస్తున్న విష సంస్కృతి మహిళలను సాంస్కృతిక అణచివేతకు గురి చేస్తున్నది. టి.విలు, సినిమాలు, మోడలింగ్ ద్వారా మహిళను ఒక సరుకుగా మార్చి కేవలం పురుషులను ఆనందింపజేసే విలాస వస్తువుగా చూపుతున్నది. ఈ విష సంస్కృతి ద్వారా ప్రభావిత మవుతున్న యువకులు స్త్రీని వినిమయ వస్తువుగానే చూసే స్థాయికి దిగజారుతున్నారు. విద్యార్థినులపై యాసిడ్ దాడులు, ర్యాగింగ్‌లు, హత్యలు జరుగుతున్నాయి. మహిళలను చులకనగా చూసే విషసంస్కృతిని సామ్రాజ్యవాదం పెంచి పోషిస్తుండటంతో సమాజంలో అడుగడుగునా మహిళ అవమానాలకు గురయ్యే పరిస్థితులు ఎదుర్కొంటున్నది.

ఇటువంటి అవమానాలు, విషసంస్కృతికి వ్యతిరేకంగా మహిళలు చైతన్యవంతమై, అనేక ప్రాంతాల్లో ప్రగతిశీల మహిళా సంఘాల్లో సంఘటితమై గట్టిగా పోరాడుతున్నారు. నారీ ముక్తి సంఘటన్, దండకారణ్య క్రాంతికారీ ఆదివాసీ మహిళా సంఘటన్ వంటి విప్లవకర మహిళా సంఘాలు తమ తమ ప్రాంతాల్లో మహిళలపై జరిగే అన్ని రకాల దోపిడిని వ్యతిరేకించే చైతన్యాన్ని అందిస్తూ దేశ వ్యాప్తంగా వారిని మహిళా పోరాటాల్లో ముందుకు నడిపిస్తున్నాయి.

ఇవన్నీ ఒక ఎత్తుకాగా, ప్రపంచీకరణ నేపథ్యంలో సామ్రాజ్యవాద ఎల్.పి.జి. విధానాల్లో భాగంగా అభివృద్ధి పేరిట ముందుకొస్తున్న సెజ్‌లు, గనులు, ప్రాజెక్టులు, పెద్ద పెద్ద రోడ్లు, పోర్టులు, విమానా శ్రయాలు, విద్యుత్ ప్రాజెక్టులు, పారిశ్రామిక కారిడార్‌లు, నీటి ప్రాజెక్టులు, ఓపెన్ కాస్ట్ బొగ్గు గనులు జరుపుతున్న విధ్వంసంలో మహిళలు ప్రత్యక్షంగా బాధితులవుతున్నారు. వీటన్నింటిలో ప్రజల్ని అడ్డుతొలగించుకోవడానికి మహిళలపై ప్రత్యక్షంగా దాడులు జరుగుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నందగ్గరలో గంగవరం పోర్టు నిర్మాణం వల్ల చేపల వేటపై జీవించే మత్స్యకారులు బతుకుదెరువును కోల్పోతున్నారు. మత్స్యకార కుటుంబాల మహిళలు పోర్టు వ్యతిరేక పోరాటంలో పోలీసు కాల్పులకు ఎదురునిల్చి పోరాడారు. పోలేపల్లి సెజ్ వల్ల బతుకుదెరువు కోల్పోయిన అనేక కుటుంబాల్లో ఇంటికి పెద్ద దిక్కైన పురుషులు ఆత్మహత్య చేసుకున్నారు. బతుకుదెరువును, భర్తలను కోల్పోయిన మహిళలు సెజ్‌కు వ్యతిరేకంగా మొండి ధైర్యంతో పోరాడుతున్నారు. రోడ్లపై వంటలు చేసి, కలెక్టర్ ఆఫీసులను ముట్టడించి, రాజకీయ నాయకులను ఘెరావ్ చేయటం, ధర్నాలు, ర్యాలీలు, నిరాహార దీక్షలు, ఎన్నికల్లో నాయకులకు వ్యతిరేకంగా బాధితులు నామినేషన్ వేయటం వంటి అనేక రూపాల్లో సెజ్ వ్యతిరేక పోరాటం కొనసాగిస్తున్నారు. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న పోలేపల్లి సెజ్ వ్యతిరేక పోరాటంలో మహిళలదే ప్రధాన పాత్ర. రాష్ట్రంలో సెజ్ వ్యతిరేక పోరాటాల్లో కాకినాడ సెజ్ వ్యతిరేక ఆందోళన మొట్ట మొదటగా ఉధృతమైంది. కాకినాడ సెజ్ వల్ల నిర్వాసితులవుతున్న కుటుంబాల్లో మహిళలు కూడా వ్యవసాయ సంబంధ పనుల్లో వచ్చే ఆదాయంతో కుటుంబ పోషణ భారం వహిస్తున్నారు. సెజ్ వల్ల పురుషులకే గాక తమకు కూడా ఉపాధి పోతుండటం వల్ల మహిళలు ఈ సెజ్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సెజ్ వ్యతిరేక పోరాటంలో మహిళలు ముందు నిలబడ్డారు. తీవ్రంగా పోరాడి మొదట సెజ్ నిర్మించాలనుకున్న స్థలాన్ని మార్పించారు. ఆ తర్వాత సెజ్ వ్యతిరేక పోరాట కమిటీని ఏర్పాటు చేసుకొని ఇతర గ్రామాల మహిళల సహకారంతో పోరాటం కొనసాగిస్తున్నారు. గ్రామానికొచ్చిన ఎం.ఆర్.ఓ.ను మహిళలంతా కలసి తమ భూములు తమకు ఇవ్వాలంటూ అర్ధరాత్రి వరకు నిర్బంధించి, కాళ్ళా వేళ్ళా పడి వేడుకోగా వదిలేశారు. ఇక ఈ సెజ్ ఖాళీ చేయించిన దడాల పాలెం గ్రామంలో ఊరంతా ఖాళీ చేసి వెళ్ళి పోయినా శ్యామలమ్మ అనే దళిత మహిళ తన ఇద్దరు కొడుకులతో ఒంటరిగా ఆ గ్రామంలోనే వుంటూ భూమి కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్నది. గ్రామస్తులు తనను ఒంటరిగా వదిలేసి పోయినా, కరెంటు, తాగునీటి సౌకర్యం బంద్ చేసినా మొక్కవోని ధైర్యంతో సెజ్ యాజమాన్యాన్ని సవాలు చేస్తూనే వుంది. ఎన్ని ఎత్తుగడలు వేసినా వారి గుండెల్లో

దడ పుట్టిస్తూనే వుంది. కాకినాడ సెజ్ వ్యతిరేక పోరాటంలో మహిళల పోరాటమే కీలకం.

వాకపల్లి ఆదివాసీ మహిళల పోరాటం రాష్ట్రంలోని మహిళా పోరాటాలన్నింటిలోకి ఎక్కువగా పతాక శీర్షికల కెక్కింది. బాక్సైట్ తవ్వకాలకు బహుళజాతి కంపెనీలకు ఆదివాసుల భూములను, అడవిని ధారాదత్తం చేయడానికి ప్రభుత్వం అత్యంత నీచంగా ఆదివాసీ మహిళలపై గ్రేహౌండ్స్ పోలీసు మూకలతో అత్యాచారాలు చేయించింది. ఈ దుర్మార్గాన్ని ఎదిరించి కోర్టు కెక్కిన మహిళలకు న్యాయస్థానం న్యాయం చేయక పోగా మరింత ఘోరంగా వంచించింది. చట్టం పాలక వర్గాల చుట్టాన్నని రుజువు చేసుకుంది. ఇంతటి అవమాన భారాన్ని మోస్తూ, తమ భూములు , అడవిని దక్కించుకోవడానికి బాక్సైట్ గనులకు వ్యతిరేకంగా దృఢంగా నిలబడి, తమను వంచించిన వ్యవస్థపై పోరాటాన్ని ఎక్కుపెట్టారు. మళ్ళీ మా గ్రామంలోకి అడుగు పెడితే పోలీసులను నరుకుతామని బహిరంగంగా ప్రకటించారు.

పశ్చిమ బెంగాల్‌లో టాటా కార్ల ఫ్యాక్టరీ కోసం సింగూర్లో, సలీం కంపెనీ కోసం నందిగ్రామ్‌లో భూములు ఆక్రమించుకోవడానికి సి.పి.ఎం. ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన నరమేధంలో మహిళలే ఎక్కువగా బాధితులు. ఇందులో స్త్రీలపైన జరిగిన అత్యాచారాలు, హత్యలకు లెక్కేలేదు. సభ్య సమాజం తల దించుకోవలసినంత అకృత్యాలు, దుర్మార్గాలు, హింస, విధ్వంసాలను ప్రయోగించారు. అదీ కూడా కమ్యూనిస్టులమని చెప్పుకునే ఒక పార్టీ, దాని ప్రభుత్వం అభివృద్ధి పేరుతో బహుళజాతి సంస్థల కోసం జరిపిన విధ్వంసం ఇది. ఇంత విధ్వంసం జరిపినా, ఇన్ని అత్యాచారాలు, హత్యలు జరిపినా సింగూరు, నందిగ్రాం మహిళలు వెనుకడుగు వేయక అన్ని వర్గాల మద్దతుతో సంఘటితంగా పోరాడి బహుళజాతి కంపెనీలను తరిమివేశారు. సి.పి.ఎం. తగిలించుకున్న ఎర్ర ముసుగును చింపేసి, దాని ఫాసిస్టు ముఖాన్ని బట్టబయలు చేశారు. ఇక మిట్టల్ స్టీల్ ఫ్యాక్టరీ కోసం సి.పి.ఎం. ప్రభుత్వం జరిపిన ఫాసిస్టు దమనకాండను ఎదుర్కొని లాల్‌గఢ్‌లో ఒక ప్రత్యామ్నాయ వ్యవస్థనే ఏర్పాటు చేశారు. సింగూరు, నందిగ్రామ్, లాల్‌గఢ్‌లలో ప్రజల్ని లొంగదీయడానికి సి.పి.ఎం. ప్రభుత్వం ముఖ్యంగా మహిళలపైనే దాడి ఎక్కుపెట్టింది. పోరాటం నుండి మహిళలను వేరు చేయడానికి చెప్పరాని దుర్మార్గాలను, కుట్రలను ఎన్ని ప్రయోగించినా పోరాటాన్ని విజయవంతం చేయటంలో, ఫాసిస్టు సి.పి.ఎం. మెడలు వంచడంలో మహిళలు చూపిన తెగువ, పోరాట పటిమ స్ఫూర్తిదాయకమైనది. సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీల భూ ఆక్రమణలను ఎదుర్కొనే పోరాటంలో ఈ రోజు సింగూర్, నందిగ్రామ్, లాల్‌గఢ్ పోరాటాలు దేశ ప్రజలకు మార్గదర్శకంగా నిలిచాయి.

ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఒడిషా, ఝార్ఖండ్ రాష్ట్రాల్లోని ఆదివాసీ ప్రాంతాల్లో బహుళజాతి కంపెనీల గనులు, ప్రాజెక్టులకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రజా పోరాటాల్లో మహిళలు ముందు పీఠిన నిలబడుతున్నారు. నాగరిక సురక్షా సమితి, శాంతిసేన పేరిట ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ప్రైవేటు సైన్యాల దాడులను ఎదుర్కుంటూ సాయుధంగా పోరాడుతున్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో సల్వాజుడుం పేరుతో మహిళలపై జరుపుతున్న కిరాతక చర్యలు అన్నీ ఇన్నీ కావు. 8 సంవత్సరాల బాలికల దగ్గర్నుంచి 80 సంవత్సరాల ముదుసలి మహిళల వరకు ఈ మూకల దుర్మార్గాలకు బలైన వారిలో వున్నారు. వేధింపులు, దాడులు, అత్యాచారాలు, హత్యలు, గర్భిణుల పొట్టలు చీల్చి పిండాన్ని చంపటం, ఒకటేమిటి మనుషులకు జుగుప్స కలిగించే కిరాతక , భయానక చర్యలు ఎన్ని చేయాలో అన్నింటిని ఈ మూకలు చేస్తున్నాయి. ఇది బహుళజాతి కంపెనీలకు అడ్డంకులు లేకుండా చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చేస్తున్న మారణ హోమం అనేది జగమెరిగిన సత్యం.

2005లో సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్న నాటినుండి 'శాంతివేట'(సల్వాజుడుం) పేరుతో ప్రారంభమైన ఈ మారణ కాండ ఇప్పుడు 'హరితవేట'(గ్రీన్ హంట్) గా బహిర్గతమైంది. ఇదిప్పుడు మావోయిస్టులపై పూర్తి స్థాయి యుద్ధం పేరున సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీల కోసం కేంద్రం లోని యు.పి.ఎ ప్రభుత్వం స్వదేశీ పౌరులపై, అందునా ఆదివాసులపై జరుపుతున్న వేట. ఈ మారణ హోమంలో ఇప్పటికే వందలాది మహిళలు అత్యాచారాలు, హత్యలకు బలయ్యారు. సల్వాజుడుం మూకలు, పోలీసు బలగాలు కలిసి వందలాది గ్రామాలను దగ్ధం చేశాయి. కోట్లాది రూపాయల ప్రజల ఆస్తులను లూటీ, విధ్వంసం చేశాయి. 675 మందికి పైగా ఆదివాసులను హత్య చేశారు. 50వేల మందిని నిర్బంధ క్యాంపుల్లాంటి సహాయ శిబిరాలకు తరలించారు. మరో 50వేల మంది భయంతో గ్రామాలను వదలి గూడు చెదిరిన పక్షుల్లా పారిపోయారు. ఇక మీదట మావోయిస్టులపై యుద్ధంగా లైసెన్స్ సృష్టించుకుని ఈ మారణ కాండను అడ్డూ అదుపూ లేకుండా సాగించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు పన్నుతున్నాయి.

ఇంతటి భయానక దాడులను, మారణ హోమాన్ని ఎదుర్కొంటూ గత ఐదారు సంవత్సరాలుగా దండకారణ్య ఆదివాసీ ప్రజానీకం తమ అస్తిత్వాన్ని నిలబెట్టుకునే యుద్ధం సాగిస్తున్నారు. ఈ యుద్ధంలో దండకారణ్య మహిళలు తమ వంతు పాత్రను సమర్ధవంతంగా పోషిస్తూ దృఢంగా పోరాడుతున్నారు. గ్రామాలపై పోలీసు దాడులు

⇨

మూరేళ్ల మార్చి 8 సందర్భంగా...

# రాజ్యాధికార సాధన దిశలో అప్రతిహతంగా ముందుకు సాగుతున్న దండకారణ్య ఆదివాసీ మహిళా ఉద్యమం

నిన్నకూ నేడుకూ ఎంత తేడా!

చీకటికీ వేకువకూ ఉన్నంత!!

నిన్నటిదాకా ఆమె ఎలా బతికింది?

ఆమె నాగలి దున్నింది. పంట కోసింది. మోపులు కట్టింది. గింజలు రాల్చింది. కానీ ఆ గింజలన్నీ ధాన్యపు గదిలోకి చేరాక ఆ గదిలోకి ఆమె పాదం మోపకూడదు. ఆ గింజలను విత్తనాలుగా ఆమె చల్లకూడదు. ఒకనాడు వేటకు నాయకత్వం వహించిన ఆమె నిన్నటి దాకా వేటలో భాగస్వామిగా ఉన్న ఆమె వేట దొరికాక మాంసం కోసే చోటికి వెళ్లకూడదు. గుండె తదితర అవయవాలు తినకూడదు.ఒకనాడు ఆమె గణనాయకురాలు కానీ నిన్న-ముత్తి(మహిళ) మాట మూలకు అన్నారు. పిల్లల్ని కనడానికి ఆమె పునర్జన్మ ఎత్తుతుంది. కానీ పిల్లలు అతనికి చెందుతారు.

ఆస్తి పైనేనా? పంటపైనేనా?తిండిపైనేనా? పిల్లలపైనేనా? ఆమెకు హక్కు లేనిది! ఆమెను కాంక్షించిన ఏ మగవాడైనా ఆమెను జబర్దస్తీగా ఎత్తుకుపోవచ్చు. ఆమె ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా పెళ్లి పేరుతో మనసూ, శరీరాలపై ఆమెకున్న హక్కును కాలరాయవచ్చు. ఇష్టం లేని ఆ పెళ్లి బంధం నుంచి ఆమె పారిపోతే కెర్దె (తిరుగుబోతు)గా ముద్ర వేసి ఆమె శరీరాన్ని పురుషుల ఉమ్మడి 'ఆస్తి'గా మార్చవచ్చు. ప్రకృతి సహజమైన బహిష్టు దినాల్లో ఆమె యింటికి దూరంగా వంటరిగా గడపాలి. ఆ సమయంలో పురుషుల కంటపడ్డం పెద్ద నేరం– దానికి శిక్ష అనుభవించాల్సిందే.

ఆమె ఈ దుస్థితికి తలవంచింది. రీతి రివాజుల పేరిట ఆమె తలను తెగ పితృస్వామ్యం వంచింది.

ఇదంతా ఆదివాసీ సమాజపు లోపలి అణచివేత. మరి బయటినుండి ఆమె మీద అణచివేత ఎలా కొనసాగింది?

ఆమె తెంపిన తునికాకు బీడీ పరిశ్రమకూ, ఆమె నరికిన వెదురు కాగితపు పరిశ్రమకూ కోట్ల లాభాలు తెచ్చిపెడుతున్నాయి. ఆమె శ్రమను విపరీతంగా దోచుకోవడం వల్లే ఈ లాభాలు సాధ్యం. అంతేకాదు ప్రాణాలకు తెగించి, క్రూర జంతువులతో పోరాడి ఆమె సేకరించిన ఇప్పపూవు, చింతపండు, బంక, గారపప్పు వంటి ఎన్నో రకాల అటవీ సంపదను దోచుకొని వ్యాపారులు, పెట్టుబడిదారులు కోట్లకు పడగలెత్తుతున్నారు.

ఇక రాజ్యం రకరకాల చట్టాల పేరుతో అడవిపై ఆమె హక్కును తొలగించివేసింది. ఆమె ఆకు తెంపినా కర్ర పేడు ఏరినా ఫారెస్టు అధికారులు ఆమెను హింసించారు, అవమానించారు, ఫైన్లు

---

⇨

జరిపినప్పుడు మహిళలంతా మూకుమ్మడిగా ఎదురు తిరగటం, చుట్టుముట్టి తమ వారిని విడిచి పేట్టే వరకు పోలీసులను అడుగు కదలనివ్వక పోవటం, దాడుల్లో చనిపోయిన వారి మృత దేహాలను ధర్నాలు చేసైనా తెచ్చుకోవటం, అరెస్టు చేసిన వారిని కోర్టుకు హాజరు పరిచే వరకు పోలీసు స్టేషన్ల ముందు ధర్నాలు చేయటం, సంఘటితంగా వున్న చోట గ్రామాలపై దాడులకు వచ్చిన పోలీసులను తరమటం వంటి రూపాలలో పోరాడుతున్నారు. దశాబ్దాల విప్లవోద్యమం అందించిన చైతన్యంతో వందలాది మంది యువతులు తమపై జరుగుతున్న హింసకు పరిష్కారంగా సాయుధ పోరాట మార్గాన్ని ఎంచుకొని విప్లవోద్యమంలో భాగస్వాములవుతున్నారు.

నేడు మహిళలపై జరుగుతున్న ఈ సామ్రాజ్యవాద దోపిడి, అణచివేతలను ఓడించడానికి దేశంలో జరుగుతున్న మహిళా పోరాటాలన్నీ ఒక్క తాటిపైకి చేరాల్సిన అవసరం వుంది. నందిగ్రామ్, సింగూర్, లాల్‌గఢ్, ఛత్తీస్ గఢ్ మహిళల పోరాట స్ఫూర్తితో ఇవి దేశంలోని జాతుల విముక్తి పోరాటాలు, మతోన్మాద వ్యతిరేక, దళిత, మైనారిటీ, రైతాంగ, కార్మిక, విద్యార్థి తదితర పోరాటాలన్నింటితో సంఘీభావం ఏర్పరచుకొని సంఘటితం కావాలి. అంతేకాదు, అంతర్జాతీయంగా నేడు ప్రపంచ పోలీసుగా విర్ర వీగుతున్న అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమణకు, దోపిడికి గురవుతున్న ఇరాక్, అఫ్ఘనిస్తాన్, పాలస్తీనా, లెబనాన్ ఇంకా లాటిన్ అమెరికా, ఆఫ్రికా ఖండ దేశాలలోని మహిళలు జరుపుతున్న పోరాటాలకు సంఘీభావం, మద్దతు నందించాలి. ప్రపంచ వ్యాప్త మహిళా పోరాటాలతో సమన్వయం ఏర్పరుచుకోవాలి. వందేళ్ళ అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో ఈ పోరాలన్నీ సకల అనర్థాలకు కారణమైన సామ్రాజ్యవాదాన్ని కూల్చే లక్ష్యంతో సాగుతున్న శ్రామికవర్గ విప్లవోద్యమంలో సంఘటితం కావాలి. ★

వేశారు, జైల్లో పెట్టారు, అత్యాచారం చేశారు, చివరకు ప్రాణాలూ తీశారు.ఇలా చెప్పుకుంటూ పోతే ఆమె దుస్థితికి అయ్యో అనిపిస్తుంది.కానీ ఇదంతా గతం. ఈ చరిత్రకు తెరపడి, నూతన చరిత్రకు తెర లేచిందని తెలిస్తే మనకెలా ఉంటుంది?

మరి నూతన చరిత్ర ఏంటి? ఆమె నేడు ఎలా వుంది?

అన్ని రకాల నిషేధాలపై ఆమె ధిక్కారం ప్రకటిస్తోంది. ఇన్నాళ్లూ తనను దూరంగా ఉంచిన అన్ని రంగాల్లోనూ ఆమె అడుగు పెడుతోంది. వ్యవసాయ శ్రమలో సగానికి ప్రాతినిధ్యం వహించిన ఆమె శ్రమ ఫలితం సగం నాదేనంటోంది. మనసు లేని మనువు ఇక చెల్లదంటోంది. శ్రమ దోపిడీ ఇక సాగదంటోంది. ఈ అడవి మాదేనంటోంది. ఇన్నాళ్లు పితృస్వామ్య పంచాయితీల ముందు ఆమె తలవంచుకొని దోషిగానే నిలబడింది. నేడు ప్రజా న్యాయ స్థానంలో ఆమె తీర్పులు చెప్పే న్యాయమూర్తి అయింది. రాజ్యాధికారానికి సగర్వంగా సారధ్యం వహిస్తోంది. ఇన్నాళ్లూ తనను అధమ స్థానంలో వుంచిన చరిత్రను కూల్చివేస్తూ నూతన చరిత్రను నిర్మిస్తోంది. ఆ చరిత్రలో తన స్థానాన్ని పదిలపరుస్తోంది.

అలా పదిలపర్చడం కోసం ఆమె ఎంతగానో పెనుగులాడుతోంది. యుద్ధమే చేస్తోంది– పితృస్వామ్యంతోనూ దాన్ని పదిలంగా కాపాడే దోపిడీ వ్యవస్థతోనూ. ఈ క్రమంలో ఆమె రక్త తర్పణమూ చేస్తోంది.

అయితే ఈ పెనుగులాట, ఈ రక్త తర్పణం యాధృచ్ఛికంగా జరగడం లేదు. విడిగానూ జరగడం లేదు. మా–లె–మా సిద్ధాంతపు వెలుగులో పనిచేసే **సి.పి.ఐ.(మావోయిస్టు)**, దాని అనుబంధ సంఘం–**క్రాంతికారీ ఆదివాసీ మహిళా సంఘటన్** చేస్తోన్న శాస్త్రీయ ప్రయోగంలో భాగంగా జరుగుతోంది. మహిళా విముక్తి మాత్రమే దీని లక్ష్యం కాదు. అసలలా సాధ్యం కాదు అనే అవగాహనతో మొత్తం దేశ ముఖ చిత్రాన్నే మార్చే లక్ష్యంతో తమ వర్గసోదరులతో భుజం భుజం కల్పి ఆమె పోరాడుతోంది.

ఇదంతా మనకు దండకారణ్య మహిళా ఉద్యమ చరిత్ర చదివితే బోధ పడుతుంది.

దండకారణ్యం మెజారిటీ ఆదివాసీలు నివసించే ప్రాంతం. వైవిధ్యభరితమైన సంస్కృతులతో నిండిన ప్రాంతం.ఎంతో పోరాట చరిత్ర వున్న ప్రాంతం. అయితే అదంతా 'అట్టడుగున పడి కాన్పించని' చరిత్రే. ఒక ప్రాంతపు చరిత్రనే తొక్కి పట్టిన చోట ఇక మహిళల చరిత్రను ఎవరు పట్టించుకోబోయారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన ఎన్నో తిరుగుబాట్లలో మహిళలు పాల్గొన్నారు. రమోతిన్ వంటి వారు నాయకత్వమే వహించారు. ఈ చరిత్రంతా ఈ ప్రాంతపు ప్రజల హృదయాల్లో నిక్షిప్తమై వుంది. పాటలూ, కథలూ ద్వారా తరతరాలకు ప్రసారమవుతోంది. అయితే చరిత్రగా చెలామణీ అవుతున్న లిఖిత చరిత్రలో చోటు చేసుకోలేదు. చోటు చేసుకున్నా సముచిత స్థానం పొందలేదు. వక్రీకరణకూ గురయింది.

ఇటువంటి నేపథ్యంలో ఈ ప్రాంతానికి చెందిన ఒక ముప్పయేళ్ల చరిత్ర అదీ అణగారిన వారిలోకెల్లా అణగారిన మహిళల చరిత్ర... అది కూడా ఎటువంటి చరిత్ర? గడ్డిపరకలు ఏకమై మదపుటేనుగును బంధిస్తోన్న చరిత్ర... నేలకు కొట్టిన బంతి ఉవ్వెత్తున నింగికెగుస్తున్న చరిత్ర...పంజరాన్ని బద్దలు కొట్టిన 'రాగో' స్వేచ్ఛగా రెక్కలు విప్పి తూర్పుకేసి ఎగురుతున్న చరిత్ర... రేపటి గురించి నూతన ఆశలను చిగురింప చేస్తోన్న చరిత్ర... మన చేతుల్లో వుంటే మనకెలా వుంటుంది?

ఈ చరిత్ర నిర్మాణంలో భాగమైన మహిళలను తలచుకుని గర్వపడుతాం, వారి దృఢ సంకల్పాన్ని తలచుకొని ఉత్తేజపడుతాం.ఈ క్రమంలో వాళ్లు పడుతున్న కష్టాలు తలచుకొని బాధపడుతాం, ప్రాణాలే అర్పించిన వారిని తలచుకొని దుఃఖ పడుతాం. ఈ చరిత్ర దేశవ్యాప్తంగా పోరాడుతున్న మహిళలెందరికో ప్రేరణనిస్తుందని పొంగిపోతాం. ఇంత ప్రాముఖ్యత వున్న చరిత్రను శోధించి, రచించి,కూర్చి పుస్తక రూపంలో మన చేతుల్లో పెట్టిన వారిని అభినందిస్తాం.

విప్లవోద్యమం ఎన్నో అద్భుతాలను సృష్టిస్తూ పోతుంది. కానీ అది లిఖిత చరిత్రగా నమోదు అవడం చాలా తక్కువగానే వుంటోంది. దానికి అనేక కారణాలుండొచ్చు. కొన్ని కారణాలు అనివార్యం కావొచ్చు, మరి కొన్ని నివారించదగినవీ కావొచ్చు. ఏదేమయినా ఇదొక విచారకర విషయం.

ఈ నేపథ్యంలో చూసినపుడు మన చేతిలో వున్న ఈ పుస్తకం మరింత విలువైనదవుతుంది. దాన్ని మనకందించిన వారు మరింత అభినందనీయులూ అవుతారు.

దండకారణ్యంలో 1980 నుంచి ఆదివాసీ ప్రజానీకాన్ని విప్లవోన్ముఖులను చేస్తోన్న మావోయిస్టు పార్టీ ప్రారంభం నుంచీ మహిళలను విప్లవోన్ముఖులను చేయడానికి కృషి చేసింది. అనతి కాలంలోనే మహిళలను సంఘటితం చేయడానికి ప్రత్యేక మహిళా సంఘాల ఆవశ్యకతను గుర్తించి 1986 నుండీ నిర్మాణం చేపట్టింది. మొదట ఆదివాసీ మహిళా సంఘటన పేరుతో సంఘటితం అయిన మహిళలు 1991లో తమ సంఘం పేరును క్రాంతికారీ ఆదివాసీ మహిళా సంఘటన్‌గా(కె.ఎ.యం.ఎస్) మార్చుకొని, తెల్లని నక్షత్రం గల ఎర్రని జెండాను తమ భుజాలకెత్తుకున్నారు.

ఇలా మహిళలు విప్లవోన్ముఖులవడం ప్రారంభమైన 1980

నుంచీ 2009 వరకూ దాదాపు మూడు దశాబ్దాల చరిత్రను పొందుపరిచిన పుస్తకమిది.

దాదాపు 300 పేజీలున్న ఈ పుస్తకం దండకారణ్య మహిళా వుద్యమానికి సంబంధించిన అనేక అంశాలను మనకు వివరిస్తుంది. విప్లవోద్యమ ప్రవేశం నాటికి ఇక్కడ ప్రజలపై తీవ్రమైన దోపిడీ కొనసాగుతుండింది. ప్రత్యేకించి మహిళలపై ఈ దోపిడీ రెట్టింపు వుండేది. బయటి సమాజపు దోపిడీతో పాటు రీతి రివాజుల పేరిట, మూఢనమ్మకాల పేరిట మహిళలపై పితృస్వామ్యపు అణచివేత తీవ్రంగా ఉండేది. ఇటువంటి నేపథ్యంలో 'మహిళ లేని విప్లవం గెలవబోదు' అనే అవగాహనతో పురుషులతో పాటు మహిళలను విప్లవోద్యమంలోకి సమీకరించిన విప్లవ పార్టీ, మహిళలను మరింతగా క్రియాశీల విప్లవ రాజకీయాల్లోకి తీసుకురావడంలో భాగంగా విప్లవ మహిళా సంఘాన్ని స్థాపించి అందులోకి మహిళలను సమీకృతులను చేసింది. అయితే అంత వరకూ రాజకీయాలకు దూరంగా ఉంచిన మహిళలను సంఘ నిర్మాణాల్లోకి, సంఘ నాయకత్వంలోకి తీసుకు రావడంలో కె.ఎ.యం.ఎస్. పొందిన అనుభవాలు ఎంతో విలువైనవి. దేశంలోని మిగతా మహిళా సంఘాలకు మార్గదర్శకమైనవి. ప్రత్యేక మహిళా సంఘాన్ని నిర్మించిన తర్వాత విప్లవోద్యమంలో మహిళల భాగస్వామ్యం ఎంత గణనీయంగా పెరిగిందంటే మహిళల భాగస్వామ్యం లేని ఆందోళనా, పోరాటం, నిర్మాణం లేకుండా పోయిందంటే అతిశయోక్తి కాదు. భాగస్వామ్యమంటే ఏదో నామమాత్రమైన భాగస్వామ్యం కాదు క్రియాశీలకమైన భాగస్వామ్యం. భాగస్వామ్యం వహించడమే కాదు మహిళలే చేసిన, మహిళలే నాయకత్వం వహించిన పోరాటాలు ఎన్నెన్నో. విప్లవోద్యమ ప్రవేశం నాటికి ఉన్న పరిస్థితితో నేటి పరిస్థితిని అసలు పోల్చుకోలేం. ఈ ప్రాంత ఆర్థిక సామాజిక, రాజకీయ, సాంస్కృతిక చిత్రమే మారిపోయింది. ఇప్పటి తరంవాళ్లు ఫారెస్టు వాళ్లంటే ఎవరు? అని ప్రశ్నించే పరిస్థితి వచ్చింది. ఒకనాడు ఆదివాసీలకు ప్రభుత్వం తెలియదు, బయటి సమాజం తెలియదు, కానీ ఫారెస్టు వాళ్ల తెల్సేది. ఫారెస్టు అధికారుల పీడనతో వాళ్ల జీవితాలు నిండిపోయి వుండేవి. ఈ మార్పు అంతటిలోనూ మహిళలది సగర్వమైన భాగస్వామ్యం. ఇలా తమ ఆచరణ ద్వారా ఒకనాడు మహిళలు రాజకీయాల్లోకి రావడాన్ని హర్షించని పురుషుల దృక్పథాన్ని మార్చేశారు ఈ మహిళలు. మహిళలు పాల్గొనకుంటే ఏ పోరాటమైనా, సభ అయినా ఎలా విజయవంతం అవుతుంది? అని నేడు పురుషులు అడుగుతున్నారు. అంతేకాదు కొన్ని పోరాటాలకు మహిళలే నాయకత్వం వహించాలనీ కోరుతున్నారు.

ఇలా పితృస్వామ్య సమాజం మూలకు ఉంచిన మహిళలు జననేత్రిలుగా ఎదగడం వెనుక, కామ్రేడ్ మైనా రాసినట్లు అన్నం పంచడమే తెల్సిన వాళ్లు భూముల్ని పంచే వాళ్లుగా మారడం వెనుక సి.పి.ఐ.(మావోయిస్టు) కృషి, ప్రత్యేకించి కె.ఎ.యం.ఎస్. కృషి ఎత్తి పట్టదగినవి. బయటి సమాజం ఎలా వుంటుందో తెలియని వాళ్లకు సామ్రాజ్యవాద దోపిడీని అర్థం చేయించడం, అర్థం చేయించడమే కాదు సామ్రాజ్యవాదం గురించి ఇతరులకు విశదంగా చెప్పేంతగా మహిళలను తయారు చేయడం సులువైన విషయమేమీ కాదు. నిరంతరం కె.ఎ.యం.ఎస్. జరిపే సభలూ, సమావేశాలు, సెమినార్ల ద్వారానే ఇది సాధ్యమైంది. సభలూ, సమావేశాలూ, సెమినార్లు అనేవి పురుష ప్రపంచానికి సంబంధించినవిగా స్థిరపడిన దృక్పథాన్ని మార్చుతూ ఈ మహిళలు వీటిల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. తీవ్ర నిర్బంధం నడుమ చంకలో చంటి పిల్లలతో, నెత్తిన మూటలతో గంటల తరబడి, కొన్ని సందర్భాల్లో రెండు మూడు రోజులు సైతం నడిచి వస్తూ వీటిని విజయవంతం చేయడంలో ముఖ్యమైన పాత్ర వహిస్తున్నారు. ఏరియా డివిజన్ స్థాయిలో జరిగే సభలో వేల సంఖ్యలో మహిళలు పాల్గొనడం సాధారణ దృశ్యమే అయిందిక్కడ. ఉదాహరణకు భూంకాల్ దినం సందర్భంగా 2004, ఫిబ్రవరి 10న నేల్‌నార్‌లో జరిగిన సభలో మొత్తం పదివేల మంది ప్రజలు పాల్గొంటే అందులో మహిళ సంఖ్య నాలుగు వేలు. ఇక్కడ సాంస్కృతిక రంగం పాత్రను కూడా చెప్పుకోవాలి. మహిళల్లో, మొత్తంగా ఇక్కడి సమాజంలో పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, ఒక భావ సమైక్యత రూపొందడంలో సాంస్కృతిక రంగం పాత్ర ఎన్నదగినది. అదే సమయంలో సాంస్కృతిక రంగానికి ఈ మహిళలు చేస్తున్న కృషి కూడా గొప్పది. ఆటపాటలతో అల్లుకుపోయిన తమ జీవిత అనుభవాలనుండి ప్రజాకళలను మరింతగా సారవంతం చేస్తున్నారు. నూతన ఒరవడినీ, తమదైన నుడికారపు చేర్పునూ అందిస్తున్నారు. అంతే కాదు మహిళలను చైతన్యపరచడం కోసం పత్రికను ఒక ఆర్గనైజర్‌గా గుర్తించి 1996 నుండి **పోరుమహిళ** అనే తెలుగు పత్రికను, **సంఘర్షత్ మహిళ** అనే హిందీ పత్రికను కె.ఎ.యం.ఎస్. నడుపుతోంది. కొన్ని పుస్తకాలనూ ప్రచురిస్తోంది. ఆధునిక సాధనా సామగ్రి అందుబాటులో లేని అటవీ ప్రాంతంలో ఈ కృషి ఎంతో విలువైనది.

ఈ ప్రాంతంలోనే పోరాటాలు చేపడుతున్నప్పటికీ దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తోన్న అనేక పరిణామాలపై ముఖ్యంగా మహిళల జీవితాలను మరింతగా ప్రభావితం చేసే పరిణామాలపై తన గళాన్ని వినిపిస్తోంది.

మరి మహిళలు అణిగిమణిగి ఉండకుండా చైతన్యాన్ని సంతరించుకుంటుంటే, దోపిడీ వ్యవస్థను సవాల్ చేస్తుంటే రాజ్యం సహిస్తుందా? అది మహిళల మీద ఎంతగా విరుచుకు పడుతుందో

రాజ్యహింసను వివరించిన అధ్యాయం చదివితే మనకు అర్థమవుతుంది. మహిళల సాధికారత అనీ, సమానత్వం అనీ అది చెప్పే కబుర్లు ఎంత బూటకమైనవో మరింతగా అర్థమవుతుంది.

మహిళలు స్వయంగా తాము ఉద్యమిస్తున్నందుకూ; వుద్యమకారులకు తల్లులో, భార్యలో, సోదరిలో అయినందుకూ; వుద్యమ ప్రాంతాల్లో నివసిస్తున్నందుకూ రాజ్యహింసను ఎదుర్కుంటున్నారు. మహిళలను వుద్యమాలకు దూరంగా ఉంచడానికి బెదిరించడం, అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టడం, జైళ్లలో పెట్టడం, అత్యాచారాలు చెయ్యడం, హత్యలూ చేయడం సాధారణం అయింది. ఈ హింస మునుపటి జనజాగరణల్లోనూ, ఇప్పటి సల్వాజుడుంలోనూ పరాకాష్టకు చేరింది.

అయితే ఎంత హింస ప్రయోగించినప్పటికీ రాజ్యం ఈ మహిళలను వుద్యమాలకు దూరం చేయలేక పోయింది. మరింతగా ప్రతిఘటించడం ద్వారానే ఈ హింసను ఓడించగలమని గుర్తించిన ఈ మహిళలు ఉద్యమాల్లో ఇంకింత చురుగ్గా పాల్గొంటూ భారత దేశ మహిళా ఉద్యమంలో అగ్రభాగాన నిలుస్తున్నారు. ఇన్నాళ్లూ తాము సాధించిన విజయాలను కాపాడుకోవాలన్నా, మరిన్ని విజయాలను సాధించాలన్నా ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేయాల్సిన అవసరాన్ని గుర్తించారు. అందుకే పార్టీలో పూర్తికాలం కార్యకర్తలుగా భర్తీ అవుతున్నారు. పార్టీకి చెందిన పలు విభాగాల్లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. పి.ఎల్.జి.ఎ.లో చేరి సైనిక యోధలుగా ఎదుగుతున్నారు. గ్రామాల్లో వుంటూ కూడా పి.ఎల్.జి.ఎ. పునాది బలగమైన మిలీషియాలో చురుకైన పాత్ర వహిస్తున్నారు. కోయ భూంకాల్ మిలీషియాలో చేరుతున్నారు. అంతేకాదు శత్రుకోటలైన జైళ్లలోనూ పోరుజెండాలు ఎగరేస్తూ శత్రువును చికాకు పరుస్తున్నారు. శత్రు దాడుల మధ్యనే జనతనా సర్కార్లను ఏర్పర్చడంలోనూ, వాటిని నడిపించడంలోనూ, వాటిని కాపాడుకోవడంలోనూ కీలకపాత్ర వహిస్తున్నారు...ఇలా అణచివేత తిరుగుబాటుకే దారితీస్తుందన్న సత్యాన్ని మరోసారి ఈ మహిళలు నిరూపిస్తున్నారు.

ఇలా యిన్నాళ్లూ చరిత్ర చేత విస్మరించబడిన వీళ్ల నేడు ఉజ్వల చరిత్రను నిర్మిస్తున్న తీరు ఈ పుస్తకం మన కళ్ల ముందు ఉంచుతుంది. మన కాలంలోనే నిర్మితమవుతున్న యీ ఉత్తేజ చరిత్రను తెల్సుకోవడం కోసం ఈ పుస్తకాన్ని తప్పక చదవాలి, చదివించాలి, చర్చించాలి.

అంతేకాదు ఈ చరిత్ర నిర్మితమవుతున్న ఈ ప్రాంతంపైనా, నిర్మిస్తున్న ఈ మనుషులపైనా,దీనికి నాయకత్వం వహిస్తున్న పార్టీపైనా ప్రస్తుతం ప్రభుత్వం యుద్ధం చేస్తోంది. నూతనంగా నిర్మితమవుతున్న ఈ చరిత్రను విధ్వంసం చేయడానికీ చరిత్ర రథచక్రాలను వెనక్కి తిప్పడానికీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. మరి ఈ చరిత్రను కాపాడుకోవాలంటే దీన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దాలంటే రాజ్యా దమనకాండను నిరోధించాలి. దీనికి ప్రజా యుద్ధాన్ని తీవ్రతరం చేయడం తప్ప మరో మార్గం లేదు. అలా తీవ్రతరం చేయడంలో కె.ఎ.యం.ఎస్. తన పాత్రను నిర్వర్తిస్తుందనే విశ్వాసం కల్గించడంతో పాటు దేశవ్యాప్తంగా ప్రజలందరి బాధ్యతను ఈ పుస్తకం గుర్తు చేస్తుంది.

అయితే కూర్పులో మరింత శ్రద్ధ తీసుకొని, సంక్షిప్తం చేసి వుంటే ఈ పుస్తకం మరింత శక్తివంతంగా ఉండి వుండేది. ★

## గ్రేహౌండ్స్ పోలీసుల మరో అత్యాచారం

వాకపల్లి అత్యాచారాలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిన ఆందోళనల సెగలు ఇంకా చల్లారక ముందే బరితెగించిన గ్రేహౌండ్స్ పోలీసులు ఇదే జిల్లాలో మరో అత్యాచారానికి పాల్పడ్డారు.

విశాఖ జిల్లాలోని ముంచంగిపుట్ మండలం బాబుశాల పంచాయితీ భల్లుగూడలో నల్గురు ఆదివాసీ మహిళలపై 2010 జనవరి 22న అత్యాచారం జరిగింది.

మావోయిస్టులకు సహకరిస్తున్నారంటూ తమ పురుషులను అరెస్ట్ చేసి, తమ చంకల్లోని చంటి పిల్లలను లాగి పారేసి తమపై పోలీసులు అత్యాచారం చేశారని ఈ నల్గురు మహిళలూ, స్థానిక ఎమ్మెల్యే తదితరులకు మొరపెట్టుకున్నారు. ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించి, నేరస్తులను కఠినంగా శిక్షించాలని గ్రామస్తులూ, బాధితులూ డిమాండ్ చేశారు.

అయితే పోలీసులు మాత్రం మిలీషియా సభ్యులను పట్టుకోవడానికి వెళ్లిన తమల్ని అడ్డుకోవడానికే మహిళలు అత్యాచార కథ అల్లుతున్నారని నిస్సిగ్గుగా బాధిత మహిళల మీదే అసత్య ఆరోపణలు చేస్తున్నారు.

పోలీసుల ఈ దుర్మార్గ చర్యను ఖండిస్తూ మరోసారి మహిళా, ప్రజా సంఘాలూ రాష్ట్ర వ్యాప్తంగా భగ్గుమన్నాయి.

రాజ్యహింసలో భాగంగా ఒక పథకం ప్రకారం జరుగుతున్న ఈ అత్యాచారాలపై ప్రభుత్వం నిజాయితీగా దర్యాప్తు జరుపుతుందనీ, దోషులను శిక్షిస్తుందనీ మనం ఆశించలేం. ప్రభుత్వం దోషులను ఎంతగా వెనకేసుకు వస్తుందో, బాధితులకు ఎంతగా అన్యాయం చేస్తుందోననడానికి వాకపల్లి ఉదంతం మనకు తెలియ జేస్తూనే వుంది.

బలమైన ప్రజాస్వామిక ఉద్యమాలను నిర్మించడం ద్వారానే ఇటువంటి అత్యాచారాలకు అడ్డుకట్టలు వేయగలం.

# ప్రతిఘటనా - పోరాటాలూ - సభలు

## ఎ.ఒ.బి

### మల్కాన్‌గిరి-కోరాపుట్ సరిహద్దు డివిజన్

### భూముల స్వాధీనంకు నడుం బిగించిన 'ఆదివాసీ పేద ప్రజలు

మల్కాన్‌గిరి, కోరాపుట్, ఆంధ్రప్రదేశ్ సరిహద్దున జోలాపుట్ వద్ద 1956లో కట్టిన భారీ డ్యాం, ఆ తర్వాత కొలాబ్, చిత్రకొండ డ్యాంలు, విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం మూలంగా వందలాది గ్రామాలు, వేలాది మంది ప్రజలు ముంపుకు గురై నిర్వాసితులుగా మారారు. ప్రకృతి సంపద, ప్రజల జీవనం, సంస్కృతులు ధ్వంసం అయ్యాయి. ప్రజల పునరావాసం కోసం ప్రభుత్వాలు పట్టించుకున్న దాఖలాలు లేవు. కట్టుబట్టలతో ఆ ప్రాంతంను వదిలిన ప్రజలు చెల్లా చెదురుగా సమీప అడవులు, కొండలపైకి, మరికొందరు జిల్లాను సైతం వదిలి దూర ప్రాంతాలకు బతుకుదెరువును వెతుక్కుంటూ వెళ్లారు.

ఇలా వెళ్లిన ప్రజలు నివాస స్థలాల కోసం, వ్యవసాయం కోసం పోడు నరికితే ఫారెస్టు డిపార్టుమెంటు తప్పుడు కేసులు బనాయించింది. గ్రామాలపై దాడులు చేసి ఖాళీ చేయించింది. వీటన్నింటిని భరించి స్థిరపడిన గ్రామాల ప్రజలు సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములను స్వాధీనం చేసుకొని నీలగిరి, వెదురు, సుబాబుల్ ప్లాంటేషన్స్ పెంచుతున్నది. ఇక్కడ నివాసం వుంటున్న ప్రజలు భార్యా, పిల్లలను వదిలి సంవత్సరంలో ఆరు నెలలకుపైగా ఇతర రాష్ట్రాలకు కూలీ పనుల కోసం వలస వెళ్తారు. అయినా జీవనం గడవడం గడ్డుగానే వుంటుంది. ఈమధ్య ఫారెస్టు డిపార్టుమెంటు మరో అడుగు ముందుకు వేసి నివాస స్థలాలను సైతం ఖాళీ చేయాలని హెచ్చరిస్తూ వాటిలో మొక్కలను నాటుతున్నారు.

ఈ ప్రాంతానికి విస్తరించిన తర్వాత ఈ మావోయిస్ట్ పార్టీ సమస్యలపై కేంద్రీకరించింది. అందులో భాగంగానే కోరాపుట్ జిల్లా బైపరిగూడ బ్లాక్‌లోని దండబడి పంచాయితీ పరిధిలోని కొన్ని గ్రామాలను కలిపి భూస్వాధీన పోరాట కమిటీని నిర్మాణం చేసింది. ఈ కమిటీ ఆధ్వర్యంలో ప్రజలు మొదట కొత్తగా ప్లాంటేషన్‌ను వేయడం కోసం అయిదు లారీలలో తెచ్చిన నర్సరీ మొక్కలను అడ్డుకొని ధ్వంసం చేశారు. ఇందులో సుమారు 200 మంది మహిళలు, పురుషులు పాల్గొన్నారు. ఈ సంఘటన తర్వాత నర్సరీ పెంచుతున్న కాంట్రాక్టర్, ఫారెస్టు డిపార్టుమెంటు అధికారులు ప్రజలపై దాడులు చేస్తామని బెదిరించారు. వాటిని బేఖాతరు చేస్తూ ప్లాంటేషన్స్ వేసిన భూముల స్వాధీనంకు పిలుపునిచ్చారు. మొదట దండబడి పంచాయితీలో ప్రారంభమయిన ఈ స్వాధీన పోరాటం చిప్పకూరు, రామగిరి, కొటపడ పంచాయితీలకు విస్తరించింది.

భూ పోరాట కమిటీ ద్వారా ప్రారంభమయి గ్రామ సంఘాల నాయకత్వంలో ఎక్కడికక్కడ భూముల స్వాధీనం జరిగింది. చిప్పకూరు, దండబడి, రామగిరి, కొటపడ పంచాయితీలకు చెందిన పలు గ్రామాల నుండి వేలాది మంది ప్రజలు ఒక క్యాంపెయిన్‌గా కదిలి సుమారు రెండు వేల ఎకరాలకు పైగా ప్లాంటేషన్స్ స్వాధీనం చేసుకొని 2009 జూన్ నుండి ఆగస్టు నెల వరకు భూములు దున్ని పంటలు వేసుకున్నారు. ఈ పోరాట ప్రభావంతో ఫారెస్టు డిపార్టుమెంటు ఆఫీసులు ఖాళీ చేసి వెళ్లిపోయింది. మిగిలిన బ్లాక్‌లలో కూడా ప్లాంటేషన్స్‌ను వదులుకున్నారు. ప్రస్తుతం అవి కూడా ప్రజల యాజమాన్యం కిందకు వచ్చాయి.

ఈ పోరాటాలకు అడ్డు వచ్చిన దండబడి నర్సరి కాంట్రాక్టర్ రమేష్ ఇంటిపై 10 గ్రామాలకు చెందిన సుమారు 200 మంది ప్రజలు దాడి చేసి ఇంటిలోని వస్తువులనూ, 16 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని గ్రామం వదిలి వెళ్లాలని హెచ్చరించారు. అలాగే అదే గ్రామానికి చెందిన పెత్తందారు కొరాకు దేహశుద్ధి చేసి వదిలివేశారు. ఎంతో కాలంగా భూములు లేక, మరోవైపు ఫారెస్టు డిపార్టుమెంటు వేధింపులకు గురవుతూ వచ్చిన ప్రజలకు ఈ పోరాట విజయం ఎంతో ఉత్సాహాన్నీ, విశ్వాసాన్ని కల్గించింది. సంఘాల, పార్టీ నాయకత్వ పాత్ర పట్ల కూడా విశ్వాసం పెరిగింది. ఇది ఈ ప్రాంతం మొత్తంగా చాలా గొప్ప రాజకీయ ప్రభావం వేసింది.

మల్కాన్‌గిరి జిల్లా కుడుములగుమ్మ బ్లాక్ నక్కమామిడి పంచాయితి పరిధిలోని నీలపరి గ్రామ పెత్తందారు, భూస్వామి గ్రామ ప్రజల నుండి అక్రమంగా 16 ఎకరాల భూములను స్వాధీనం చేసుకొని సాగుచేసుకుంటున్నాడు. ప్రజలపై రాజకీయంగా అజమాయిషి చేస్తూ మాటవినని వారిని బెదిరించడం, కొట్టడం లాంటి పద్ధతుల ద్వారా తనకు ఎదురులేదని విర్రవీగేవాడు. రైతు కూలీ సంఘం కింద సంఘటితం అయిన ప్రజలు గుమ్మ ఎల్.ఒ.ఎస్., గ్రామ సంఘం కలిసి భూస్వామిని ప్రజల్లో విచారించి 16 ఎకరాల భూమిని వదులుకోమని చెప్పారు. స్వాధీనం అయిన భూమిని ప్రజలు పంచుకొని సాగు చేసుకుంటున్నారు.

అదే పంచాయితిలోని నారింజోలు గ్రామ పెత్తందారు ప్రజల నుండి అక్రమంగా కాజేసిన ఆరు ఎకరాల భూమిని ఎల్.ఒ.ఎస్., గ్రామ వి.ఆర్.సి.ఎస్.ల నాయకత్వంలో పంచాయితి నిర్వహించి భూమిని గ్రామ ప్రజలకు ఇప్పించారు.

## నగియగూడ సుండి భూస్వామి క్రిష్ణోబిసోయి ఇంటిపై దాడి

కోరాపుట్ జిల్లాలోని బైపరిగూడ బ్లాక్ మాజిగూడ పంచాయితీలోని నగియగూడ పూర్తిగా ఆదివాసీ గ్రామం. 20 సంవత్సరాల క్రితం క్రిష్ణోబిసోయి అనే సుండి కులస్తుడు వచ్చి సెటిల్ అయ్యాడు. క్రమంగా ఆదివాసీ భూములను కబ్జాచేసి భూస్వామిగా మారాడు. దానితోపాటు రాజకీయ పలుకుబడిని పెంచుకొని సర్పంచ్‌గా, ఆ తర్వాత కాంట్రాక్టరుగా మారాడు. మధుమతి అనే ఆదివాసీ యువతి ఇంటిలో పని మనిషిగా వున్న సమయంలో క్రిష్ణో బిసోయి కొడుకు యాదవ్, అల్లుడు అర్జున్‌లు బెదిరించి అత్యాచారం చేశారు. గర్భవతి కావడంతో జరిగిన విషయం ఆమె తన కుటుంబానికి తెలియజేసింది. ఈ విషయం విచారించడానికి సిద్ధపడగా రాత్రికి రాత్రే మధుమతిని ఎత్తుకువెళ్లి సామూహికంగా అత్యాచారం జరిపి ఆ తర్వాత అత్యంత పాశవికంగా హత్య చేసి చెట్టుకు వేలాడదీసి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. ఈ హత్య విషయంలో ప్రజలు భూస్వామి కుటుంబాన్ని నిలదీయగా ప్రజలను బెదిరించారు. గత్యంతరం లేక ప్రజలు పోలీసులను ఆశ్రయించారు. అయితే బిసోయి కుటుంబీకులు రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని ఎలాంటి కేసులు లేకుండ బయటపడ్డారు. ప్రజల నిస్సహాయులుగా మారడం తప్ప మరో మార్గం లేకుండా పోయింది.

ఈ ప్రాంతానికి మావోయిస్ట్ పార్టీ వెళ్లిన వెంటనే ప్రజలు ఈ సమస్యను ముందు పెట్టారు. వీరి దుర్మార్గాలకు విసిగిన జనం తీవ్రమైన కసితో వున్నారు. 2009 జూలైలో 6,7 గ్రామాల ప్రజల సమక్షంలో భూస్వామి కుటుంబాన్ని నిలదీసి విచారించగా మొదట దబాయించి తప్పుకునే ప్రయత్నం చేశారు. క్రిష్ణోబిసోయి కొడుకు యాదవ్, అల్లుడు అర్జున్‌లకు దేహశుద్ధి చేసిన అనంతరం జరిగిన విషయాన్ని ప్రజల్లో ఒప్పుకున్నారు.

ఆ తర్వాత ప్రజల నిర్ణయం మేరకు భూస్వామి ఇంటిపై దాడి చేసి ఇంటిలోని బట్టలు, టీవీ, మోటర్ సైకిల్‌తో సహా అన్ని వస్తువులను, 17 మేకలను, 7 ఆవులను, కోళ్లతో సహా స్వాధీనం చేసుకొని గ్రామం నుండి వెళ్లగొట్టారు. ఈ సంఘటన మాచ్‌ఖండ్ ఎల్.ఒ.ఎస్. నాయకత్వంలో జరిగింది. దీని ప్రభావం ప్రజల్లో, ముఖ్యంగా మహిళల్లో మంచి రాజకీయ ప్రభావం వేసింది.

## అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు గ్రామ గ్రామాన అమరుల సంస్మరణ సభలు జరుపుకోవాలని పిలుపునిస్తూ డివిజన్ కమిటీ పేరుతో కరపత్రం, పోస్టర్ల ద్వారా డివిజన్ వ్యాప్తంగా ప్రచారం చేయడం జరిగింది. ముఖ్యమైన కూడలి గ్రామాలు చిన్న పట్టణాలలో బ్యానర్స్ ద్వారా ప్రచారం జరిగింది.

## స్థూపాల నిర్మాణం- ఆవిష్కరణ సభలు

ఎ.పి.స్పెషల్ కమిటీలో పని చేస్తూ 2008 అక్టోబర్ చివరలో ఎస్.ఐ.బి. హంతక ముఠాకు చిక్కి బూటకపు ఎదురుకాల్పుల్లో హత్య చేయబడిన కామ్రేడ్స్ ఎం.ఆర్., రమణ, రాంచందర్, సరితలు, 2009 మే చివరలో కేంద్ర కమిటీ సభ్యుడు ప్రియతమ నాయకుడు కా. సూర్యం, ఆయనతోపాటు కా. ప్రసన్నలను ఎ.పి.ఎస్.ఐ.బి. ముఠా మహారాష్ట్రలోని నాసిక్‌లో అరెస్టు చేసి వరంగల్ జిల్లాలోని ఏటూరునాగారం అడవులలో ఎదురుకాల్పుల పేరిట కాల్చి చంపింది. ఈ అమరుల స్మారకార్థం మల్కన్‌గిరి జిల్లాలోని కొయిరిపుట్ బ్లాక్ మధ్యపొద్దూరు పంచాయితీ గ్రామంలో 17 గ్రామాల ప్రజలు సుమారు 10 రోజులు తీవ్రంగా కురుస్తున్న వర్షాలను సైతం లెక్క చేయకుండ వంతుల వారిగా పని విభజన చేసుకొని 30 అడుగుల స్థూపం నిర్మించుకున్నారు. ఆగస్టు 3న 20 గ్రామాల నుండి రెండు వేల మంది ప్రజలు హాజరయి పి.ఎల్.జి.ఎ. రక్షణలో భారీ ఊరేగింపు నిర్వహించి స్థూపావిష్కరణ చేసి పి.ఎ.డి. సాంస్కృతిక కార్యకలాపాల నడుమ సంస్మరణ సభ జరిపి అమరులకు జోహార్లు అర్పించారు.

ఆంధ్ర, ఒడిషా సరిహద్దు ప్రాంతంలో 1985–86 ప్రాంతంలో ఉద్యమ నిర్మాణంకు ఎ.పి.లోని వరంగల్ జిల్లా నుండి కదిలివచ్చిన కా. పున్నంచందర్ శత్రువు చేతచిక్కి జైలుకు వెళ్లాడు. జైలు నుండి కోర్టుకు తరలిస్తూ మార్గమధ్యంలో దింపివేసి కాల్చి చంపిన ప్రభుత్వం కట్టు కథను అల్లింది. మల్కన్‌గిరి డీవీసీఎం కా. సుధీర్ 2008లో పార్టీ అవసరాల రీత్యా బయటకు వెళ్లి జయపూర్‌లో ఎ.పి.ఎస్.ఐ.బి.కి చిక్కి ఎదురుకాల్పుల పేరిట హత్య చేయబడ్డాడు. 2009 ఏప్రిల్‌లో కోరాపుట్ జిల్లాలోని దామన్‌జోడి నాల్కో కంపెనీ సి.ఐ.ఎస్.ఎఫ్. క్యాంపుపై చేసిన దాడిలో 11 మంది సి.ఐ.ఎస్.ఎఫ్. జవానులను మట్టికరిపించి ఆయుధాలు స్వాధీనం చేసుకున్న ఘటనలో కామ్రేడ్స్ కీర్తి, రాజు, సుఖ్‌రామ్, రఘులు అమరులయ్యారు. ఈ అమరుల స్మారకార్థం కోరాపుట్ జిల్లాలోని లమ్తపుట్ బ్లాక్‌లోని ఒనకడిల్లి పంచాయితిలోని హెూన్నాయిల్ గ్రామంలో 10 గ్రామాల ప్రజలు సుమారు వారం రోజులు వందలాది మంది పాల్గొని 20 అడుగుల స్మారక స్థూపం ఎడతెరిపిలేని వర్షం మధ్య నిర్మించారు. జూలై

28న 15 గ్రామాలకు చెందిన 3 వేల 500 మంది ప్రజలు, సాంస్కృతిక దళంతో కలిసి పాటలు, నినాదాలతో జెండాలు, బ్యానర్లు ధరించి భారీ ఊరేగింపుగా వెళ్లి స్థూపావిష్కరణ చేసి సభ జరుపుకున్నారు. ఈ సభలో అమరుల త్యాగాలనూ, వారి ఆశయాలను గురించి వక్తలు మాట్లాడారు. వారి ఆశయాలు కొనసాగిస్తామని ప్రజలు శపథం చేస్తూ నినాదాలు చేశారు.

పైవే కాకుండా అమరుల స్మారకార్థం ఎర్రగుడ్డలతో స్థూపాలు నిర్మించి సంస్మరణ సభలు జరుపుకున్నారు. మల్కనగిరి జిల్లా మథిలి బ్లాక్‌లోని బాలిఖుండ్ గ్రామం వద్ద ఆరు గ్రామాల ప్రజలు జూలై 31న ఎర్రగుడ్డతో స్థూపం నిర్మించి సంస్మరణ సభ జరిపారు. ఈ సభకు 600 మంది ప్రజలు హాజరయ్యారు.

పంచాయితీ కేంద్రం తెతులిగుమ్మ సమీపంలోని బార అనే గ్రామ పరిసరాలలో పంచాయితిలోని 16 గ్రామాలకు చెందిన 800 మంది ప్రజలు హాజరయి ఎర్రగుడ్డతో స్థూప నిర్మాణం జరిపి సంస్మరణ సభ జరుపుకున్నారు.

ఆగస్టు 3న కోరాపుట్ జిల్లా బైపరిగూడ బ్లాక్‌లోని గ్రామానికి 25 గ్రామాల నుండి 2 వేల 500 మంది ప్రజలు ఊరేగింపుగా తరలివచ్చి ఎర్రగుడ్డతో స్థూప నిర్మాణం చేసి దిక్కులు పిక్కటిల్లే నినాదాల మధ్య అమరులకు జోహార్లు అర్పించారు. ఇది ఉద్యమం కొత్తగా విస్తరించిన ప్రాంతమే అయినా ప్రజలు వేలాదిగా తరలివచ్చి అమరుల సంస్మరణ సభలు జరిపి వారి ఆశయాలను ముందుకు తీసుకుపోతామని ప్రతినబూనడం శత్రు వర్గాలను కలవరపర్చింది.

## పి.ఎల్.జి.ఎ. 9వ వార్షికోత్సవాలు

పి.ఎల్.జి.ఎ. వార్షికోత్సవాలను గ్రామ గ్రామాన జరుపుకోవాలని డివిజన్ కమిటీ పిలుపునిస్తూ కరపత్రాలూ, పోస్టర్లు, బ్యానర్ల ద్వారా డివిజన్ వ్యాప్తంగా ప్రచారం చేసింది. కోరాపుట్ జిల్లాలోని బైపరిగూడ బ్లాక్‌లోని గుప్తేశ్వర్ ఎల్.ఒ.ఎస్. ప్రాంతంలో బెండియా–బాకోద్ర గ్రామాల మధ్య సుమారు అయిదు గ్రామాల నుండి 600 మంది ప్రజలు హాజరయి పి.ఎల్.జి.ఎ. జెండా ఆవిష్కరణ జరిపి పి.ఎల్.జి.ఎ.ను పి.ఎల్.ఎ.గా, గెరిల్లా యుద్ధాన్ని మొబైల్ యుద్ధంగా అభివృద్ధి చేద్దామంటూ పిలుపునిస్తూ వక్తలు మాట్లాడారు. ఈ సమావేశం డిసెంబర్ 3న ఉదయం నుండి సాయంత్రం వరకు అత్యంత విప్లవోత్సాహంతో జరుపుకున్నారు.

## వివిధ సమస్యలపై ప్రజలు చేపడుతున్న పోరాటాలు

### సారా, బ్రాంది నిషేద పోరాటం

ఈ ప్రాంత ఆదివాసీ ప్రజలను ఆర్థికంగా కుంగదీస్తున్న సమస్యలలో సారా, బ్రాంది అమ్మకాలు కూడా ఒక ముఖ్య సమస్యనే. ఈ సమస్యపై చర్చించినపుడు వాటి నిషేధం, అమ్మకాలు, తయారీలు నిలిపివేయాలనే ప్రజలు బలంగా కోరుకుంటున్నారు. మొదట ఈ సమస్యను బలమైన మహిళా సంఘాలు వున్న గ్రామాలలో చేపట్టారు. అందులో భాగంగానే దుమ్రిగూడ, సుక్రిగూడ, ఓండోరి, సొరంద, కెబడిహటాల్, సిలిమాల్, మంత్రియం గ్రామాల మహిళా సంఘాలు సారా వ్యతిరేక సంఘంగా ఏర్పడ్డారు. వీరికి వి.ఆర్.సి.ఎస్.లు కూడా మద్దతుగా నిలిచాయి. మొదట ఈ గ్రామాలలో సారా తయారీదారులను కలిసి బందు చేయమని అర్థం చేయించారు. ఆ తర్వాత గ్రామాలలో మీటింగ్‌లు పెట్టి సారా మానుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ప్రచారం చేశారు. దీనితో గ్రామాలలో చర్చ జరిగి బందు చేయాలని సామూహికంగా నిర్ణయించుకొని వారం రోజులలో పూర్తిగా తయారీ, అమ్మకాలు, తాగడాలు నిలిపివేశారు. ఈ పోరాట ప్రభావం ఏరియాలోని అనేక గ్రామాలపై పడింది.

బైపరిగూడ గ్రామ పరిసరాలలో వ్యాపారులు సారా తయారు చేసి రహస్యంగా గ్రామాలకు సప్లయి చేస్తున్నారని తెలుసుకున్న కటపడ పంచాయితిలోని ప్రజలు వెళ్లి ధ్వంసం చేశారు.

కోరాపుట్ జిల్లాలోని లమ్తపుట్ బ్లాక్‌లో ఒనకడిల్లిలో జెన్‌కో పవర్ ప్రాజెక్టు వుంది. అందులో పని చేసే కార్మికులు, కూలీలకున్న తాగడం అనే బలహీనతను సొమ్ము చేసుకోవడానికి మద్యం అమ్మకాల వ్యాపారం జోరుగా సాగిపోతున్నది. ఈ బ్రాంది షాపుల యజమానులే పేకాట క్లబ్బులను కూడా నడిపి వారి వేతనాలలోని చివరి పైసాను సైతం లాగేస్తున్నారు. పెరిగిన ధరలు, నిజవేతనాలు పడిపోవడంకు తోడు ఈ వ్యసనాలు జతకూడి కుటుంబాలకు పూటగడవడం కష్టంగా మారిపోతున్నది. ఈ సమస్యపై విప్లవ సంఘాలు, ప్రజలతో చర్చించి మద్యం, పేకాట క్లబ్ యజమానులకు పిలుపునిస్తూ, తాగేవాళ్లకు విజ్ఞప్తి చేస్తూ పోస్టర్లు వేశాయి. మద్యం నిల్వలు అమ్ముకోవడానికి, నెల రోజుల కాల వ్యవధిని కోరిన యజమానులు ఆ తర్వాత అమ్మకాలను, పేకాటలను నిలిపివేశారు. ఈ విజయం మహిళలను ఎంతో ఉత్తేజపర్చి కుటుంబాలలో ఆందోళనలను తగ్గించింది. ఈ పోరాట ప్రభావం, వీరి అనుభవాలు మీడియాలో కూడా విస్తృతంగా ప్రచారం జరిగాయి.

**"సమాజం మొత్తంగా సోషలిస్టు పరివర్తన చెందే క్రమంలో మాత్రమే స్త్రీ పురుషుల మధ్య నిజమైన సమానత్వాన్ని సాధించగలం"** **- మావో**

## తెతులిగుమ్మ పవర్ ప్రాజెక్టు కార్మికుల పోరాటం

కోరాపుట్ జిల్లా బైపరిగూడ బ్లాక్‌లోని తెతులిగుమ్మ వద్ద శబరి నదిపై నిర్మించిన మీనాక్షి ప్రయివేట్ పవర్ ప్రాజెక్టులో సెక్యూరిటీ గార్డ్సుగా పని చేస్తున్న 27 మంది కార్మికులకు నామమాత్రపు వేతనాలు ఇస్తూ, ఇతర ఎలాంటి వసతులు కల్పించకుండ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యం వైఖరిని నిరసిస్తూ ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదు. 27 మంది కార్మికులు సంఘంగా ఏర్పడి ఈ కింది డిమాండ్‌లతో సమ్మెకు దిగారు.

1. ప్రస్తుతం నెలకు 1500 ఇస్తున్న వేతనాలను 5 వేల రూపాయలకు పెంచాలి.
2. కార్మికులందరికి క్వార్టర్స్ నిర్మించి ఇవ్వాలి.
3. సెలవు దినాల్లోను వేతనం చెల్లించాలి.
4. పని సమయంలో భోజనం, టీ, టిఫిన్ వసతి కల్పించాలి.

ఈ పోరాటంలో భాగంగా స్థానిక ఇంజనీరులు కూడా వేతనాల పెంపుతోపాటు మిగిలిన డిమాండ్‌లను వారికి కూడా వర్తింపచేయాలని కోరుతూ ఉత్పత్తిని స్తంభింప చేస్తు సమ్మెకు దిగారు. వారం రోజుల సమ్మె అనంతరం యాజమాన్యం చర్చలకు వచ్చి సమస్యల పరిష్కారానికి కొంత సమయం కోరుతూ హామీ ఇవ్వడంతో సమ్మెను విరమించారు.

## అవినీతిపై పోరాటం

మల్కన్‌గిరి జిల్లా నక్కమామిడి పంచాయితి సర్పంచ్, ప్రజలకు సంబంధించిన 14 వేల 600 రూపాయలు కాజేయడంతో దళం ప్రజల్లో విచారించి తప్పు ఒప్పించి డబ్బులు వాపసు ఇప్పించింది.

మల్కన్‌గిరి జిల్లా కొయిరిపుట్ బ్లాక్ మడ్కపాదర్దారు పంచాయితిలోని ఒనింగల్ గ్రామంలోని రోడ్డు పనులు చేసిన కాంట్రాక్టర్ గ్రామానికి ఇవ్వవలసిన 30 వేల రూపాయలను ఇవ్వకుండ ప్రజలు అడిగితే తప్పుకు తిరుగుతూ ఎగనామం పెట్టాలని చూసాడు. సంఘం, దళం కాంట్రాక్టరును ప్రజల్లోకి పిలిచి తప్పు ఒప్పించి 30 వేల రూపాయలు ఇప్పించింది.

## ప్రతిఘటనా చర్యలు

కోరాపుట్ జిల్లాలోని నారాయణపట్నంలో ఛసి ములియా ఆదివాసీ సంఘం కార్యకర్తలపై జరిపిన కాల్పులనూ, గ్రామాలపై దాడులను నిరసిస్తూ డిసెంబర్ 28న ఇచ్చిన బంద్ పిలుపులో భాగంగా కోరాపుట్ జిల్లాలోని బైపరిగూడ బ్లాక్ మాటపడ సెల్‌వన్ టవర్‌ను స్థానిక దళం, 50 మంది మిలీషియా కలిసి ధ్వంసం చేశాయి.

2010, జనవరి 24,25,26లలో కరువు, నిర్వాసిత, నిర్బంధం సమస్యలపై ఒడిషా ఆర్థిక దిగ్బంధనంకు పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా జనవరి 21న మల్కనగరి జిల్లాలోని కుడుముల గుమ్మ బ్లాక్ సెంటర్‌లోని ఎయిర్‌టెల్, సెల్‌వన్ టవర్లను స్థానిక దళం, 30 మంది మిలీషియాతో కలిసి దాడి చేసి ధ్వంసం చేశారు.

పై ఆర్థిక దిగ్బంధన కార్యక్రమంలో భాగంగానే జనవరి 21న కోరాపుట్ జిల్లా లమ్తపుట్ బ్లాక్‌లో మాచిఖండ్‌లోని సెల్‌టవర్‌ను ధ్వంసం చేయడం జరిగింది.

బైపరిగూడ బ్లాక్‌లోని కొలియాంటాల్‌లో రిపేర్ చేసిన సెల్ టవర్‌ను ఈ ఆర్థిక దిగ్బంధనం సందర్భంగా రెండవసారి మిలీషియా దాడి చేసి ధ్వంసం చేసింది.

## మాచ్‌ఖండ్‌లో తహసీలు ఆఫీస్ దగ్ధం

2010 జనవరి 21న కోరాపుట్ జిల్లాలోని మాచిఖండ్‌లోని తహసీలు ఆఫీసును ప్రజలతో కల్సి, స్థానిక దళం దగ్ధం చేసింది. నిర్వాసిత, కరువు, నిర్బంధం సమస్యలను నిరసిస్తూ ఈ సంఘటనను చేశారు.

జనవరి 21న మల్కనగిరి జిల్లాలోని కుడుములగుమ్మ బ్లాక్ సెంటర్‌లో బీహారీలు నడుపుతున్న బ్రాండి షాప్‌ను ప్రజల డిమాండ్‌తో దాని అమ్మకాలు నిలిపివేయాలని హెచ్చరిస్తూ మిలీషియాతో కల్సి స్థానిక దళం ధ్వంసం చేసింది.

## శ్రీకాకుళం-కోరాపుట్ డివిజన్

## పాంద్రతల భూస్వాముల ఖతం

రాయగఢ జిల్లా కొల్నార బ్లాక్‌లోని ఒక గ్రామం పాంద్రతల. ఈ గ్రామంలో 130 కుటుంబాలు జీవిస్తున్నాయి. ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఆదివాసేతరులైన లంక రామారావు, ధర్మారావు, ఆదివాసీ అయిన కొండగౌరి అనంతుల కుటుంబాలు వందలాది ఎకరాల భూములు అక్రమంగా కాజేశారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యమై పోరాటాన్ని ప్రారంభించారు.

2001లో భూపోరాటం ప్రారంభమయి 2002 నాటికి పేద ప్రజలు భూములు పంచుకొని సాగు చేసుకున్నారు. రామారావు స్థిర, చర ఆస్తులన్నింటిని స్వాధీనం చేసుకొని అతన్ని గ్రామం నుండి తరిమివేశారు. అప్పటి నుండి రామారావు వెలుపలి నుండే రాజకీయ ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తూ, అతని తొత్తు అయిన అనంత్ చేత (ప్రస్తుత సర్పంచ్) ఆధిపత్యాన్ని నడిపిస్తున్నాడు. ఈ క్రమంలో గ్రామంపైనా, చుట్టుపక్కల గ్రామాలపైన తీవ్రమయిన పోలీసు నిర్బంధం అమలయింది. వందల మంది అరెస్టులు

అయ్యారు. ఉద్యమం కూడా బాగా దెబ్బతిన్నది.

ఈ పరిస్థితిని ఆసరా చేసుకొని లంక ధర్మారావు, అనంత్‌లు పోలీసులతో మిలాకతయి ప్రజలపై పెత్తనం చేస్తున్నారు. దళ సమాచారం అందిస్తున్నారు. మరింత బరితెగించి పోలీసులు ఇచ్చిన కేప్ తుపాకులతో దళాన్ని చంపాలని మాటుగాశారు. దాంతో సర్పంచ్ అనంత్‌ను గెరిల్లా దళం ఖతం చేసింది. అయిదుగురు సంఘ సభ్యులపై ఈ కేసు పెట్టి జైల్లో వేశారు. సంఘ నాయకుల ఇండ్లను కూల్చివేసి, ఉన్న చిరు ఆస్తులను దోచుకున్నారు.

గతంలో పాండ్రతల పోరాటం ప్రారంభం కాగానే కొల్నార్, రామన్నగూడ బ్లాక్‌లలో ఆదివాసీలు విస్తృతంగా కదిలి దాదాపు 450 ఎకరాల భూములు స్వాధీనం చేసుకున్నారు. ఈ పోరాటాన్ని అణచివేయాలని ఆంధ్రా-ఒడిషా భూస్వాములు కుట్ర పన్నారు. అందువలన 2002 డిసెంబరు నుండి పోలీసులు ఈ ఏరియాలో యుద్ధ వాతావరణం సృష్టించారు. గతంలో పారిపోయిన భూస్వాములు తిరిగి వచ్చి ఆధిపత్యం చెలాయించడం మొదలుపెట్టారు. ఈ పరిస్థితిని మార్చి ప్రజల మనోస్థైర్యాన్ని పెంచే లక్ష్యంతో లంక ధర్మారావును, కొండగొర్రి ప్రహ్లాద్, కొండగొర్రి ఆనంత్‌లను గెరిల్లాలు ఖతం చేశారు. మరో ఇద్దరిని కొట్టి వదిలేశారు. ఈ దాడి చేసే క్రమంలో పార్టీ సభ్యుడు ధర్మపురి కూడా ప్రమాదవశాత్తు తూటా తగిలి చనిపోయాడు.

## ఈస్ట్ డివిజన్

### ప్రభుత్వ నూతన దాడికి వ్యతిరేకంగా

అక్టోబర్ నెలలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సి.పి.ఐ.(మావోయిస్టు) శాంతి భద్రతలకు చాలా ప్రమాదకరంగా వుందని మాట్లాడాయి. మావోయిస్టు పార్టీకి ఆయువు పట్టుగా వున్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని మాడ్ ఏరియాలో యుద్ధ హెలికాప్టర్లతో బాంబింగ్ చేయాలని వాయుసేన అధిపతి మాట్లాడాడు. బాంబింగ్ చేయడమే మావోయిస్టు పార్టీని అణచడానికి సరైన పరిష్కారం అని కూడా మాట్లాడాడు.

ఆపరేషన్ గ్రీన్‌హంట్, ఆపరేషన్ గోదావరి, విమాన దాడుల ప్రయత్నానికి వ్యతిరేకంగా మల్కన్‌గిరి జిల్లా కుడములగుమ్మ బ్లాక్ పపరమెట్ట పంచాయితి జంతాపై సంత వద్ద పి.ఎల్.జి.ఎ. మీటింగ్ చేసింది. అన్ని రాష్ట్రాల్లో వున్న ఖనిజ సంపదలు తరలించుకు పోవడానికే ప్రభుత్వాలు, సామ్రాజ్యవాదులు ఈ దాడికి పూనుకుంటున్నాయని జి.మాడుగుల, చిత్రకొండ, ముంచింగ్‌పుట్ మండలాల నుంచి సంతకు వచ్చిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది.

కోరుకొండ, పెదబయలు ఒడిషా పాకెట్లలో మిలీషియా పోస్టర్లు, గోడరాతల ద్వారా దీనికి వ్యతిరేకంగా విస్తృతంగా ప్రచారం చేసింది.

### గ్రీన్‌హంట్‌కు వ్యతిరేకంగా రెండు రోజుల బంద్

ఆపరేషన్ గ్రీన్‌హంట్‌కు వ్యతిరేకంగా పార్టీ ఇచ్చిన నవంబర్ 4,5 తేదీల బంద్‌ను విజయవంతం చేయడానికి నుర్మతి, జి.మాడుగుల, కొక్కిరపల్లి వద్ద రోడ్డు తవ్వేశారు. సుట్టుమెట్ట దగ్గర చెట్లు నరికి డమ్మి మైన్ పాతారు. లోతుగెడ్డ వద్ద చిత్రకొండ సీలేరు మధ్యలో చెట్లు నరికారు. చిత్రకొండ డాల్‌కాయ్‌లో వున్న ఎస్.ఆర్. కంపెనీ ఆఫీసులోని సమాన్లు ధ్వంసం చేసి, కొన్ని స్వాధీనం చేసుకున్నారు.

బంద్‌కు పది రోజుల ముందు నుండే విస్తృతంగా పోస్టర్లు, సభల ద్వారా ప్రచారం జరిగింది. పెదబయలు ఏరియాలో బంద్‌కు ముందే ముంచింగ్‌పుట్ వైపునుంచి నూట పదిమంది, జి.మాడుగుల నుంచి అయిదు వాహనాల నిండా పోలీసు బృందాలు వచ్చి కూంబింగ్‌లు చేపట్టాయి. అయినా మిలీషియా భయపడక పెద్ద ఎత్తున కదిలి బంద్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసింది.

### బియ్యం డిపో కోసం ధర్నా

విశాఖ జిల్లా పెదబయలు, ముంచింగ్‌పుట్ మండలాల్లోని సాకిరేవు, బూసిపుట్ పంచాయితీ ప్రజలు బియ్యం డిపోలను డిమాండ్ చేస్తూ ధర్నాచేసి సభ నిర్వహించారు. ఈ సభ 2009, సెప్టెంబర్ 30న జరిగింది. ప్రజలు 600 పైగానే హాజరయ్యారు. స్థానిక సర్పంచ్‌లు, ఎం.పి.టి.సి.లు, జడ్.పి.టి.సి.ల ముందే ప్రజలు మీటింగ్ చేశారు. జాంగూడ, గిన్నెలకోట పంచాయితి ప్రజలకు సాకిరేవులో బియ్యం ఇచ్చేలాగ, భూషిపుట్ పంచాయితీ ప్రజలకు బూసిపుట్‌లో ఇచ్చేలాగా చేస్తామని 'ప్రజా ప్రతినిధులు' ఒప్పుకున్నారు.

### అపరాల గిట్టుబాటు ధరల పోరాటం

విశాఖ జిల్లా ప్రజలు గొచ్చ కందులు, బీన్స్ న్యాయమైన ధరలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇవే కాకుండా మిగతా పంటలనూ, అటవీ ఉత్పత్తులను కూడా న్యాయమైన ధరలకు కొనుగోలు చేయాలని డిమాందు చేశారు. మద్దిగరువు, జి.మాడుగుల, గోమంగి, పెదబయలు, బూసిపుట్, జంతాపై, కోరుకొండ సంతలల్లో షాపుకార్లు తక్కువ ధరలకు కొనుగోలు చేస్తుంటే కాటాలు లాక్కున్నారు. కొనుగోలు బందు పెట్టించారు.

రెండు మూడు వారాలపాటు జరిగిన సంతల్లో ఏ షావుకార్ని కూడా కొననివ్వలేదు. మద్దిగరువు సంత ప్రజలకు, షావుకార్లకు మధ్య రేట్లకు సంబంధించి చర్చలు నడిచాయి. ఒక పిప్పళ్లు మాత్రమే

*(మిగతాది 46వ పేజీలో...)*

# పార్టీలో పితృస్వామిక కార్మికవర్గ సంస్కృ

నేడు మన పార్టీలో కొనసాగుతున్న కార్మికవర్గేతర ధోరణులలో పితృస్వామిక ధోరణి కూడా ఒకటి. పితృస్వామిక ధోరణి, ఇతర కార్మికవర్గేతర ధోరణులయిన స్వీయాత్మకవాదం, స్పాంటేనిటీ, వుదారవాదం, ఒంటెత్తుపోకడ, పెత్తందారీతనం తదితర చెడుధోరణులకంటే చారిత్రకంగా భిన్నమైన నేపథ్యం కలిగినదేగాకుండా భిన్న రూపాలలో అభివ్యక్తీకరింపబడేది. పితృస్వామిక భావజాలం సారాంశంలో దోపిడీవర్గ భావజాలమే. పితృస్వామిక సమస్య మౌలికంగా వర్గ సమస్య అయినప్పటికీ, స్వభావరీత్యా పరిధిలో అంతకంటే విస్తృతమైనది.

ఇతర కార్మికవర్గేతర ధోరణుల వలనే పితృస్వామిక ధోరణి కూడా విప్లవ వ్యతిరేకమైనది. విప్లవ పురోగమనానికి అడ్డు నిలిచి, విప్లవ లక్ష్యసాధనకు నష్టం కలిగించేదే. ఈ చెడు ధోరణి పార్టీలోనే గాకుండా విప్లవోద్యమంలోని వివిధ రంగాలలో మహిళల చొరవని, వారి క్రియాశీల పాత్రని దెబ్బతీస్తున్నది. తద్వారా విప్లవానికి నష్టం కలిగిస్తున్నది. పితృస్వామిక ధోరణితోపాటు పైన పేర్కొన్న ఇతర చెడు ధోరణులన్నీ పరస్పర సంబంధం కలిగి, పరస్పరం ప్రకోపింపజేసుకుంటూ తరతమ తేడాలతో విప్లవోద్యమానికి నష్టం కలిగించేవే.

ఈ అన్యవర్గ ధోరణులన్నీ మన పార్టీని బోల్షివీకరించటంలోనూ, ప్రజా గెరిల్లా సైన్యాన్ని నిర్మించి బలోపేతం చేయడంలోనూ, ప్రజా పునాదిని బలోపేతం చేసుకుని విప్లవోద్యమంలో ప్రజల క్రియాశీల పాత్రని పెంపొందించడంలోనూ, శత్రువు కొనసాగించిన బహుముఖ అణచివేత క్యాంపెయిన్లను సకాలంలో సరైన ఎత్తుగడలు రూపొందించుకుని తిప్పికొట్టడంలోనూ, విప్లవోద్యమం బలహీనంగా వున్న రాష్ట్రాలలో ఆ ఉద్యమాలను అభివృద్ధి చేయడంలోనూ, దేశంలో మరింత త్వర త్వరగా విప్లవోద్యమాన్ని విస్తరింపజేయడంలోనూ, ఎలాగైతే తరతమ తేడాలతో చెడు ప్రభావం కలిగించాయో, అలాగే ఆ మేరకు పార్టీలో, విప్లవోద్యమంలో పని చేస్తున్న మహిళల చొరవపై, క్రియాశీల పాత్రపై చెడు ప్రభావం చూపాయి.

ఈ చెడు ధోరణి పితృస్వామిక వైఖరుల రూపంలో వ్యక్తీకరింపబడుతున్నది. పార్టీలో మహిళల్ని చులకనగా చూసే పితృస్వామిక వైఖరుల వల్ల పార్టీలోనూ, విప్లవోద్యమంలోని వివిధ రంగాలలో పని చేస్తున్న మహిళా కామ్రేడ్స్ ఎదుగుదలకు నష్టం కలుగుతున్నది. పితృస్వామిక వైఖరుల వల్ల పెళ్లి, లైంగిక సంబంధాల విషయాల్లో అనేక తప్పులు జరిగి కార్మికవర్గేతర సంస్కృతి పెంపొందడానికి దారి తీస్తున్నది; భార్యాభర్తల సంబంధాలలో అనేక సమస్యలు తలెత్తుతూ మహిళల మానసిక శారీరక వికాసం దెబ్బతింటున్నది; స్త్రీ పురుష కామ్రేడ్స్ మధ్యలో ప్రజాస్వామిక పునాదిపై ఆధారపడిన కామ్రేడ్లీ సంబంధాలు నెలకొల్పడానికి ఇబ్బంది కలుగుతున్నది. పార్టీలోనూ సైనిక రంగంలోనూ, ప్రజా సంఘాలలోనూ పితృస్వామిక వైఖరుల అభివ్యక్తీకరణ రూపాలను నిర్దిష్టంగా అధ్యయనం చేసి సరిదిద్దుకోవడానికి ఆటంకం ఏర్పడుతుంది. మన పార్టీలో పితృస్వామిక వైఖరుల వల్ల జరుగుతున్న తప్పులు కొంతవరకు ప్రజలలో గందరగోళం రేపి విప్లవానికి నష్టం కలిగించడానికి శత్రువుకు అవకాశం కల్పిస్తున్నాయి. ఇవన్నీ ఆమేరకు ప్రజలలో పార్టీ పట్ల చెడు ప్రభావం కలుగజేస్తున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే, మన పార్టీలో కొనసాగుతున్న పితృస్వామిక వైఖరుల వల్ల, పార్టీలో చేరిన మహిళా కామ్రేడ్స్ పార్టీలో మరింతగా క్రియాశీల భాగస్వాములు కావడంలో ఆటంకం కలుగుతున్నది.

నేడు మన పార్టీలో కొనసాగుతున్న పితృస్వామిక వైఖరులను సరిదిద్దుకోవడానికి భారత కమ్యూనిస్టు ఉద్యమంలోనూ, అందులో భాగంగా మన పార్టీ నాయకత్వం కింద కొనసాగిన విప్లవోద్యమంలోనూ పితృస్వామిక సమస్యపట్ల తీసుకున్న వివిధ వైఖరులను చారిత్రకంగా చూడడం కూడా అవసరం. 1925 నుండి నేటి వరకు తెలంగాణా సాయుధ రైతాంగ విప్లవ పోరాట కాలంలో తప్ప, సి.పి.ఐ., సి.పి.ఐ.(ఎం)ల నాయకత్వం కింద నడచిన పితృస్వామిక భావజాల వ్యతిరేక పోరాటాలన్నీ రాజ్యాధికార స్వాధీన లక్ష్యం లేనివీ, పెటీబూర్జువా సంస్కరణ వాదానికీ, ఆర్థికవాదానికీ, బూర్జువా పార్లమెంటరిజానికీ పరిమితమైనవే. కార్మికవర్గ

# భావాలను సరిదిద్దుదాం! తిని పెంపొందిద్దాం!!

నాయకత్వంలో రాజకీయాధికార స్వాధీన లక్ష్యంతో కొనసాగే వర్గపోరాటంతో అనుసంధానించబడకుండా కొనసాగే పితృస్వామిక వ్యతిరేక పోరాటం పితృస్వామిక పీడనా రూపాలలో మార్పు తెస్తుందే తప్ప, ఆ పీడనను నాశనం చేయజాలదనీ, ఆ పోరాటాలు నడిపిన పార్టీలు ఆచరణలో పితృస్వామిక భావాజాలం నుండి బయటపడజాలవనీ మన దేశంలో రివిజనిస్టు, నయా రివిజనిస్టు పార్టీలు అడుగడుగునా రుజువుచేస్తూ వచ్చాయి.

మన పార్టీ 1969లో పునర్నిర్మించబడి తక్షణ దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్ణయించుకోవడంలోనూ, విప్లవ పరిపూర్తికి దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాని చేపట్టడంలోనూ సరిగానే వ్యవహరించింది. కానీ, విప్లవంలో ప్రధాన పోరాట నిర్మాణ రూపాలను (సైన్యం, యుద్ధం) మాత్రమే చేపట్టి, ప్రజలను విప్లవ యుద్ధానికి సమీకరించడానికి సైనికేతర పోరాట నిర్మాణ రూపాలను తిరస్కరించి దుందుడుకువాద ఒంటెత్తు పోకడలకు కొట్టుకుపోయింది. ప్రజలు ప్రేక్షక పాత్ర వహించే పరిస్థితి ఏర్పడింది. ఇందులో భాగంగానే ఆనాడు మహిళలు సైనిక రంగంలో కొంత వరకు సమీకరించబడినారే తప్ప పితృస్వామికానికి వ్యతిరేకంగా కదిలించడం జరగలేదు. ఆనాడు ఈ విషయంలో మన పార్టీ కృషి శూన్యం. అన్ని సమస్యల పరిష్కారం విప్లవ విజయంతోనే ముడిపెట్టి చూసినట్టే, పితృస్వామ్య సమస్యను కూడా యాంత్రిక దృక్పథంతో చూశాం. ఈ సమస్య పట్ల ఆనాడు మన పార్టీది ఒంటెత్తు పోకడ.

1974లోనే మన పార్టీ దుందుడుకువాద ఒంటెత్తు పోకడల నుండి బయటపడి విప్లవకర ప్రజాపంథాను అనుసరించాలని నిర్ణయించుకుంది. 1978–80 మధ్య కాలంలో ప్రజాపంథాలో ఆంధ్రలోని కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, చిత్తూర్, అనంతపూర్ జిల్లాలలో రైతాంగ పోరాటాలను నడపడం వల్ల చాలా గొప్ప విజయాలు సాధించాం. ఈ భూస్వామ్య వ్యతిరేక ప్రజా ప్రభంజనంలో మహిళలు చాలా విస్తృతంగా సమరశీలంగా కదిలినప్పటికీ మహిళా సంఘాలు నిర్మించడంగానీ, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా నిర్దిష్ట కార్యక్రమాన్ని రూపొందించుకోవడంగానీ, పార్టీని తగిన విధంగా ఎడ్యుకేట్ చేసుకోవడం గానీ జరగలేదు. ఆనాటికి మనం రాజకీయంగా సెక్టేరియన్ పంథా నుండి బయటపడినప్పటికీ మనం ఆచరణలో పితృస్వామికం విషయంలో యాంత్రిక దృక్పథం నుండి పూర్తిగా తెగతెంపులు చేసుకోలేదు.

1982 నుండి మనం ఆచరణ నుండి నేర్చుకుంటూ, సైద్ధాంతికంగా మన అవగాహనను పెంపొందించుకుంటూ మహిళా సంఘాలను నిర్మించుకోవడం, పితృస్వామికానికి వ్యతిరేకంగా నిర్దిష్ట కార్యక్రమాన్ని తీసుకోవడం, వర్గ పోరాటంతో పితృస్వామిక వ్యతిరేక పోరాటాన్ని సమన్వయించడం, పార్టీని ఎడ్యుకేట్ చేయడం జరిగింది. 1987 నాటికి దండకారణ్యంలోనూ, 1990 నుండి వివిధ రాష్ట్రాలలోనూ ఈ రంగంలో మనం మంచి అభివృద్ధిని సాధించాం. అయినప్పటికీ, 1995లో మనం 'మహిళా సమస్య పట్ల మన దృక్పథం' డాక్యుమెంటును రూపొందించుకునే వరకు ఈ రంగంలో సైద్ధాంతికంగా మన కృషి స్పాంటేనియస్‌గానే కొనసాగింది.

గత దశాబ్దకాలంలో, పార్టీలో, విప్లవోద్యమంలో తలెత్తిన పితృస్వామిక ధోరణులను సరిదిద్దడానికి దండకారణ్యం, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాలలో పార్టీ కమిటీలు సర్క్యులర్లను కూడా విడుదల చేసినాయి. పార్టీలో ప్రత్యేకంగా మహిళల్లో కొంతవరకు ఎడ్యుకేషన్ పెరిగింది. వీటన్నింటి ద్వారా పార్టీ అవగాహన కొంతవరకు పెంపొందింది. ఈనాడు పి.జి.ఎ.లోని ప్రధాన సెకండరీ బలగాలలో 25 శాతం మంది, పార్టీ ప్రొఫెషనల్స్‌లో 16 శాతం మహిళా కామ్రేడ్స్ పని చేస్తున్నారు. మన పార్టీ నాయకత్వం కింద నూతన ప్రజాస్వామిక విప్లవంలో మహిళల క్రియాశీలక పాత్ర సాపేక్షికంగా పెరిగింది.

మన పార్టీలో అన్యవర్గ ధోరణులు తలెత్తి పార్టీకి, విప్లవోద్యమానికి నష్టం కలిగించడానికి మూడు మూల కారణాలని రెక్టిఫికేషన్ క్యాంపెయిన్ డాక్యుమెంట్–1లో చెప్పుకున్నాము. అవి మన పార్టీలోని వర్గ పొందిక, మన పార్టీపై దోపిడీ పాలకవర్గాల భావజాలం, సంస్కృతి కలిగిస్తున్న ప్రభావం, పార్టీ శ్రేణులను సైద్ధాంతికంగా, రాజకీయంగా తగినంత ఎడ్యుకేట్ చేయడంలో

కొనసాగుతున్న వైఫల్యత. మన పార్టీలో పితృస్వామిక వైఖరులు కొనసాగుతూ నష్టం కలిగించడానికి ఈ మూడు మూల కారణాలతోపాటు మరో మూల కారణాన్ని కూడా చెప్పుకోవాలి. అది యావత్తు పార్టీలో ఈ వైఖరులకు వ్యతిరేకంగా తగిన పోరాటం జరిగి వుండకపోవడంతో పాటు ఇంకా మహిళా ఉద్యమం తగినంత ఎదగకపోవడం.

నేడు మన పార్టీలో ఇతర చెడు ధోరణులతోపాటు పితృస్వామిక వైఖరులున్నాయనీ, ఇతర ధోరణులతోపాటు పితృస్వామిక వైఖరులను కూడా సరిదిద్దుకోవడానికి యావత్తు పార్టీలో దిద్దుబాటు ఉద్యమం జరపాలనీ గత మార్చిలో జరిగిన మన పార్టీ 9వ (2వ) కాంగ్రెసు నిర్ణయించింది.

మన పార్టీలో పితృస్వామిక వైఖరులు అన్ని రాష్ట్రాలలోనూ, ప్రాంతాలలోనూ ఒకే రూపంలో ఒకే తీవ్రతలో లేవు. మన పార్టీ మారుమూల గ్రామీణ ప్రాంతాలు మొదలుకొని మహా నగరాల వరకు పని చేస్తున్నది. ఈ ప్రాంతాల నిర్దిష్ట పరిస్థితులు ఉద్యమ స్థాయి, పార్టీ బలం తదితర అనేక విషయాలలో చాలా తేడాలున్నాయి. మన పార్టీలోని చాలా మంది కామ్రేడ్స్‌కు తగిన ఎడ్యుకేషన్ లేదు. పార్టీ సెల్స్‌లో, కమిటీలలో ఈ సమస్యపై విమర్శ-స్వయం విమర్శలు లోతుగా నిర్వహించడంలేదు. అధ్యయనం లోపం తీవ్రంగా వుంది. ఈ కారణాలన్నింటి వల్ల చాలా మంది కామ్రేడ్స్ వివిధ సమస్యలపై సమాజం నుండి వెంట తెచ్చుకున్న పితృస్వామిక వైఖరిని తీసుకుంటున్నారు. కొంత మంది మాత్రం పితృస్వామిక దృక్పథంతోనే తప్పులు చేస్తున్నారు. మనం పితృస్వామిక ధోరణికి వ్యతిరేకంగా పోరాడేటప్పుడు ఈ విషయాలను గమనంలో వుంచుకోవాలి. దిద్దుబాటు ఉద్యమంలో ఈ ధోరణికి ఇతర ధోరణులకు మధ్య గల తేడాలను దృష్టిలో పెట్టుకోవలసి వుంటుంది.

మన పార్టీ సైద్ధాంతికంగా మార్క్సిజం-లెనినిజం-మావోయిజంను మార్గదర్శక సిద్ధాంతంగా ఆమోదించి కార్మికవర్గ నిర్మాణంగానే వున్నప్పటికీ, పైన పేర్కొన్న మూల కారణాలవల్ల పితృస్వామిక భావజాలం లోతైన చారిత్రక మూలాలు కలిగి, చాలా విస్తృతంగా మన సమాజంపై పరుచుకుని వుండి నిరంతరం పార్టీని ప్రభావితం చేస్తున్నది. అందువల్ల మనం సైద్ధాంతిక, రాజకీయ రంగాలలో కార్మికవర్గేతర భావాజాలానికి వ్యతిరేకంగా జరిపే పోరాటంలో ఒక భాగంగా పితృస్వామిక భావజాలానికి వ్యతిరేకంగా పోరాడి, కార్మికవర్గ భావాజాలాన్ని పెంపొందించుకోవాలి.

పితృస్వామిక వైఖరులు ఏ రూపంలో, ఏ తీవ్రతలో వ్యక్తీకరించబడినా, అవి ఆ మేరకు మహిళా కామ్రేడ్స్ చొరవనీ, పాత్రనీ, వారి అభివృద్ధినీ ఆ మేరకు అడ్డుకుని, ప్రజా యుద్ధానికి నష్టం కలిగిస్తాయి. ఈ చెడు వైఖరులను మనం త్వరగా తొలగించుకోవడానికి అవి వ్యక్తీకరించబడుతున్న రూపాలను, అందుకు గల కారణాలను, వాటిని తొలగించుకునే పద్ధతుల గురించి తప్పక పరిశీలించవలసి వుంటుంది.

పితృస్వామిక వైఖరులు మన పార్టీలో ఈ కింది రూపాలలో వ్యక్తీకరింపబడుతున్నాయి.

## 1. మహిళా కామ్రేడ్స్‌ను చులకనగా చూడడం

మన పార్టీలో మహిళా కామ్రేడ్స్‌ను అనేక రూపాలలో చులకనగా చూడడమనేది సర్వసాధారణ విషయంగా కనిపిస్తున్నది. చాలా మంది మహిళలు శారీరకంగా, మానసికంగా, అనుభవం రీత్యా పురుషులకంటే తక్కువ అనే అభిప్రాయం చాలా మంది పురుష కామ్రేడ్స్‌లో వుంది. చాలా సందర్భాలలో మహిళా కామ్రేడ్స్ అభిప్రాయాలు తీసుకోవడం గానీ, వారి అభిప్రాయాలకు తగిన ప్రాధాన్యతను ఇవ్వడం గానీ జరగడంలేదు. ఈ చులకన భావన వల్ల చాలా మంది బాధ్యతల్లో వున్న పురుష కామ్రేడ్స్ తమ కింద వున్న మహిళా కామ్రేడ్స్‌కు బాధ్యతలు ఇవ్వడానికి వెనకాముందాడడం, బాధ్యతలు ఇచ్చిన తర్వాత కూడా ఎలా చేస్తారోనని అనుమానంగా చూడడం, బాధ్యతల్లో చీటికి మాటికి జోక్యం చేసుకోవడం, వారిని కిందిస్థాయి సభ్యులుగా చూడడం జరుగుతున్నది. మహిళలు బరువులు మోయలేరనీ పురుషులతో సమానంగా నడవలేరనీ, శారీరకమైన పనులు చేయలేరనే భావన పురుష కామ్రేడ్స్‌లో బలంగా వుంది. నదులు దాటేటప్పుడు మహిళా కామ్రేడ్స్‌ను చులకనగా చూస్తూ మహిళలకు ఈత రాదనీ, వేగంగా ప్రవహించే నదులను దాటలేరనీ, దాటడానికి భయపడతారనీ కొంత మంది పురుష కామ్రేడ్స్ వ్యంగ్యంగా కామెంట్స్ చేస్తుంటారు. కానీ, ఈ కామ్రేడ్స్ ఈ పరిస్థితిని అధిగమించడానికి ఏం చేయాలనే విషయం గురించి ఆలోచించరు. పురుషాధిక్యత భావన గల కామ్రేడ్స్ మహిళా కామ్రేడ్స్‌ను చులకనగా చూడడం అనేది చాలా సహజమైందన్నట్లుగా వుంటుంది. పురుషాధిక్యత భావం వల్లనే పురుష కామ్రేడ్స్ మహిళా కామ్రేడ్స్‌ను చిన్న చూపు చూస్తున్నారు. ఈ ధోరణి మన పార్టీలో మహిళల అభివృద్ధిని చాలా ఎక్కువగా ఆటంకపరుస్తున్నది. ఈ చులకన భావన ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ, భావన, మాట, చూపు, నిర్ణయం, విమర్శ తదితర రూపాలలో వ్యక్తమవుతూనే వుంటుంది.

మహిళలు మిలిటరీ రంగంలో పురుషులతోపాటు రాణించలేరనే ఒక తప్పుడు భావన పార్టీలో నేటికీ బలంగానే కొనసాగుతున్నది.

స్త్రీల శక్తి పట్ల, శారీరక ధర్మాల పట్ల సమాజంలో నెలకొని వున్న అశాస్త్రీయ భావాలకు తోడు, వారి వెనుకబాటు తనానికి చారిత్రక కారణాలపట్ల కొనసాగుతున్న అవగాహనా రాహిత్యం ఫలితంగా ఈ ధోరణి తలెత్తుతున్నది. పార్టీ చైతన్య పూర్వకంగా కృషి చేసి మహిళలను ఈ రంగంలో ముందుకు తీసుకు రాగలిగితే, ఈ తప్పుడు అభిప్రాయాలను తొలగించడం సాధ్యమే. ఈ తప్పుడు భావాలు స్త్రీలలో న్యూనతా భావనలను మరింతగా పెంచి వారి చొరవను సృజనాత్మకతని వ్యక్తిత్వాన్ని హరించివేస్తున్నాయి.

మన పార్టీలో సైతం కొద్ది మంది కామ్రేడ్స్‌కు మహిళలు బలహీనులనే అభిప్రాయం వుంది. వీరు ఏదో మేరకు మహిళలను అబలలుగా నిస్సహాయులుగా భావిస్తూ వారికి అవసరంలేని సందర్భాలలో కూడా తోడ్పాటునందించడం, జాగ్రత్తలను గురించి అదే పనిగా హెచ్చరించడం, అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ఇది కూడా కొందరు పురుష కామ్రేడ్స్‌లో గల పురుషాధిక్యతా భావనా ఫలితమే. ఇది కూడా మహిళా కామ్రేడ్స్ వ్యక్తిత్వాన్ని చొరవను ఏదోమేరకు దెబ్బతీస్తున్నది.

## 2. పెళ్ళి విషయంలో పితృస్వామ్యం

పెళ్ళి విషయంలో ఫ్యూడల్ పెట్టుబడిదారీ సంస్కృతుల ప్రభావం మూలంగా మన పార్టీలో కొన్ని తప్పులు జరుగుతున్నాయి. కొంత మంది పురుష కామ్రేడ్స్ మహిళా కామ్రేడ్స్ అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకోకుండానే పెళ్ళి చేసుకొమ్మని ఒత్తిడి చేయడం జరుగుతున్నది. ఒకే మహిళా కామ్రేడ్‌ను ఒకే దఫా ఇద్దరు, ముగ్గురు పురుష కామ్రేడ్స్ తమనే పెళ్ళి చేసుకోమని ఒత్తిడి చేస్తున్నారు. పెళ్ళి గురించి పార్టీ రూపొందించుకున్న నియమాలను ఇలాంటి కామ్రేడ్స్ ఏమాత్రం పట్టించుకోవడంలేదు. వీరికి వయస్సు, అందం విషయాలలో పూర్తిగా తప్పుడు అభిప్రాయాలు వున్నాయి. పెళ్ళికి స్వేచ్ఛాయుత పద్ధతిలో ఎంపిక జరగాలనే దానిపట్ల, పెళ్ళికి స్త్రీ పురుషుల మధ్య పరస్పర అవగాహన, ప్రేమ, విశ్వాసాలు వుండాలనే దాని పట్ల వీరికి ఏ మాత్రం నమ్మకం లేదు. ఈ తప్పు సాధారణంగా పురుష కామ్రేడ్స్ నుండే జరుగుతోంది. ఇది మహిళా కామ్రేడ్స్‌ను వేధించడమే అవుతుంది. ఇది పార్టీలో మహిళా కామ్రేడ్స్ స్వేచ్ఛను హరించి వేయడంతోపాటు వారి ఉత్సాహాన్ని, చొరవని నీరుగార్చి మానసిక వికాసాన్ని అరికడుతుంది.

మన పార్టీలో సైతం వివాహేతర సంబంధాలు కొంత ఎక్కువ సంఖ్యలోనే వుంటున్నాయి. బూర్జువా ఫ్రీ సెక్సు థీరీ (బూర్జువా లైంగిక స్వేచ్ఛా సిద్ధాంతం) ప్రభావం కూడా కొంత మంది కామ్రేడ్స్‌లో కానవస్తున్నది. సంబంధిత కామ్రేడ్స్‌ను వేధించినందుకు, వివాహ విషయంలో రూపొందించుకున్న నియమాల ఉల్లంఘనకు, పార్టీలో కమ్యూనిస్టు విలువలకు నష్టం కలిగించినందుకు క్రమశిక్షణా చర్యలకు గురయిన కామ్రేడ్స్ ఎంతో మంది వున్నారు. ఇలాంటి విమర్శలను ఎదుర్కొన్న లేదా క్రమశిక్షణా చర్యలకు గురయిన కొందరు కామ్రేడ్స్ పార్టీని వదిలి వెళ్ళిపోయారు. ఈ విషయంలో పదే పదే తప్పులు చేసిన కొందరు స్త్రీ పురుష కామ్రేడ్స్‌ను పార్టీ నుండి తొలగించడం కూడా జరిగింది. వీరిలో చోటు చేసుకున్న రాజకీయ బలహీనతలకూ, నైతిక పతనానికీ విడదీయరాని సంబంధం వుంది. పెళ్ళి, లైంగిక సంబంధాలపట్ల ఫ్యూడల్, బూర్జువా అవగాహన కలిగి వుండడం, కమ్యూనిస్టు విలువల పట్ల అవగాహనా రాహిత్యం, రాజకీయ దిగజారుడు తనం చోటు చేసుకుని వుండడం అనేది ఈ తప్పులు జరగడానికి ముఖ్యమైన కారణాలుగా చెప్పుకోవచ్చు. ఈ తప్పులు ప్రధానంగా పురుష కామ్రేడ్స్ నుండి జరుగుతున్నాయి. ఈ తప్పులు పార్టీలో విప్లవ వ్యతిరేక సంస్కృతిని పెంపొందిస్తున్నాయి. పురుష కామ్రేడ్స్‌తో చొరవగా, స్నేహంగా వుండే మహిళా కామ్రేడ్స్‌ను (భార్యలను, ఇతర మహిళా కామ్రేడ్స్‌ను) అనుమానించడమనేది మన పార్టీలో మరొక పితృస్వామిక జబ్బుగా వుంది. ఇది భార్యా భర్తల మధ్య సంబంధాలను పాడు చేయడంతోపాటు మహిళల్ని మానసికంగా కృంగదీసి వారి చొరవని దెబ్బతీస్తుంది. ఇది పార్టీలో స్త్రీ పురుషుల మధ్య కామ్రేడ్లీ సంబంధాలను కలుషితం చేస్తుంది. మొత్తం పార్టీలో పెళ్ళిళ్ళకై తప్పుడు పద్ధతులు అనుసరించేవారి సంఖ్య పరిమితమే అయినా ఎక్కువ నష్టమే జరుగుతున్నది. మహిళల్ని భోగ్య వస్తువుగా, సెక్స్ సింబల్‌గా చూసే పెట్టుబడిదారీ భావజాలం, సంస్కృతులే ఈ జబ్బుకు ప్రధాన కారణం.

ఇదే విధంగా తమ భర్తలను, పురుష కామ్రేడ్స్‌ను అనుమానించే మహిళా కామ్రేడ్స్ కూడా వున్నారు. ఇది కూడా పై విధంగానే పార్టీలో చెడు ప్రభావాన్ని కలిగిస్తుంది. ఈ రెండింటిలో భార్యలను అనుమానించే జబ్బే ప్రధానమైనది.

## 3. దాంపత్య జీవితంలో పితృస్వామ్యం

ఇది వివిధ రూపాల్లో ప్రతిఫలిస్తున్నది. భార్యనే కదా అనే దానితో భర్త సరిగా పట్టించుకోకపోవడం లేదా అతిగా పట్టించుకోవడం, భార్యలు తమకు ఎక్కువ సేవలు చేయాలి అని కోరుకోవడం, కొందరు భార్యలు చొరవగా తమకు సేవలు చేసినా నివారించకపోవడం, భార్యల తప్పులను ఎత్తి చూపకపోవడం లేదా కప్పిపుచ్చడం, భార్యా భర్తల మధ్య ఉన్నత విలువలతో కూడిన సంబంధాలు లోపించడం తదితర రూపాలలో ఈ చెడు ధోరణి కనబడుతున్నది. చాలా వరకు భర్తలలో గల ఫ్యూడల్ తరహా పితృస్వామిక, పెటీ బూర్జువా విలువలు ఇందుకు

కారణాలుగా వుంటాయి. ఇవి ప్రధానంగా భార్యల వ్యక్తిత్వాన్ని, చొరవని దెబ్బతీసి భార్యల అభివృద్ధిని ఏదో ఒకమేరకు కుంటుపరుస్తున్నాయి. ఇదే విధంగా కొందరు భార్యలు తమ భర్తల పట్ల ప్రవర్తిస్తున్నారు. వీటి ఫలితం కూడా పైన పేర్కొన్నదే. అయితే పురుష కామ్రేడ్స్‌దే ప్రధాన బాధ్యత అవుతుంది.

భార్యలను కొట్టడం అనేది చాలా అరుదుగానైనా జరుగుతున్నది. భార్యలను తిట్టడం అనేది కొంత తక్కువే అయినా కొనసాగుతున్నది. వివిధ రూపాలలో భార్యలను వేధించడం (అవమానించడం, కదలికల్ని, వేష-భాషల్ని నియంత్రించడం, మాట్లాడకపోవడం, బెదిరించడం, అలగడం తదితర రూపాలలో) అనేది కొంత ఎక్కువగానే వుంది. ఫ్యూడల్ పెత్తందారీ అవగాహనే ఇందుకు ప్రధాన కారణం. వేధింపులు, ఇతర స్త్రీ పురుషుల మధ్య కూడా వున్నాయనే చెప్పుకోవచ్చు. వివిధ రూపాలలో ఇవి పార్టీకి కలిగిస్తున్న నష్టాన్ని తక్కువగా అంచనా వేయకూడదు. కొందరు భార్యలు కూడా తమ భర్తల్ని తిట్టడం, వేధించడమనేది కూడా జరుగుతున్నది. ఇది కూడా సరిదిద్దుకోవాల్సిన బలహీనతే.

విప్లవంలో, అదీ తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కుంటున్న పరిస్థితులలో పిల్లల్ని కని పెంచి పోషించడం వృత్తి విప్లవకారుల జంటలకు చాలా కష్టం. మన పార్టీలోనే అత్యధిక జంటలు పిల్లల్ని స్వచ్ఛందంగా కనడాన్ని విప్లవం కోసం త్యాగం చేస్తున్నాయి. పార్టీ కూడా దీనినే ప్రోత్సహిస్తున్నది. అయినా అక్కడక్కడ కొన్ని జంటలలో పురుష కామ్రేడ్స్ వివిధ కారణాలవల్ల తగిన జాగ్రత్తలు పాటించకపోవడం, శాశ్వత నివారణా చర్యలు తీసుకోకపోవడం వల్ల లేదా అశ్రద్ధ చేయడం వల్ల (చాలా అరుదుగానే అయినా, లేదా ఈ చర్యలు ఫెయిల్ అయినపుడు కూడా) ఈ జంటల్లోని మహిళా కామ్రేడ్స్ పలుమార్లు అబార్షన్స్ చేయించుకుని తీవ్ర అనారోగ్యం పాలై మానసిక ఇబ్బందులకు గురికావడం జరుగుతున్నది. కుటుంబ నియంత్రణా చర్యల గురించిన అశాస్త్రీయమైన అవగాహన, నియంత్రణ చర్యలు అందుబాటులో లేకపోవడం, బాధ్యతారాహిత్యం వల్ల చాలా వరకు ఈ సమస్య తలెత్తుతున్నది. కానీ ప్రత్యక్షంగా నష్టం మాత్రం స్త్రీలకే జరుగుతున్నది. దీనిని ఒక రూపంలో కొనసాగుతున్న పితృస్వామ్యంగానే చూడాలి.

## 4. వివక్షత రూపంలో పితృస్వామ్యం

తగిన వ్యక్తిత్వం, చొరవ కలిగిన మహిళా కామ్రేడ్స్ పురుష కామ్రేడ్స్‌ను, ప్రత్యేకంగా బాధ్యులైన వారిని ప్రశ్నించినపుడు, విమర్శించినపుడు, స్వతంత్ర భావాలను ప్రకటించినపుడు, బాధ్యులిచ్చిన గైడెన్స్‌లో లోపాల్ని ఎత్తిచూపినపుడు, వారి సమాధానాలతో సంతృప్తి పడనపుడు, ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు ముందుకు తెచ్చినపుడు, కమిటీ సమాశాలలో క్లాసులలో సమిష్టి అధ్యయనాలలో షార్పుగా కనపడినపుడు, గుర్తింపు పొందినపుడు, ప్రత్యేక టాలెంట్స్ కనపరచినపుడు, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వివిధ రూపాలలో వేధించడం, కొన్నిసార్లు వివక్షత చూపించడం, కక్ష సాధించడం కూడా జరుగుతున్నది. మహిళా కామ్రేడ్స్‌ను సరిగా పట్టించుకోకపోవడం, వారికి తగిన గుర్తింపు ఇవ్వకపోవడం కూడా జరుగుతున్నది. పురుష కామ్రేడ్స్‌లో కొనసాగుతున్న ఈ బలహీనత వారిలో కొనసాగుతున్న పురుషహంకారానికి నిదర్శనం. ఇలాంటి ఘటనలు బాహాటంగా జరగడం సంఖ్య రీత్యా తక్కువే. కానీ, ఇది మహిళా కామ్రేడ్స్‌ను చాలా తీవ్రంగా నిరుత్సాపరుస్తున్నది. ఇవి పార్టీకి కూడా ఎక్కువ అపకారం చేస్తాయి. ఇది సరిదిద్దుకోవాల్సిన ఒక బలహీనత.

రాతలో, మాటలో, పాటల్లో, జోకుల్లో, చర్చల్లో పితృస్వామిక భావాలను ప్రదర్శించడం తరచుగా కనిపిస్తున్నది. వీటిలో మహిళల్ని కించపరచడం, తక్కువగా చూడడం, ఆట పట్టించడం సాధారణ లక్షణంగా వుంటాయి. కొంత మంది భర్తలు, పురుష బాధ్యులు, తోటి పురుష కామ్రేడ్స్ తమ పురుషాధిక్యత అభిరుచులకు అనుగుణంగా మహిళా కామ్రేడ్స్ వేషభాషల్ని నియంత్రించాలని చూస్తున్నారు. ఇవి మహిళా కామ్రేడ్స్‌ను నిరంతరం ముడుచుకుపోయేలా వారి చొరవ దెబ్బతినిపోయేలా చేస్తాయి.

## 5. మహిళా ఉద్యమ నిర్మాణ విషయంలో పితృస్వామ్య ధోరణి

మన పార్టీ నాయకత్వాన విప్లవోద్యమం కొనసాగుతున్న కొన్ని ప్రాంతాలలో ఫ్యూడల్ తరహా పితృస్వామిక అవగాహన వల్ల మహిళా ఉద్యమ నిర్మాణం పట్ల శ్రద్ధ కనపరచడంలేదు. మహిళలు విప్లవోద్యమంలోని వివిధ రంగాలలో చేరి పని చేయడం వల్ల తొలి దశలో ఎదురయ్యే సమస్యలను చూసి, పితృస్వామిక భావాలతో మహిళలను రిక్రూట్ చేసుకోవడంలో కూడా శ్రద్ధ పెట్టడంలేదు. పితృస్వామ్య భావజాలం వ్యక్తమయ్యే నిర్దిష్ట రూపాలను అధ్యయనం చేయకపోవడం, తగిన శక్తుల్ని కేటాయించి మహిళా ఉద్యమాన్ని తగినంతగా అభివృద్ధి చేయకపోవడం, మహిళా కామ్రేడ్స్‌ను నాయకత్వ స్థానాల్లోకి ఎదిగించుకోవడానికి నిర్దిష్ట కార్యక్రమాన్ని రూపొందించకపోవడం, పార్టీలో పితృస్వామిక భావాలను తొలగించడానికి తగిన శ్రద్ధ కనబరచకపోవడానికి, పార్టీలో ఇందుకు తగిన సైద్ధాంతిక అవగాహన పెంపొందించకపోవడానికి, స్వీయాత్మకత, స్పాంటేనిటీలు ప్రధాన కారణాలుగా వున్నాయి.

## 6. ప్రజా సంఘాలలోని పార్టీ సభ్యులలో పితృస్వామ్య భావజాలం

వివిధ ప్రజాసంఘాలలో పని చేస్తున్న పార్టీ సభ్యుల్లోని చాలా మంది పురుష కామ్రేడ్స్ తమ ఇంటి పనిలో గానీ, పిల్లల పెంపకంలో గానీ పాలు పంచుకోవడం లేదు. వంట పని, పిల్లల పెంపకానికి సంబంధించి వీరిది ఫ్యూడల్ తరహా పితృస్వామిక దృక్పథం. చాలా వరకు పెళ్లిళ్ల విషయంలో – ఏర్పాటు పెళ్లిళ్లు, సాంప్రదాయక పద్ధతుల్లో సాగే పెళ్లిళ్లు, కట్నం తీసుకునే పెళ్లిళ్లు– వీరిది చాలా వరకు ఫ్యూడల్ తరహా, తెగ తరహా, బూర్జువా తరహా సాంప్రదాయిక పద్ధతే.

వివిధ ప్రజా సంఘాలలో పని చేస్తున్న పార్టీ సభ్యులలోని పురుష కామ్రేడ్స్ వారి కుటుంబాలలోని మహిళలను, బంధు మిత్రుల్లోని మహిళలను విప్లవ కార్యకలాపాలలో పాల్గొనేలా ప్రోత్సహించడంలేదు. వీరిలో కొందరు మహిళలను నిరుత్సాహపరిచేవారు కూడా వున్నారు. విప్లవంలో మహిళలు నిర్వర్తించాల్సిన పాత్ర గురించి వీరికి సరియైన అవగాహన కల్పించబడలేదు.

వివిధ ప్రజా సంఘాలు కలిసి ఏర్పర్చుకున్న ఐక్య పోరాట వేదికలలో మహిళా కామ్రేడ్స్‌కు తగిన బాధ్యత ఇవ్వడంలేదు. ఇది పితృస్వామికానికి సంబంధించిన మరో రూపం. మహిళలు పురుషులలాగా పని చేయలేరనే ఆధిక్యతా భావన దీనికి మూలం.

## 7. పార్టీలోని మహిళా కామ్రేడ్స్‌లో గల పితృస్వామిక భావాలు

సమాజంలో కొనసాగుతున్న దోపిడీ వర్గ భావజాలం, పితృస్వామిక భావజాలం ప్రభావం వల్ల కొంత మంది మహిళా కామ్రేడ్స్ కూడా పితృస్వామిక భావజాలాన్ని కలిగి వుంటారు. పితృస్వామిక విలువల్ని ఆమోదిస్తూ వుంటారు. సమాజంలో కొనసాగుతున్న పితృస్వామిక భావజాలం, సంస్కృతి ప్రభావం వల్ల, పితృస్వామ్యంచే సుదీర్ఘ కాలంగా పీడనకు గురై వుండడం వల్ల, పితృస్వామ్యం యొక్క మరొక అంశంగా చాలా మంది మహిళా కామ్రేడ్స్‌లో న్యూనతా భావన కొనసాగుతున్నది. ఇది మహిళల అభివృద్ధిని తీవ్రంగా అడ్డుకుంటున్నది. ఈ ధోరణి మహిళా కామ్రేడ్స్‌కు నష్టం కలిగించడం మాత్రమే కాదు, పురుష కామ్రేడ్స్‌లో పితృస్వామిక ధోరణులు ప్రబలడానికి కూడా తోడ్పడుతున్నది. పార్టీలోని మహిళా కామ్రేడ్స్, దోపిడీ వర్గ భావజాలానికి, పితృస్వామిక భావజాలానికి వ్యతిరేకంగా సైద్ధాంతికంగా పోరాడుతూ, రాజకీయాధికారాన్ని స్వాధీనం చేసుకోవడానికి ప్రజాయుద్ధంలో చొరవగా, క్రియాశీలంగా, సమరశీలంగా పోరాడడం ద్వారా తమలోని పితృస్వామిక భావజాల ప్రభావాన్ని తొలగించుకోవడానికి తీవ్రంగా కృషి చేయాలి.

పితృస్వామిక వైఖరులు పైన పేర్కొన్న కొన్ని ప్రధాన రూపాలలోనే గాక, ఇతర అనేక రూపాలలో కూడా ప్రతిబింబించుతూ నష్టం కలిగిస్తున్నాయి. ఇవి ఏ రూపంలో తలెత్తుతున్నా వీటికి ఈ కిందివి ప్రధాన కారణాలవుతాయి:

### ఎ) పితృస్వామ్యం గురించి సైద్ధాంతిక అవగాహన చాలా తక్కువగా వుండడం

పితృస్వామికం అంటే ఏమిటి? అది నేడు ఎలా వుంది? గతంలో వుందా? వుంటే, వివిధ సామాజిక దశలలో ఎలా వుంది? భవిష్యత్తులో పితృస్వామ్యం వుంటుందా? వర్గానికి, పితృస్వామ్యానికి మధ్య ఎలాంటి సంబంధం వుంది? మతానికి పితృస్వామ్యానికి మధ్య, కులానికి పితృస్వామ్యానికి మధ్య ఎలాంటి సంబంధాలు వున్నాయి? ఈ సంబంధాలన్నింటిలో, మార్పులన్నింటిలో నిశ్చయాత్మకమైన అంశం ఏది? తదితర విషయాల గురించి మన పార్టీ సభ్యులలో చాలా మందికి సరైన అవగాహన లేదు. మన పార్టీలోనే చరిత్ర అధ్యయనం చాలా తక్కువ. ఈ విషయాలపై పార్టీలో ఎడ్యుకేషన్ కూడా చాలా తక్కువనే చెప్పవచ్చు. పార్టీలో పితృస్వామ్య వైఖరుల గురించి చర్చ కూడా చాలా తక్కువ. అందువల్ల సమాజంలో గల తెగ, ఫ్యూడల్, బూర్జువా పితృస్వామిక భావజాల ప్రభావం మన పార్టీపై తరతమ తేడాలతో ఎక్కువగానే పడుతున్నది. దీనివల్ల పితృస్వామ్యం మూలంగా ఉత్పన్నమవుతున్న సమస్యలను పరిష్కరించడానికి తరచుగా తెగ, ఫ్యూడల్, బూర్జువా వైఖరులు తీసుకొనడం జరుగుతున్నది. ఆచరణలో విప్లవోద్యమానికి నష్టం జరుగుతున్నది. పైన పేర్కొన్న పితృస్వామిక వైఖరులకు మూలం సైద్ధాంతిక అవగాహన కొరవడి వుండడం, అంటే మార్క్సిజం–లెనినిజం–మావోయిజం యొక్క సైద్ధాంతిక మార్గదర్శకత్వం కొరవడిందన్న మాట. పార్టీ ఈ సైద్ధాంతిక సమస్యను పరిష్కరించుకోవడం అత్యంత ప్రాధాన్యత కలిగిన విషయం.

### బి) పెళ్లి-కుటుంబం గురించి సరయిన అవగాహన లేకపోవడం

పెళ్లి–కుటుంబం గురించి కూడా మన పార్టీలోని చాలా మంది రైతాంగం నుండి వచ్చిన కామ్రేడ్స్‌లో గతితార్కిక చారిత్రిక భౌతికవాద దృక్పథం కొరవడింది. మన పార్టీలోని చాలా మంది కామ్రేడ్స్‌కు ఈ విషయంలో తగినంత, సరియైన విద్యా బోధన లేదు. పట్టణ పెటీ బూర్జువా సెక్షన్ల నుండి మన పార్టీలో చేరిన చాలా మందికి చరిత్ర జ్ఞానం వున్నా, బూర్జువా, పెటీబూర్జువా సైద్ధాంతిక ప్రభావాలకు గురయి కార్మికవర్గ దృక్పథంలో ఈ సమస్యలను సరిగా అవగాహన

చేసుకోలేకపోతున్నారు. ఈ రెండు రకాలకు చెందిన చాలా మంది కామ్రేడ్స్‌లో కూడా పెళ్లి, కుటుంబం లైంగిక సంబంధాలు విప్లవోద్యమంలోని అన్ని రంగాలలో స్త్రీ పురుషుల మధ్య వుండాల్సిన కామ్రేడ్లీ సంబంధాలు తదితర విషయాల గురించి తెగ, ఫ్యూడల్, బూర్జువా, పెటీ బూర్జువా అవగాహనే వుంది. వీరిలో కొందరు పెళ్లి విషయాలలో స్త్రీలను వేధిస్తున్నారు. కొంతవరకు రూపం వేరయినా సారంలో ఫ్యూడల్ లేదా బూర్జువా తరహా పెళ్లినే చేసుకుంటున్నారు. ఇదే కార్మికవర్గేతర దృక్పథంతో వివాహేతర సంబంధాలు పెట్టుకుంటున్నారు, స్త్రీలను, భార్యలను వేధిస్తూ విప్లవోద్యమానికి నష్టం చేస్తున్నారు.

**సి) నూతన ప్రజాస్వామిక విప్లవ విజయానికీ, పితృస్వామ్యం రద్దుకూ మధ్య గల సంబంధం గురించి సరయిన అవగాహన లేకపోవడం**

నూతన ప్రజాస్వామిక విప్లవంలో పీడిత మహిళల పాత్ర, ప్రాధాన్యత ఏమిటి? నూతన ప్రజాస్వామిక విప్లవ విజయానికీ పితృస్వామ్యానికీ వ్యతిరేకంగా జరిగే పోరాటానికి ఎలాంటి సంబంధం వుంటుంది? పితృస్వామ్యం రద్దుకు, సోషలిజం-కమ్యూనిజానికి గల సంబంధం ఏమిటి? అనే తదితర సైద్ధాంతిక రాజకీయ విషయాల గురించి స్పష్టత లేకపోవడం వల్ల పార్టీలోని పురుష కామ్రేడ్స్‌లో వివిధ రూపాలలో పితృస్వామిక వైఖరులు, వివిధ రకాల పెడధోరణులు ముందుకు వస్తున్నాయి. అందువల్ల ఈ సమస్యల పట్ల ఈ కింది అవగాహన పెంపొందించుకోవాల్సి వుంది.

భారత సమాజం అర్ధవలస, అర్ధ భూస్వామ్య స్వభావం కలిగింది. అంటే బడా భూస్వాములూ, దళారీ నిరంకుశ బూర్జువాలు (పాలకవర్గాలు) సామ్రాజ్యవాదం సహాయంతో కార్మికవర్గాన్నీ, రైతాంగాన్నీ, పెటీ బూర్జువాల్నీ, జాతీయ బూర్జువాల్నీ అణచివేస్తున్నారు.

మన దేశంలో ప్రధానమైన సామాజిక సంబంధం ఇప్పటికీ భూస్వామ్య సంబంధమే. అయినప్పటికీ, పెట్టుబడిదారీ సంబంధాలు కూడా ప్రబలి రెండూ సహజీవనం చేస్తున్నాయి. అందుకనే భారతదేశంలో భూస్వామ్య పితృస్వామ్యమూ, పెట్టుబడిదారీ పితృస్వామ్యమూ రెండూ కన్పిస్తాయి. అయితే, అవి రెండూ విడి విడి అంశాలుగా ఉనికిలో లేవు. అర్ధవలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థలోని ఇతర అంశాలలాగే పితృస్వామ్యం కూడా ఒక సమ్మిళిత, ఐక్య రూపంలోనే వుంటుంది. భారతదేశ స్త్రీలను పితృస్వామ్యం అణచివేస్తోన్నది ఈ రూపంలోనే. ఇటువంటి పితృస్వామిక రూపంలోనే భూస్వాములూ, దళారులూ, సామ్రాజ్యవాదులూ అశేష భారతదేశ మహిళల్ని అణచివేస్తున్నారు.

నూతన ప్రజాస్వామిక విప్లవ టార్గెట్‌లైన బడా భూస్వాములూ, దళారీ నిరంకుశ బూర్జువాలూ, సామ్రాజ్యవాదులే స్త్రీలపై పితృస్వామిక అణచివేతను అమలు చేస్తున్నవారు కూడా. అందుకనే ఈ వర్గాలకు వ్యతిరేకంగా, రాజ్యానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో పితృస్వామ్యానికి వ్యతిరేకంగా జరిగే మహిళా విముక్తి పోరాటం కూడా కలగలిసి వుంటుంది. రెండింటి మధ్య నిరంతరమైన, సజీవమన గతితార్కిక సంబంధం వున్నది. ఒకటి లేకుండా రెండోదాన్ని వూహించలేము. నూతన ప్రజాస్వామిక విప్లవం కొరకు జరిగే పోరాటం పితృస్వామ్యం నుండి మహిళలు విముక్తిని పొందడానికి నూతన ద్వారాలను తెరుస్తుంది. పితృస్వామ్య వ్యతిరేక పోరాటం నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని బలోపేతం చేస్తుంది. భారత పీడిత ప్రజల విముక్తి ప్రధాత అయిన నూతన ప్రజాస్వామిక విప్లవం మహిళా విముక్తిని సాధించే ఖచ్చితమైన మార్గం.

కానీ మహిళా విముక్తి పోరాటానికి ఎవరు నాయకత్వం వహించాలి? నూతన ప్రజాస్వామిక విప్లవానికి నాయకత్వం వహించే వర్గమైన కార్మికవర్గమే తన పార్టీ అయిన కమ్యూనిస్టు పార్టీ ద్వారా మహిళా ఉద్యమానికి నాయకత్వం వహించాలి.

భారత నూతన ప్రజాస్వామిక విప్లవ చోధక శక్తులు కార్మికవర్గం, రైతాంగం, పెటీబూర్జువా, జాతీయ బూర్జువా వర్గాలు, విప్లవకర మహిళా ఉద్యమానికి కార్మికవర్గం నాయకత్వం వహిస్తుంది. మహిళా కార్మికులు భౌతికంగా విప్లవకర మహిళా ఉద్యమానికి ముందు పీఠిన నిలుస్తారు. భూమిలేని, నిరుపేద రైతాంగ మహిళలు అత్యధిక సంఖ్యలో, అత్యంత ఉత్సాహంతో విప్లవంలో పాల్గొంటారు; శ్రామిక కుటుంబాలకు చెందిన మహిళలు, విద్యార్థినులూ, మహిళా ప్రొఫెషనల్సూ, మధ్య తరగతి రైతాంగ మహిళలూ విప్లవానికి నమ్మదగిన మిత్రులు, మధ్య తరగతి, ధనిక రైతాంగానికి చెందిన గృహిణులు చురుగ్గా పాల్గొననప్పటికీ, మద్దతుగా నిలుస్తారు. వారిలో కొందరు ఊగిసలాడే సెక్షన్‌గా వుంటారు.

నూతన ప్రజాస్వామిక విప్లవానికై జరిగే పోరాటంలోని నాయకత్వ వర్గమూ, చోధక శక్తులూ మహిళా విముక్తికై జరిగే పోరాటంలోని నాయకత్వ వర్గమూ, చోధకశక్తులూ ఒకరేననేది స్పష్టంగానే కన్పిస్తున్నది. పితృస్వామ్యం నుండి మహిళా విముక్తికై జరిగే పోరాటానికీ నూతన ప్రజాస్వామిక విప్లవానికీ మధ్య వైరుధ్యం ఏదీ లేదని ఈ విషయం మరింతగా రుజువు చేస్తోంది. నూతన ప్రజాస్వామిక విప్లవంలో మహిళా విముక్తి ఉద్యమం ఒక ముఖ్యమైన స్రవంతి. అది నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని బలపరుస్తూ, మరోవైపు దాని నుండి బలాన్ని పుంజుకుంటుంది.

ఈ విషయాలను అర్థం చేసుకోలేనివారు, అంటే నూతన ప్రజాస్వామిక విప్లవానికీ, మహిళా విముక్తికి పునాదులు వేయడానికీ మధ్యా, సోషలిజానికీ మహిళలు సంపూర్ణ విముక్తిని సాధించడానికి మధ్యా వుండే సంబంధాన్ని అర్థం చేసుకోలేరు. వారు పితృస్వామిక సమస్యను అర్థం చేసుకోవడంలో పెడధోరణులకు గురవుతారు.

**డి) వివిధ స్త్రీవాద ధోరణులు చెడు ప్రభావం కలిగించడం**

ఈ సమస్య ఒక సైద్ధాంతిక రాజకీయ సమస్య. ప్రపంచంలో జరిగిన ఆర్థిక, రాజకీయ, సామాజిక మార్పుల నేపథ్యంలో మన దేశంలో 1980, 90లలో వివిధ రకాలయిన బూర్జువా, పెటీ బూర్జువా సంస్కరణవాద, పోస్ట్ మాడర్నిజం, స్వేచ్ఛా పోరాటం, లైంగికవాద సిద్ధాంతం (ఫ్రీ సెక్స్ థియరీ) తదితర తప్పుడు సిద్ధాంతాలు ముందుకొచ్చాయి. ఈ తప్పుడు సిద్ధాంత ధోరణులను మనం సకాలంలో అధ్యయనం చేసి ప్రజలలో బహిర్గతం చేయడంలో విఫలం అయినాం. వివిధ ప్రాంతాలలో విప్లవకర మహిళా వుద్యమంలోకి రావలసిన ఒక సెక్షన్ మహిళలు పై సైద్ధాంతిక తప్పుడు ధోరణుల ప్రభావానికి గురయినారు. ఇదే కాలంలో సామ్రాజ్యవాద ప్రభుత్వాల నిధులపై, సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ సంస్థల నిధులపై ఆధారపడిన స్వచ్ఛంద సంస్థలు పుట్ట గొడుగుల్లా పుట్టుకొచ్చి, పట్టణ గ్రామీణ పీడిత ప్రజల్ని సంస్కరణ వాదంలో ముంచెత్తాయి. అంతేగాకుండా, ఇదే కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంస్కరణవాద పథకాలతో పట్టణ గ్రామీణ మహిళల్ని తమ ప్రభావం కిందికి తెచ్చుకోవడానికి తీవ్రంగా కృషి చేసినాయి. ఇందుకు పాలకవర్గాలు దృశ్య, శ్రవణ, పఠన మాధ్యమాలను పెద్ద ఎత్తున రంగంలోనికి దింపాయి. వివిధ రకాలయిన ఈ సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ దాడి ప్రభావం మన పార్టీపై, ప్రజా ఉద్యమంపై కూడా పడింది. ఈ ప్రభావంతో మన పార్టీలోని కొంత మంది కామ్రేడ్స్, ప్రత్యేకంగా మన పార్టీలో కొత్తగా చేరిన యువతలోని ఒక చిన్న సెక్షన్ వివాహేతర సంబంధాలు పెట్టుకోవడం, విమర్శిస్తే ఉద్యమం నుండి చాలా సులువుగా తప్పుకోవడం కూడా జరుగుతున్నది. స్వేచ్ఛా లైంగికవాద భావాలతో పాటు వ్యక్తితత్వవాదం, ఉదారవాద బూర్జువా సంస్కరణవాద ధోరణుల ప్రభావం గతంలో కంటే కొంత ఎక్కువ మోతాదులోనే చొరబడుతున్నాయి. వీటన్నింటివల్ల మన పార్టీలో నూతన రూపంలో పితృస్వామిక ధోరణులు చొరబడుతున్నాయి.

**ఇ) పితృస్వామిక భావజాలం వ్యక్తమవుతున్న నిర్దిష్ట రూపాల పరిశీలనపై తగిన శ్రద్ధ చూపకపోవడం**

వివిధ ప్రాంతాలలో, వివిధ రంగాలలో (పార్టీ, మిలీషియాతో సహా ప్రజా గెరిల్లా సైన్యం, ప్రజాసంఘాలు, రాజకీయాధికార సంస్థలు, టెక్నికల్ తదితర) పితృస్వామిక భావజాలం ఏ రూపాలలో ప్రతిబింబిస్తుంది? వాటి తీవ్రత ఏమిటి? అవి మహిళల అభివృద్ధిపై, మహిళా ఉద్యమ నిర్మాణంపై ఎలాంటి ప్రభావం చూపుతున్నాయి? తద్వారా విప్లవోద్యమానికి కలుగుతున్న నష్టం ఏమిటి? తదితర విషయాలలో నిర్దిష్ట పరిశీలన లోపిస్తున్నది. ఈ లోపం వల్ల, సరయిన పద్ధతులు రూపొందించుకుని, సకాలంలో ఈ సమస్యలను సరిదిద్దడానికి అవకాశం వుండడంలేదు. వీటిపై పార్టీలో సమగ్రమైన ఎడ్యుకేషన్ కూడా వుండడం లేదు. చాలా సందర్భాలలో సమస్య ముదిరిపోయిన తర్వాతే గమనించి పరిష్కరించడానికి ప్రయత్నించడం జరుగుతున్నది. ఈ పరిష్కారం కూడా విడి విడి సమస్యల పరిష్కారంగానే వుంటున్నది.

చాలా ప్రాంతాలలో నిర్దిష్ట సమస్యల పరిశీలన లోపించడం వల్ల పరిస్థితులకు తగిన నినాదాలివ్వడంగానీ, అందుకు తగిన పోరాట నిర్మాణ రూపాలు రూపొందించుకోవడం గానీ, సృజనాత్మక పద్ధతులలో మహిళల్ని కదిలించి బలమైన ఉద్యమాన్ని నిర్మించడం గానీ జరగడంలేదు. దేశంలో బలమైన విప్లవకర మహిళా వుద్యమాన్ని నిర్మించడం అంటే, వివిధ ప్రాంతాలలో పితృస్వామికం ఏ రూపాలలో తీవ్రతలో వుందో, మహిళలు ఎదుర్కొంటున్న సామాజిక ఆర్థిక, రాజకీయ, పరిస్థితులు ఏమిటో నిర్దిష్టంగా పరిశీలించడం అని కూడా అర్థం.

మన పార్టీలో, విప్లవోద్యమంలో ప్రతిబింబిస్తున్న పితృస్వామిక ధోరణులకు ఒక ప్రధానమైన కారణం మన అధ్యయన లోపమే.

ఈ కింది పద్ధతుల ద్వారా పితృస్వామిక భావజాలం సంస్కృతి ప్రభావం వల్ల కొనసాగుతున్న తప్పులను సరిదిద్దుకోవాలి.

**1. పితృస్వామ్యం గురించి పార్టీలో సైద్ధాంతిక రాజకీయ ఎడ్యుకేషన్ పెంచాలి**

పితృస్వామిక భావజాలం, సంస్కృతి ప్రభావం వల్ల పార్టీలోనూ, విప్లవోద్యమంలోనూ జరుగుతున్న తప్పులను సరిదిద్దడానికి, ఈ తప్పులకు మూలమైన ఫ్యూడల్, పెట్టుబడిదారీ సైద్ధాంతిక అవగాహనలను సమూలంగా తొలగించడానికి పార్టీలో మార్క్సిజం-లెనినిజం-మావోయిజం సైద్ధాంతిక ఎడ్యుకేషన్‌ని పెంపొందించాలి. ఈ విషయంలో ఇంతవరకు జరిగిన మన కృషి చాలా తక్కువే. ఈ విషయంలో పార్టీ యొక్క సైద్ధాంతిక రాజకీయ స్థాయి పెంపొందకుండా తప్పులను సరిదిద్దుకోలేకపోవడమే గాకుండా రాజ్యాధికార స్వాధీనం చేసుకోవడానికి అశేష పీడిత మహిళల్తో పాటు అశేష పీడిత ప్రజారాసుల్ని రాజకీయంగా సమైక్యం చేయడం సాధ్యంకాదు. ప్రజలు దోపిడీ పాలకవర్గాల పితృస్వామిక

భావజాలం, సంస్కృతి ప్రభావం నుండి బయటపడుతూ రాజకీయంగా సమైక్యం కావడానికి సైద్ధాంతిక రాజకీయ రంగాలలోని పోరాటానికి, సైద్ధాంతిక రాజకీయ ఎడ్యుకేషన్‌కు అత్యంత ప్రాధాన్యత వుంది. మసకబారిన ప్రజల మస్తిష్కాల నుండి, పార్టీ సభ్యుల మస్తిష్కాల నుండి దోపిడీ పాలకవర్గాల భావాలు, సంస్కృతి, విలువలు తొలగించబడకుండా విప్లవంలో వారి క్రియాశీల సమరశీల సృజనాత్మక పాత్రని వెలికితీయడం, వారిలో నిక్షిప్తమైవున్న బ్రహ్మాండమైన విప్లవ శక్తిని మహా విస్ఫోటనంగా పరివర్తన చెందించలేము.

**2. కుటుంబం-పెళ్లి గురించి పార్టీలో సైద్ధాంతిక శిక్షణ పెంచాలి**

మన పార్టీలో ఈ సమస్యలపై శాస్త్రీయమైన అవగాహన లేకపోవడ వల్ల పైన పేర్కొన్నట్లుగా అనేక తప్పులు జరుగుతున్నాయి. ఈ విషయంలో దోపిడీ పాలకవర్గాల పితృస్వామిక భావజాలం సంస్కృతి ప్రభావం నుండి పార్టీ శ్రేణులను, (స్త్రీలతో సహా) బయటకు తేవటానికి కార్మికవర్గ సైద్ధాంతిక శిక్షణకు ఎనలేని ప్రాధాన్యత వుంది. అంతేగాకుండా, దోపిడీ పాలకవర్గాల ప్రభావంతో పార్టీలో కొనసాగుతున్న తప్పులను సరిదిద్దుకోవడాన్ని కూడా ఒక సైద్ధాంతిక పోరాటంగానే తీసుకోవాలి. కుటుంబం-పెళ్లి గురించి దోపిడీ పాలకవర్గాల భావాల ప్రభావం నుండి పార్టీ బయటపడడం ద్వారా నూతన ప్రజాస్వామిక విప్లవంలో అశేష పీడిత ప్రజానీకాన్ని గొప్ప సమైక్యశక్తిగా మలచడం సాధ్యమవగలదు.

**3. పితృస్వామిక వైఖరులను తొలగించుకోవడం మన పని శైలిలో ఒక భాగం చేయాలి**

మన పార్టీ పితృస్వామిక వైఖరులను తొలగించుకోవడానికి కొనసాగించే దిద్దుబాటు ఉద్యమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో భాగంగా, మన పార్టీ నాయకత్వంలో పని చేస్తున్న అన్ని ప్రజా సంఘాలు, విప్లవ ప్రజా కమిటీలు, ప్రజా మిలీషియాతో సహా గెరిల్లా సైనిక బలగాలు అన్నింటిలోనూ, వాటి వాటి పరిధిలో పితృస్వామిక భావజాలాన్ని తొలగించుకోవడానికి కృషి చేయాలి. ఇది వాటి పని శైలిగా సాగాలి.

పార్టీలోనూ, పార్టీ నాయకత్వంలో గల అన్ని రకాల నిర్మాణాల్లోనూ ఎప్పటికప్పుడు పితృస్వామిక వైఖరులను నిర్దిష్టంగా పరిశీలించుకుని తొలగించుకోవడానికి కృషి చేయాలి.

పితృస్వామిక భావాలను ఇతరత్రా తలెత్తే పితృస్వామిక వైఖరులను గురించి చర్చించడం అనేది పార్టీలో కొనసాగించే విమర్శ-ఆత్మవిమర్శలలో తప్పనిసరిగా ఒక భాగం చేయాలి.

**4. బూర్జువా, పెటీ బూర్జువా స్త్రీవాద సిద్ధాంత పెడ ధోరణులకు వ్యతిరేకంగా నిశితంగా పోరాడాలి**

మన పార్టీలో గతంలోలా పితృస్వామిక సమస్యని యాంత్రిక దృక్పథంతో చూసే ధోరణి లేదు. పార్టీకి బయటి నుండీ, పార్టీలో అంతర్గతంగానూ తలెత్తి ముందుకు వచ్చే కార్మికవర్గేతర, విప్లవ వ్యతిరేక స్త్రీవాద, పితృస్వామిక సైద్ధాంతిక రాజకీయ ధోరణులను సకాలంలో నిశితంగా ఎదిరించకుండా పితృస్వామిక ధోరణుల్ని అరికట్టి పార్టీలో మహిళా కామ్రేడ్స్ చొరవని పెంపొందించలేము, విశాల మహిళా ప్రజారాశులను ప్రజాయుద్ధంలో క్రియాశీల పాత్ర నిర్వహించేలా చేయలేము.

**5. ఇతర అన్యవర్గ ధోరణులను తొలగించుకోవడం ద్వారా పితృస్వామిక వైఖరులను సరిదిద్దుకోవడానికి కృషి చేయాలి**

మన పార్టీలో పితృస్వామిక భావాలు, వైఖరులు, పద్ధతులు కొనసాగడంలో స్వీయాత్మకత, స్పాంటేనిటీ, ఉదారవాదం, ఒంటెత్తుపోకడ, పెత్తందారీతనం, ఆర్థికవాదం ఏ మేరకు దోహదం చేసాయో పరిశీలించుకోవలసిన అవసరం ఎంతో వుంది. ఈ దిద్దుబాటు ఉద్యమంలో భాగంగా వివిధ స్థాయిలలో ఈ సమస్యను చర్చించాలి.

మన పార్టీలో కొనసాగుతున్న పితృస్వామిక భావజాలాన్ని, వైఖరులను, పద్ధతులను సరిదిద్దుకోవడానికి దిద్దుబాటు ఉద్యమాన్ని కొనసాగించాలి. ★

***(2001లో జరిగిన దిద్దుబాటు క్యాంపెయిన్ సందర్భంగా కేంద్ర కమిటీ విడుదల చేసిన సర్క్యులర్)***

> **"... స్త్రీని సామాజిక ఉత్పాదక శ్రమకు దూరంగా ఉంచేసినంత కాలం ఆమెను విముక్తి చేసి పురుషునితో సమానంగా నిలపడం అసాధ్యం. స్త్రీలు పెద్ద ఎత్తున, సామాజిక స్థాయిలో ఉత్పత్తిలో పాల్గొన్నప్పుడు ఇంటి పనికి ఆమె సమయంలో చాలా చిన్న మొత్తాన్ని మాత్రమే వెచ్చించాల్సి వచ్చినప్పుడు మాత్రమే స్త్రీ విముక్తి సాధ్యం అవుతుంది."** - ఎంగెల్స్

# తమిళ ఈళం పోరాటం – గుణపాఠాలు

**(గత సంచిక తరువాయి భాగం)**

తమిళ ప్రజల జాతి సమస్యకు మిలిటరీ పరిష్కారాల్ని రుద్దడంలో శ్రీలంక పాలకవర్గాలు అసమర్థతను ప్రదర్శించడంతో, శాంతి ప్రాతిపదికగా 2001 ఎన్నికల్లో రనిల్ విక్రమసింఘే నాయకత్వంలోని యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ భారీ మెజారిటీతో గెల్చింది. నార్వే దేశ మధ్యవర్తిత్వంతో 2001 డిసెంబర్‌లో తిరిగి ఒక శాంతి ప్రక్రియ ప్రారంభమైంది. ఎల్.టి.టి.ఇ. 30 రోజుల కాల్పుల విరమణను ప్రకటించాక శ్రీలంక ప్రభుత్వం కూడా ఆవిధంగా ప్రకటించింది. 2002 ఫిబ్రవరి 22న లాంఛనంగా ఒక అవగాహనా ఒప్పందంపై సంతకం చేసి శాశ్వత కాల్పుల విరమణ ఒప్పందాన్ని (సి.ఎఫ్.ఎ.) అధికారికంగా ఖరారు చేసుకున్నారు. కాల్పుల విరమణను పర్యవేక్షించడానికి శ్రీలంక మానిటరింగ్ మిషన్ అనే ఒక నిపుణుల బృందాన్ని కూడా నార్వే తదితర నార్డిక్ దేశాల వారితో ఏర్పరిచారు. మొదటి శాంతి చర్చల్ని 2002 సెప్టెంబర్ 16న థాయిలాండ్‌లోని ఫుకేత్‌లో నిర్వహించారు. దీని తర్వాత అనేక దఫాల చర్చలు కొనసాగాయి. ఎల్.టి.టి.ఇ. ప్రత్యేక ఈళం కావాలనే తన గత వైఖరి విషయంలో రాజీకి సిద్ధపడి ఈళం సమస్యకు ఫెడరల్ పరిష్కారానికి ఒప్పుకుంది. అది మధ్యంతర స్వయం పాలనా అథారిటి (ఐ.ఎస్.జి.ఎ.)ని ఏర్పర్చాలనే తన ప్రతిపాదనను ముందు పెట్టింది. ప్రభుత్వం కూడా తమిళులకు కనీస స్థాయిలో అధికారాల బదలాయింపు అనే వైఖరి నుండి ముందుకు అడుగు వేసి మొదటిసారిగా తనవైపు నుండి ఫెడరల్ పరిష్కారానికి ఆమోదం తెలిపింది. ఐ.ఎస్.జి.ఎ. పూర్తిగా ఎల్.టి.టి.ఇ. అదుపులో వుంటుందనీ, ఉత్తర, తూర్పు ప్రాంతాల్లో అది తన అధికారాన్ని చలాయిస్తుందని టైగర్ల ప్రతిపాదించారు. దక్షిణ ప్రాంతంలోని సింహళ–బౌద్ధ జాతి ఉన్మాదులు, విక్రమ సింఘే ఎల్.టి.టి.ఇ.కి వుత్తర, తూర్పు ప్రాంతాల్ని ధారాదత్తం చేస్తున్నాడని పెద్ద ఎత్తున గోల చేసి శాంతి ఒప్పందాన్ని అధికారికంగా ఖరారు చేసుకోకుండా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చారు.

అధ్యక్షురాలు చంద్రిక కుమారతుంగ ఐ.ఎస్.జి.ఎ.ని వ్యతిరేకిస్తూ ఎమర్జెన్సీని ప్రకటించింది. భారత విస్తరణవాదులూ, వారి బూట్లు నాకే 'ది హిందూ' ఎడిటర్ ఎన్.రాం, సుబ్రహ్మణ్యం స్వామి లాంటి వారు భారత ప్రజల నుండి వాస్తవాల్నీ, నిజాల్ని మరుగునపరుస్తూ, (అంటే ఎల్.టి.టి.ఇ. రాజీకి కూడా సిద్ధపడిందనే విషయాన్ని దాస్తూ) ఎల్.టి.టి.ఇ. కేవలం ఒక 'టెర్రరిస్టు' సంస్థ అనీ, దానికి విద్రోహ చర్యల మీదనే ఆసక్తి వుంటుంది గానీ ఎటువంటి చర్చిత ఒప్పందాలకు అది సిద్ధంగా వుండదనీ ఇల్లెక్కి అవాకులూ, చెవాకులూ కూస్తున్నారు. భారత ప్రజాస్వామ్యానికి చెందిన ఈ నాలుగో స్థంభం వాస్తవంగా భారత బడా బూర్జువాజీల, సింహళ జాతి ఉన్మాదుల ఏజెంట్‌గా వ్యవహరించి, తమిళ ఈళం ప్రజల న్యాయమైన హక్కులకూ, ఎల్.టి.టి.ఇ. చేస్తున్న న్యాయమైన సాయుధ పోరాటానికీ వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని మల్చడానికి కృషి చేసింది. జాతి సమస్యకు ఎటువంటి పరిష్కారాన్ని చేరుకోలేకపోయినా, శాంతి చర్చల్లో ఎటువంటి ముందడుగునూ సాధించలేకపోయినా కాల్పుల విరమణ 2006 జూలై వరకు కొనసాగింది.

బహిరంగంగా జాతి ఉన్మాదంతో ఉండే జె.వి.పి.తో మహిందా రాజపక్షే ఎన్నికల పొత్తు పెట్టుకొని 2004 ఎన్నికల్లో విక్రమ సింఘేని ఓడించి అధికారంలోకి వచ్చాడు. బహిరంగంగా శాంతి ప్రక్రియను వ్యతిరేకించిన రాజపక్షే ఎల్.టి.టి.ఇ. పై పెద్ద దాడికి పథకం వేసాడు. తమ గత ఓటముల నుండి గుణపాఠాలు తీసుకొని అతను మిత్ర దేశాల నుండి, ముఖ్యంగా భారత దేశం, చైనాల నుండి అవసరమైన ఆర్థిక, మిలిటరీ, రాజకీయ మద్దతును సంపాదించడంపై కేంద్రీకరించాడు. అంతిమ దాడికై తన బలగాలను తయారు చేశాడు. ఎల్.టి.టి.ఇ. పై దౌత్యపరమైన దాడిని కూడా, ముఖ్యంగా పశ్చిమ దేశాల్లో అతను ఎక్కుపెట్టాడు. ఎందుకంటే అక్కడి తమిళ ప్రజల్లో ఎల్.టి.టి.ఇ.కి బలమైన మద్దతుదారులు వున్నారు. దీనికితోడు, ప్రభుత్వం ఎల్.టి.టి.ఇ.లో చీలికను తీసుకొచ్చి ఈళం ప్రజలకు ద్రోహం చేసిన కరుణను తన వైపుకు తిప్పుకుంది. దీనితో ఎల్.టి.టి.ఇ.ని తూర్పు ప్రాంతంలో గణనీయంగా బలహీనపర్చడమే గాక, అప్పటి వరకూ ప్రభుత్వానికి తెలియని అనేక మిలిటరీ రహస్యాలు కూడా బహిర్గతం అయిపోయాయి.

**నాలుగవ ఈళం యుద్ధం** 2006 జూలై 26న శ్రీలంక ఏర్‌ఫోర్స్ దాడితో మొదలైంది. ఆ దాడికి సాకు ఏంటంటే ఎల్.టి.టి.ఇ. మూసేసిన మవిల్ అరు గేట్లను తెరవడం కోసం అని. ఇది ప్రభుత్వ ఆధీనంలోని తూర్పు ప్రాంతంలోని 15 వేల గ్రామాలకు సాగునీటిని అందజేస్తుందని వారు చెప్పుకున్నారు. శ్రీలంక మానిటరింగ్ మిషన్ ఎల్.టి.టి.ఇ.ని గేట్లను తెరవమని కోరింది. కానీ శ్రీలంక ప్రభుత్వం దాడిని ఆపడానికి నిరాకరిస్తూ, 'సౌకర్యాలను బేరసారాలాడే సాధనాలుగా వుపయోగించడం తగదు' అని ప్రకటించింది. ఎస్.ఎల్.ఎం.ఎం. దాడుల్ని ఖండిస్తూ, 'వారికి (ప్రభుత్వానికి) నీరు విషయంలో ఆసక్తి ఏమీ లేదనేది తేటతెల్లమే. వారికి వేరే విషయంలో ఆసక్తి వున్నది' అని తన పరిశీలనను పేర్కొంది.

2006 నుండి మొదలుకొని ప్రభుత్వ బలగాలు క్రమంగా, స్థిరంగా ముందుకు అడ్వాన్స్ అవుతూ ఎల్.టి.టి.ఇ. అదుపులోని ఒక్కో ప్రాంతాన్ని ఒకదాని తర్వాత ఒకటిగా స్వాధీనం చేసుకుంటూ వచ్చాయి. మొదటగా వారు తూర్పు ప్రాంతంపై కేంద్రీకరించి 2007 జూలై వరకూ దానిపై పూర్తి అదుపును సాధించారు. మిలిటరీ పరమైన విషయాన్ని సాధించాక ప్రభుత్వం ఎన్నికల ప్రహసనాన్ని నడిపి రాజకీయంగా సంఘటితపడింది. ద్రోహి కరుణ స్థాపించిన తమిళ మక్కల్ విడుదలై పులిగళ్ (టి.ఎం.వి.పి.) అనే పార్టీకి అక్కడ అధికారాన్ని కట్టబెట్టారు. ఆ తర్వాత 2007 సెప్టెంబర్‌లో వారు ఉత్తర ప్రాంతంపై కేంద్రీకరించి, మొదట మన్నార్‌ని స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత ఇతర ప్రాంతాలను స్వాధీనం చేసుకుంటూ అంతిమంగా ఎల్.టి.టి.ఇ. అదుపులోని అన్ని ప్రాంతాలనూ స్వాధీనం చేసుకున్నారు.

అంతర్యుద్ధం మొదలయ్యాక, గత 25 సంవత్సరాల్లో యుద్ధం అభివృద్ధి అనుసరించి ఎల్.టి.టి.ఇ. అదుపులోని ప్రాంతం పెరుగుతూనో, తరుగుతూనో వచ్చింది. కానీ ఇటీవలి యుద్ధంలో దాని ఓటమి వరకూ అది ఎంతోకొంత ప్రాంతాన్ని తన అదుపులో వుంచుకుంటూ వచ్చింది. 'తన ప్రాంతంలో ఎల్.టి.టి.ఇ. సమాంతర ప్రభుత్వాన్ని నడిపింది. దానికి న్యాయ వ్యవస్థ, పోలీసు, రెవెన్యూ, టీవీ, రేడియో స్టేషన్లు, ద్రవ్యం–బ్యాంకింగ్, ప్రవాసుల కోసం శాఖ (ఇమ్మిగ్రేషన్), వ్యాపారాలు, వ్యవసాయం వగైరా, వగైరా వ్యవస్థలూ, నిర్మాణాలు వుండేవి. మిలిటరీపరంగా చూసినప్పుడు 1983లో 30 మందితో కూడిన గెరిల్లా బలగం నుండి ఎల్.టి.టి.ఇ. వేలాది మంది గల సంప్రదాయక స్టాండింగ్ ఆర్మీగా ఎదిగింది. దానిలో పదాతి బలగాలూ (ఇన్‌ఫాంట్రీ), మహిళా బ్రిగేడ్‌లూ, కమాండో యూనిట్లూ, మైన్లు పర్చడానికీ, స్నైపింగ్ చేయడానికి, మోర్టార్లూ, తోపులు వుపయోగించడానికి, ట్యాంకులనూ, సాయుధ శకటాలను ప్రతిఘటించడానికి స్పెషలైజ్డ్ డివిజన్లూ, వగైరా వుండేవి. టైగర్లకు సీ టైగర్లు అనే నావికా దళం కూడా వుండేది. మొత్తం ప్రపంచంలోనే ఎయిర్ టైగర్లు అనే వైమానిక దళం (ఎయిర్ వింగ్) కలిగిన ఏకైక గెరిల్లా బలగం కేవలం ఎల్.టి.టి.ఇ.నే. ఎల్.టి.టి.ఇ. వద్ద అనేక నావలూ, పరిమిత సంఖ్యలో చిన్న విమానాలు వుండినాయి.

## భారత విస్తరణవాదుల పాత్ర

మొదటినుండీ కూడా భారత ప్రభుత్వం తన విస్తరణవాద ప్రయోజనాల్ని గమనంలో వుంచుకుని శ్రీలంకలో జోక్యం చేసుకుంటూనే వచ్చింది. తమిళుల కష్టాల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ భారత ప్రభుత్వం లోపాయికారీగా సింహళ–బౌద్ధ జాతి ఉన్మాద పాలకవర్గాలకు మద్దతును అందిస్తూ వచ్చింది. 1949లో సింహళ పాలకవర్గాలు అధికారంలోకి వచ్చాక అది భారత మూలాలు గల ప్లాంటేషన్ కార్మికులకు ఓటుహక్కు లేకుండా చేయడంలో వారితో కుమ్మక్కై, సిటిజన్‌షిప్ యాక్టు,1949ని తీసుకురావడానికి అంగీకరించింది. దీని వల్ల పది లక్షలకు పైగా తమిళ ప్లాంటేషన్ కార్మికులు దేశం లేని వారయ్యారు. 1971లో జెవిపి తిరుగుబాటు వల్ల సిరిమావో బండారనాయకే ప్రభుత్వం ప్రమాదంలో పడే పరిస్థితి తలెత్తినప్పుడు, భారత ప్రభుత్వం ఆ తిరుగుబాటును అణచివేయడానికి అన్ని రకాల సహాయ సహకారాల్నీ అందించింది. ఎందుకంటే అది తన ప్రముఖ హోదాను చైనాకు వదులుకోడానికి సిద్ధంగా లేకుండింది. తిరిగి 1974లో, అదే కారణంతో అది అనాదిగా తమిళనాడుకు చెందిన మత్స్యకారుల ద్వీప రేవు అయిన కచ్చైత్తీవుని, తమిళ ప్రజల, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిఘటనను పక్కకు తోసేస్తూ, శ్రీలంకకు అప్పగించింది. ఫలితంగా, నేడు తమిళనాడుకి చెందిన 400 మందికి పైగా మత్స్యకారులు చనిపోయారు, వేలాదిమంది అరెస్టులయ్యారు, చిత్రహింసల పాలయ్యారు. వారి చేపల పడవలనూ, వలలనూ, లక్షల విలువ చేసే ఇతర సామగ్రినీ శ్రీలంక నావికా దళం నాశనం చేసింది. తమిళ మత్స్యకారులు వందల సంఖ్యలో నిరసన ప్రదర్శనలనూ, బంద్‌లనూ నిర్వహించారు. వివిధ సెక్షన్ల ప్రజలూ, రాజకీయ పార్టీలూ మత్స్యకారుల పరిరక్షణకై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కానీ వీటన్నిటినీ ఈ మత్స్యకారులు ఎల్‌టిటిఇకి వాహకాలుగా పని చేస్తున్నారనే సాకుతో భారత ప్రభుత్వం పెడచెవిన పెట్టింది.

తన విస్తరణవాద ప్రయోజనాలను నెరవేర్చుకోడానికి భారత ప్రభుత్వం శ్రీలంక జాతి ఉన్మాదుల్ని బుజ్జగించడమో లేక తమిళ సమస్యను ఉపయోగించుకుని వారిపై వత్తిడి తేవడమో చేస్తూ వచ్చింది. 1983లో శ్రీలంకలో తమిళ వ్యతిరేక దాడులు ఆరంభమైనప్పుడు జోక్యం చేసుకోవడానికి అవకాశం కోసం ఎదురు చూస్తుండిన భారత ప్రభుత్వం, వెంటనే రంగంలోకి ప్రవేశించి ఎల్‌టిటిఇకి ఆయుధాలు యిచ్చి, భారతదేశంలో వారికి శిక్షణా క్యాంపులను ఆరంభించింది. 1985లో ఉత్తర శ్రీలంకలో తమిళులపై విమానాలనుండి బాంబులు వేయడాన్ని ఎదిరించే సాకుతో, భారత ఎయిర్ ఫోర్స్ జెట్ విమానాలు శ్రీలంక భూభాగంలోకి ప్రవేశించి, అన్ని అంతర్జాతీయ చట్టాల్నీ, నియమాల్నీ ఉల్లంఘిస్తూ ఆహార పదార్థాల్నీ, మందుల్నీ పైనుండి పడేసి పోయాయి.

భారత, శ్రీలంక ప్రభుత్వాలు 1987లో చేసుకున్న భారత–శ్రీలంక ఒప్పందం అణచివేయబడ్తున్న తమిళులకు ఒక పరిష్కారాన్ని చూపడానికో లేక వారికి కొంత ఉపశమనాన్ని కలిగించడానికో వుద్దేశించినది కాదు. అది భారత ప్రభుత్వం శ్రీలంక మొత్తాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని చేసుకున్నదే. అది అక్షరాలా అన్ని

తమిళ గ్రూపులనూ తన మాట వినమని బెదిరించింది. ఎల్‌టిటిఇ, తమిళ ఈళం ప్రజలూ ఆ ఒప్పందాన్ని వ్యతిరేకించినప్పుడు అది వారి న్యాయమైన జాతి ఆకాంక్షలను అణచిపారేయటానికి మిలటరీ ఆపరేషన్లను ఆరంభించింది. అయితే జాతి విముక్తిని సాధించుకోవడం కోసం ఎటువంటి కష్టానికైనా సిద్ధపడి, దృఢనిశ్చయంతో వున్న ప్రజలపై అది తన అభీష్టాన్ని రుద్దడంలో విఫలమైందనేది తేటతెల్లమే. అంతే కాక వారు ఘోరమైన పరాజయం పాలై వెనుతిరిగారు. జాతి విముక్తి పోరాటాన్ని బలహీనపరచి దాన్ని తన విస్తరణవాద పేరాశకు ఒక సాధనంగా చేసుకోవాలనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం, రా (రిసర్చి అండ్ అనాలిసిస్ వింగ్) ఎల్‌టిటిఇని చీల్చడానికీ, అందులోకి ఇన్‌ఫిల్ట్రేట్ (చొరబాటుకీ) కావడానికీ కుట్ర పన్నాయి. ఇపిఆర్‌ఎల్‌ఎఫ్, ఇఎన్‌డిఎల్‌ఎఫ్ వంటి ఇతర మిలిటెంట్ గ్రూపులకు అన్ని రకాల రక్షణల్ని కల్పిస్తూ, వారిని తన తొత్తులుగా కూడా మార్చుకుని ప్రత్యేక ఈళం గురించిన పోరాటాన్ని భారత్ వ్యతిరేకిస్తూ వచ్చింది. ఎల్‌టిటిఇ చీఫ్ ప్రభాకరన్‌నూ, ఇతర ఉన్నత స్థాయి నాయకత్వాన్నీ తన ఏజెంట్లయిన మహేంద్రరాజా మహత్తయ్య వంటి వారి ద్వారా చంపించడానికి అనేక ప్రయత్నాలు చేసింది. మహత్తయ్య ఎల్‌టిటిఇలో ప్రభాకరన్ తర్వాతి స్థానంలో ఉండినాడు.

సింహళ ప్రభుత్వానికి అన్ని రకాల మిలటరీ సహాయాల్ని అందించడం ద్వారా భారత ప్రభుత్వం నిజానికి తమిళ ప్రజల ఊచకోతలో పూర్తి స్థాయిలో పాల్గొన్నది. అది అత్యాధునిక ఆయుధాల్నీ, రాడార్లనూ, ఇతర యుద్ధ యంత్రాలనూ శ్రీలంకకు సరఫరా చేయడమే కాక, వారికి శిక్షణనివ్వడానికి మిలటరీ అధికారులను కూడా శ్రీలంకకు పంపింది. కొన్ని సందర్భాల్లో ఫీల్డు ట్రెయినింగ్‌ను కూడా అందజేసింది. తమిళనాడు ప్రజలూ, కొన్ని విప్లవకర, జాతివాద సంస్థలూ నేరంలో దాని భాగస్వామ్యం గురించి ఆరోపణలు చేసినప్పటికీ, ప్రభుత్వం వాస్తవాల్ని వక్రీకరించడానికి ప్రయత్నించింది. కానీ, అంతిమంగా, తాను ఆయుధాల్ని సరఫరా చేశానని అది ఒప్పుకోక తప్పలేదు. అయితే అవి కేవలం 'ఆత్మరక్షణ ప్రయోజనాల' ఇచ్చానని అది చెప్పుకుంది. రాజీవ్ గాంధీని చంపిందనే సాకుతో అది భారతదేశంలో ఎల్‌టిటిఇని నిషేధించింది. ఆ విధంగా భారత ప్రజలకు, ముఖ్యంగా తమిళనాడు ప్రజలకు, గల తమిళ ఈళం న్యాయమైన పోరాటానికి మద్దతునిచ్చే ప్రజాస్వామిక హక్కును కాలరాచివేశారు. ఈళం పోరాటానికి మద్దతునిచ్చే వారందరినీ అరెస్టు చేయమని అది రాష్ట్ర ప్రభుత్వం పై వత్తిడి తీసుకొచ్చింది. ఈళం పోరాటానికి మద్దతునిచ్చినందుకు డజన్ల సంఖ్యలో తమిళ జాతివాదులనూ, విప్లవకారులనూ నాసా కిందా, ఇంకా ఇతర నల్ల చట్టాల కిందా అరెస్టు చేశారు. ఎల్‌టిటిఇ సప్లై నావల మీదా, స్పీడ్‌బోట్ల మీదా నిఘా కోసం అది తన నావికా దళాన్నీ, కోస్ట్ గార్డులనూ మోహరించింది. అనేక సందర్భాల్లో అది శ్రీలంక నావికా దళానికి సమాచారాన్ని అందించి, ఈలం పోరాటానికి భారీ నష్టాన్ని కలిగించింది. బీడీలూ, లుంగీలూ, బ్యాటరీ సెల్లులు వగైరా వస్తువుల్ని ఎల్‌టిటిఇకి సరఫరా చేస్తున్నారనే చిన్న చిన్న సాకులతో తమిళనాడుకు చెందిన మత్స్యకారులను భారత కోస్ట్ గార్డులు అరెస్టు చేసేవారు. అలాగే జాతి విముక్తి పోరాటానికీ, ముఖ్యంగా ఎల్‌టిటిఇకీ వ్యతిరేకంగా తన రాయబార కార్యాలయాల ద్వారా, తన ఏజెంట్లయిన బ్రాహ్మణవాద సుబ్రహ్మణ్యం స్వామి, 'జాతీయ' (వ్యతిరేక) వార్తపత్రిక 'ది హిందూ' ద్వారా ఒక దుష్ప్రచార క్యాంపెయిన్‌ని కూడా అది ఆరంభించింది.

అధికారికంగా 1983 నుండి యుద్ధంలో మరణించిన ప్రజల సంఖ్య 70 వేలకు పైగా వుందని అంచనా కట్టారు. అయితే, యూనివర్శిటీ ఆఫ్ వాషింగ్టన్, హార్వర్డ్ మెడికల్ స్కూలు వారు చేపట్టిన స్వతంత్ర అధ్యయనం చనిపోయిన వారి సంఖ్య 3 లక్షల 38 వేల దాకా వుండవచ్చని తెలిపింది. 2008 అక్టోబర్‌లో జాతి నిర్మూలన యుద్ధం 50 వేల మందిని చంపి, అంతకంటే రెట్టింపు మందిని గాయపరిచి ఒక పరాకాష్టకు చేరుకున్న సమయానికి, భారత ప్రభుత్వం కనీసం ఈ దారుణ మారణకాండకు వ్యతిరేకంగా ఒక్క పదం కూడా ఖండిస్తూ మాట్లాడింది లేదు. కొన్ని నివేదికల ప్రకారం, భారత ప్రభుత్వం ఎల్‌టిటిఇ రాజకీయ విభాగం చీఫ్ నడేశన్‌కూ, మరో ఉన్నత స్థాయి నాయకుడైన పులిదేవన్‌కూ ఆయుధాల్ని వదిలిపెట్టి శ్రీలంక ప్రభుత్వానికి లొంగిపొమ్మనీ, దీని గురించి తాము అప్పటికే శ్రీలంక అధ్యక్షుడితో మాట్లాడామనీ, అతనూ వారికి క్షమాభిక్ష పెట్టడానికి అంగీకరించాడనీ హామీ ఇచ్చిందట. భారతదేశం ఇచ్చిన హామీని నమ్మి వారు తెల్లజెండాను పట్టుకుని సైన్యం ముందు లొంగిపోవడానికి బైటకు వచ్చారు. కానీ వారిని దగ్గరనుండి కాల్చి చంపారు. సింహళ మూలానికి చెందిన నడేశన్ భార్య నిరాయుధంగా ఈ పాశవిక నేరాన్ని ఎదిరించింది. కానీ ఆమెను కూడా క్రూరంగా కాల్చి చంపారు. ఎల్‌టిటిఇ చీఫ్ ప్రభాకరన్‌ని చంపామని శ్రీలంక ప్రభుత్వం చెప్పుకున్న రోజున, కేవలం రెండు రోజుల్లోనే 20 వేల మంది పౌరులను చంపేశారని రిపోర్టు వచ్చింది.

ప్రపంచం దృష్టిని ఈ దారుణ మారణకాండ నుండి మళ్లించడానికే ప్రభాకరన్‌ని చంపిన వార్తను కావాలని ప్రచారం చేశారని కూడా వార్తలు వచ్చాయి. చనిపోయిన మహిళా టైగర్లపట్ల అనుచితంగా ప్రవర్తించి, దాన్ని విడియో టేప్‌లో బంధించి ఇంటర్‌నెట్‌లో పెట్టారు రక్తపిపాసులైన శ్రీలంక సైనికులు. ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్య దేశాలుగా గప్పాలు కొట్టుకునే దేశాల పాలకులెవ్వరూ దీని పై ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది లేదు. బదులుగా, జాతీయ

సెక్యూరిటీ సలహాదారు కె.ఎన్.నారాయణన్ శ్రీలంక హంతక ఆర్మీ చీఫ్‌ను 'ప్రపంచంలోని అతి గొప్ప ఆర్మీ చీఫ్' అని పొగిడాడు. గత ఆరు నెలల్లో ఢిల్లీలోని యుపిఎ ప్రభుత్వం ఒక్కసారి కూడా పౌరులను చంపడం ఆపమని కొలంబోను అడిగింది లేదు. అది చేసిందల్లా ఈ నయా-నాజీలకు పౌరులు ఆశ్రయం పొందడానికి వీలుగా మరిన్ని 'నో ఫ్లై జోన్' (ఎన్ఎఫ్‌జెడ్ - విమాన దాడులు జరగని ప్రాంతం) లను కేటాయించమని 'విజ్ఞప్తి' చేయడం మాత్రమే. నిజానికి అప్పటికే సోకాల్డ్ ఎన్ఎఫ్‌జెడ్‌లుగా చెప్పబడ్తున్న ప్రాంతాల మీద కూడా బాంబింగ్ చేస్తూ వేలాదిమంది స్త్రీలనూ, పిల్లలనూ, ముసలివారినీ చంపేస్తున్నారు. అది జనాన్ని మోసం చేయడానికి పన్నిన ఎత్తు తప్ప మరొకటి కాదు. "*భారత ప్రభుత్వం అందించిన సహాయ, సహకారాలు ఎంతో సంతృప్తికరంగా వున్నాయం*"టూ ఫాసిస్టు మహిందా రాజపక్షే, భారత ప్రభుత్వం పోషించిన పాత్ర ఎలాంటిదో అందరికీ తెలియజేశాడు. యుద్ధం ముగిసిపోయిందని శ్రీలంక ప్రభుత్వం ప్రకటించాక, విముక్తి పోరాటాన్ని అణచడంలో భారత ప్రభుత్వం అందించిన మద్దతును పొగుడుతూ కొలంబోలో పోస్టర్లు వెలిశాయి. జాతి నిర్మూలన యుద్ధం ముగిసిన తర్వాత కూడా, భారత ప్రభుత్వం ఎల్‌టిటిఇ పరిచిన మందుపాతరలను నిర్వీర్యం చేయడానికి మిలటరీ సిబ్బందిని పంపించింది. తమిళనాడు ప్రజలు ఈళం పోరాటానికి అందించిన మద్దతును ఏ మాత్రం పట్టించుకోకుండా, ఈళం తమిళులతో వారికి అనాదిగా వుండిన జాతిపరమైన, బొడ్డుతాడు సంబంధాన్ని ఖాతరు చేయకుండా భారత పాలకులు తమ విస్తరణవాద పన్నాగాలను అమలు చేశారు. శ్రీలంక ప్రభుత్వం భారత ప్రభుత్వంతో కుమ్మక్కై ఈ యుద్ధాన్ని నడిపింది అని అంటే అది అతిశయోక్తి కాబోదు.

శ్రీలంకలో 1985-89 మధ్యకాలంలో భారత హై కమిషనర్‌గా పని చేసిన జె.ఎన్.దీక్షిత్ శ్రీలంకలోని తమిళుల సమస్య విషయంలో భారత ప్రభుత్వ ప్రయోజనాల్ని ఏ మాత్రం దాచకుండా ఒక దశాబ్దం క్రితం, 1998లో బహిరంగంగా ఇలా ప్రకటించాడు:

''...*తమిళ మిలిటెన్సీ భారత సహాయాన్ని పొందడం అనేది అమెరికా, ఇజ్రాయెల్, పాకిస్తాన్‌ల నుండి శ్రీలంక పొందుతున్న నిర్దిష్ట, విస్తారిత మిలటరీ, ఇంటలిజెన్స్ సహకారానికి ప్రతిగా జరిగింది. వీటి ఉనికి భారత్‌కి వ్యూహాత్మక ప్రమాదాన్ని తేగలవు అనే అంచనా వుండింది...*". ఇదే అభిప్రాయాన్ని తిరిగి వెల్లడి చేస్తూ, విదేశీ వ్యవహారాల మంత్రి ప్రణబ్ ముఖర్జీ 2009 మార్చిలో ఇలా అన్నాడు: "మన ఆతృతలో మనం ఆ ద్వీపం యొక్క వ్యూహాత్మక ప్రాధాన్యతను మరువకూడదు. అది వారి భద్రతకి సంబంధించిన విషయమే కాదు, మన భద్రతతో కూడా దగ్గరగా ముడిపడి వున్న విషయం...మన పెరట్లో ఇతర అంతర్జాతీయ ఆటగాళ్లు వుండడం మనకు సుతరామూ ఇష్టం వుండదనేది స్పష్టమే కదా".

శ్రీలంకలో భారత్ జోక్యం కేవలం దాని భౌగోళిక-రాజకీయ ప్రాముఖ్యతను బట్టే జరగలేదు. అంతులేని పేరాశతో వారు మొత్తం శ్రీలంకనే లూటీ చేయాలనే దుష్ట సంకల్పాన్ని కలిగి వుండినారు. 1990-1996 మధ్యకాలంలో భారతదేశంనుండి శ్రీలంకకు ఎగుమతులు 556 శాతం పెరిగాయి. 1998లో భారత-శ్రీలంక ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఐఎల్‌బిఎఫ్‌టిఎ) పై భారత, శ్రీలంకలు సంతకాలు చేశాయి. దీని ప్రకారం భారతదేశంనుండి శ్రీలంకకు దిగుమతి అవుతున్న సరుకులన్నిటి పైనా పూర్తిగా పన్నును రద్దు చేశారు. దీనితో రెండు దేశాల మధ్య వ్యాపారం ఒక్క గెంతు గెంతింది. భారత దళారులు శ్రీలంకలో పెద్దెత్తున మదుపులు పెట్టారు. సియట్ ఇండియా, ఆసియన్ పెయింట్స్, ఎల్ అండ్ టి, అశోక్ లేల్యాండ్, తాజ్ గ్రూపు హోటళ్లు, టాటా టీ, ఎసిసి, అల్ట్రా టెక్ మరియు అంబుజా సిమెంట్స్, రాంకో గ్రూపు పరిశ్రమలు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా, కాడిలా డ్రగ్ కంపెనీ, ఎక్సయిడ్ బ్యాటరీస్, టివిఎస్, బ్రిటానియా, అన్సల్ రియల్ ఎస్టేట్ కంపెనీ, జెట్ ఎయిర్‌వేస్, సహారా మరియు ఇండియన్ ఎయిర్‌లైన్స్, ఐసిఐసిఐ, యుటిఐ, ఎల్ఐసీ, అరవింద్ మిల్స్, ఎయిర్‌టెల్ యింకా మరెన్నో బడా బూర్జువా పారిశ్రామికవేత్తల కంపెనీలు శ్రీలంకలో తమ వ్యాపారాల్ని మొదలుపెట్టాయి. 2000లో 16వ స్థానంలో వున్న భారత మదుపులు, 2005 నాటికి 5వ స్థానానికి చేరుకున్నాయి. చైనా పెట్రోలియం బడా సంస్థ సైనోపెక్‌ను తేవడానికి కొలంబో చేసిన ప్రయత్నాన్ని భారత్ అడ్డుకుంది. ట్రింకోమలి భారీ పెట్రోలియం స్టోరేజిని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు అప్పగించమని శ్రీలంక పై వత్తిడి చేసి, రాబోయే 35 ఏండ్లలో 100కు పైగా పెట్రోలు బంకులను స్థాపించడానికి 750 లక్షల డాలర్ల మదుపుల్ని పెట్టడానికి ఒప్పందాన్ని చేసుకుంది. అందుకు ప్రతిఫలంగా, ఎల్‌టిటిఇకి వ్యతిరేకంగా శ్రీలంక చేస్తున్న యుద్ధానికి అన్ని రకాల మిలటరీ సహకారాన్నీ అందించడానికి అది ఒప్పుకుంది. హిందూ మహాసముద్రంలో సీ టైగర్ల కదలికల పై నిఘా వేయడానికి అది శ్రీలంక నావికాదళానికి సహాయం చేసి, వారికి ఇంటలిజెన్స్ ఇన్‌పుట్స్‌ను (సమాచారాన్ని) సరఫరా చేసింది.

ఇప్పుడు ఈ రాబందులు అప్పుడే ఉత్తర, తూర్పు శ్రీలంక ప్రాంతాల 'పునర్నిర్మాణం' పేరుతో జరిగే లూటీలో వాటా కోసం పోటీపడ్తున్నాయి. రెండు దేశాల మధ్యా 2 వేల 292 కోట్ల రూపాయల ఖర్చుతో సముద్రం అడుగున విద్యుత్తు లైన్లను పరచి నిర్మించే విద్యుత్తు నెట్‌వర్క్ కోసం భారత, శ్రీలంకల మధ్య ఒక అవగాహనా ఒప్పందం

(ఎంఓయు) పై త్వరలోనే సంతకాలు జరుగుతాయి.

'మద్దతు'గా అయినా, వ్యతిరేకంగా అయినా గానీ తమిళ ఈళం సమస్య భారతదేశానికి శ్రీలంకకు వ్యతిరేకంగా ఉపయోగించుకునే సాధనమే తప్ప మరొకటి కాదు. 1987 కంటే ముందు అది అక్కడ తన ప్రాభవాన్ని పెంచుకోడానికి జాతి ఉన్మాద శ్రీలంకకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈళం పోరాటానికి 'సహాయం' అందించే పాత్రను నిర్వహించింది. ఒకసారి అదుపు సాధించాక 'రక్షకుడు' తద్విరుద్ధమైన పాత్రలోకి వెళ్లిపోయి, తమిళులకు ప్రత్యేక మాతృభూమి కావాలని రాజీ లేకుండా పోరాడుతున్న ప్రధాన సంస్థ అయిన ఎల్‌టిటిఇని ఓడించడానికి శ్రీలంక పాలకులకు సహాయం చేయసాగాడు. ఎల్‌టిటిఇని తుడిచిపెట్టడం శ్రీలంకలో 'శాంతి'ని నెలకొల్పి కొనసాగించడానికి ఉపయోగపడ్డమే కాక, తమిళనాడులో కూడా శాంతికి దారి తీస్తుంది ఎందుకంటే తమిళ జాతి సెంటిమెంట్లు ఎప్పుడైనా గానీ జాతుల బందిఖానాగా వున్న భారత్‌కు వ్యతిరేకంగానే వుంటాయి. తమిళనాడులో జాతి పోరాటం పైకెగసే విషయంలో అది ఎప్పుడూ భయపడ్తూనే వుంటుంది. సాయుధ పోరాటమనే కాదు, ఎటువంటి రూపంలో జాతి ఉద్యమం అభివృద్ధి అయినా గానీ అది ఢిల్లీ పాలకులనుండి నిర్దాక్షిణ్యమైన నిర్బంధాన్నే ఖచ్చితంగా ఎదుర్కుంటుంది. కాశ్మీరు, పంజాబ్, అస్సాం, నాగాల్యాండ్, మణిపూర్, గోర్ఖాల్యాండ్ వగైరాల్లో గత 52 సంవత్సరాల్లో జరుగుతున్న జాతి పోరాటాలే దీనికి సాక్ష్యం.

## బోగస్ అంతర్జాతీయ సముదాయం పోషించిన పాత్ర

శ్రీలంక హిందూ మహాసముద్రంలో, అత్యంత ప్రముఖమైన ఒక వ్యూహాత్మక ప్రాంతంలో నెలకొని వున్న దేశం. హిందూ మహాసముద్రంలో 47 దేశాలు వున్నాయి. చుట్టూ ఎన్నో ద్వీపాలు వున్నాయి. ఈ ప్రాంతం పై అదుపు కోసం ప్రయత్నిస్తున్న దేశాలు ప్రధానంగా చైనా, అమెరికా/ఇండియాలు. డిగో గార్షియాలో అమెరికాకు నావల్ మరియు ఎయిర్ బేస్‌లు వున్నాయి. భారతదేశం హిందూ మహాసముద్రం చుట్టూ తన స్వంత ప్రాంతాలను కలిగి వుండడమే కాక, మాల్దీవుల మీద కూడా గణనీయమైన ప్రభావాన్ని కలిగి వుంది. చైనాకు మయన్మార్ సమీపాన గల కోకో ద్వీపాల్లో ఒక బేస్ వుంది.

హిందూ మహాసముద్రం ఒక కీలకమైన జలమార్గం. దీని గుండా ప్రపంచంలోని కంటేనర్లలో (భారీ నౌకలు) రవాణా అయ్యే సరుకుల్లో సగ భాగమూ, బల్క్ (టోకు) సరుకుల్లో మూడింట ఒక వంతూ, ఆయిల్ రవాణాలో మూడింట రెండు వంతులూ రవాణా అవుతుంటాయి. ఈ మార్గం ద్వారా పెట్రోలియం ఉత్పత్తులు భారీ ఎత్తున రవాణా అవుతుంటాయి.

అమెరికా 2007, మార్చి 5న శ్రీలంకతో పది సంవత్సరాల అక్విజిషన్ మరియు క్రాస్-సర్వీసింగ్ ఒప్పందాన్ని (ఎసిఎస్ఎ) చేసుకుంది. దీని ప్రకారం ఇతర విషయాలతో పాటు లాజిస్టికల్ సప్లయిలు, చమురు తిరిగి నింపుకునే (రీఫ్యుయలింగ్) సౌకర్యాలు కూడా దానికి ఒనగూడతాయి. అమెరికాకు ఇప్పటికే ట్రింకోమలిలో వాయిస్ ఆఫ్ అమెరికా ఇన్‌స్టాలేషన్ (నిర్మాణం) వుంది. దాన్ని నిఘా అవసరాల కోసం ఉపయోగించుకోవచ్చు.

ముందే పేర్కొన్నట్లుగా, 1987నాటి భారత-శ్రీలంక ఒప్పందం ప్రకారమే భారతదేశానికి ఈ కింది హామీ లభించింది – "*విదేశీ బ్రాడ్‌కాస్టింగ్ (ప్రసార) సంస్థలతో వున్న శ్రీలంక ఒప్పందాలను అది సమీక్షించి, శ్రీలంకలో వారు నిర్మించే ఏ నిర్మాణాలైనా గానీ కేవలం పబ్లిక్ బ్రాడ్‌కాస్టింగ్ కోసం తప్ప మిలటరీ, ఇంటలిజెన్స్ ప్రయోజనాల కోసం ఉపయోగపడకుండా వుండేలా హామీనిస్తుంది. ట్రింకోమలి గానీ, శ్రీలంకలోని ఇతర ఓడరేవులు గానీ భారతదేశ ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా ఏ దేశానికైనా గానీ మిలటరీ ప్రయోజనాలకు ఉపయోగపడకుండా వుండేలా హామీ పడుతుంది.*" అమెరికా, సోవియట్ సంఘర్షణ పరాకాష్టకు చేరుకుని వున్న సమయం అది. భారతదేశం సోవియట్ వైపు వున్నది. అప్పటినుండీ అంతర్జాతీయ సమీకరణలు మారాయి. ఇప్పుడు భారతదేశం ఈ ప్రాంతంలో అమెరికాకు ప్రధాన తొత్తుగా వ్యవహరిస్తున్నది.

1993 నుండి చమురును ప్రధానంగా దిగుమతి చేసుకునే దేశంగా వుండిన చైనా, చమురు వినియోగంలో అమెరికా తర్వాత రెండో స్థానంలో వుంది. 2000–2004 మధ్య ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు కోసం పెరిగిన డిమాండ్‌లో చైనా డిమాండే 40 శాతంగా వుంది. నిరంతరాయమైన ఆర్థిక ప్రగతి కై చైనాకు ఇంధన వనరులు చాలా కీలకమైనవి. అందుకని తన చమురు సప్లయిలకు కీలకమైన జలమార్గాలనూ, రవాణా మార్గాలనూ పొందడానికై చైనా తన ప్రయత్నాల్ని ముమ్మరం చేసింది. 2005 నాటి సునామీ బీభత్సం తర్వాత, చైనా గాల్‌ని పునర్నిర్మించడానికి 40 లక్షల డాలర్ల అదనపు 'సహాయా'న్ని అందించింది. ఎందుకంటే అక్కడ దానికి ఆయుధాలు సరఫరా చేసే నోరింగో ఆయుధ గోడౌన్ వుంది. 2007లో అది ఈ గోడౌన్‌ను మూసేసినప్పుడు మరింత చౌక ధరలకు ఆధునిక ఆయుధాలను పాలి టెక్నాలజీస్ నుండి సరఫరా చేయడానికి అంగీకరించింది. ఆ విధంగానే తర్వాత 2007 ఏప్రిల్‌లో పాలి టెక్నాలజీస్ శ్రీలంకకు 365 లక్షల డాలర్ల విలువ గల ఆయుధాలను సరఫరా చేసింది. కమ్యునికేషన్ల కోసం దేశవ్యాప్త ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను (అవస్థాపనా నిర్మాణాన్ని) నిర్మించడం కోసం చైనా ఇంటలిజెన్స్ వింగ్ అయిన ఎంఎస్ఎస్‌తో దగ్గరి సంబంధాల్లో వుండే చైనా

హువెయ్ కి 1500 లక్షల డాలర్ల కాంట్రాక్టును అప్పగించారు. తన ఆయిల్ ట్యాంకర్ల రక్షణకు హామీగా నిలిచేందుకు శ్రీలంక దక్షిణ కోస్తా ప్రాంతంలో హంబన్‌టోటా వద్ద ఒక ఓడరేవును నిర్మించడానికి కూడా చైనా శ్రీలంకతో ఒప్పందాన్ని ఖరారు చేసుకుంది. ఇటీవలే 2009 జూన్‌లో,

**నాలుగవ ఈళం యుద్ధం** ముగిసిపోయాక, అది నోరోచ్చోలై కోల్ పవర్ ప్రాజెక్టు కోసం 8910 లక్షల డాలర్ల ఒక ఒప్పందం పై సంతకాలు చేసింది. చైనా కంపెనీలకు ఒక ఆర్థిక జోన్‌ను కేటాయించి 33 సంవత్సరాల వరకూ వర్తించే ఒక ఒప్పందం పై సంతకాలు చేసుకున్నారు. హుయ్‌చిన్ హోల్డింగ్స్ లిమిటెడ్ రాబోయే మూడేళ్లలో మిరిగమా జోన్‌లో 280 లక్షల డాలర్ల మదుపుల్ని పెట్టబోతోంది. మొదటిసారిగా ఒక నిర్దిష్టమైన ప్రాంతాన్ని ఒక విదేశీ సంస్థకు అప్పగించారు, అదీ కొలంబోకి సమీపంలో. చైనా శ్రీలంకలోకి చొచ్చుకుని పోతోంది. అది అమెరికా–భారత కూటమికి ఆందోళనకరంగా మారింది.

తమ వ్యూహాత్మక భౌగోళిక–రాజకీయ (జియో–పొలిటికల్), ఆర్థిక ప్రయోజనాలకు అనుగుణంగా శ్రీలంకలోని తమిళ జాతి సమస్య పట్ల వైఖరిని తీసుకున్న ప్రధాన దేశాలు ఇవి. శ్రీలంక సైన్యం ఇక యుద్ధాన్ని ముగిస్తుండగా అమెరికా సామ్రాజ్యవాదులు 'అమాయకుల' హత్యల గురించీ, 'మానవ సంక్షోభం' గురించీ గోల చేశారు. 50 వేల మందికి పైగా పౌరుల మరణాలకు దారి తీసిన జాతి నిర్మూలన యుద్ధం 2008 సెప్టెంబర్ నుండి జరుగుతున్నప్పటికీ యుద్ధాన్ని అంతం చేయడానికి అది ఎటువంటి నిర్దిష్ట చర్యనూ చేపట్టలేదు. అది మానవ హక్కుల ఉల్లంఘన గురించీ, 'అమాయకుల' 'దుస్థితి' గురించీ మొసలి కన్నీరు కారుస్తోంది గానీ అదంతా తన ప్రయోజనాలకు భంగం కలిగించే ఎటువంటి చర్యనూ చేపట్టవద్దని అంటే చైనాని దరి జేరనివ్వవద్దని శ్రీలంక ప్రభుత్వాన్ని బెదిరించడానికి ముసుగు తప్ప మరొకటి కాదు. కానీ చైనా శ్రీలంకలోకి పెద్దెత్తున చొచ్చుకుపోతున్న కొద్దీ, అమెరికా తన వత్తిడిని పెంచుతూ పోతోంది. అప్పటికే శ్రీలంక అధ్యక్షుడు మహీందా రాజపక్షేకి సలహాదారుగా పని చేస్తుండిన (ఇప్పుడు చేయడం లేదు) ఒక అమెరికా లాయర్ అమెరికా కోర్టులో శ్రీలంక యుద్ధ నేరాల గురించి కేసు వేయడానికి ఫైల్ తయారు చేస్తుండినాడు. ఆసక్తికరంగా, మహీందా రాజపక్షే సోదరుడూ, శ్రీలంక రక్షణ సెక్రటరీ గొట్టెబోయ రాజపక్షేకీ, ఆర్మీ చీఫ్ ఫాన్‌సెకాకీ కూడా అమెరికా పౌరసత్వం వుంది. శ్రీలంకలో చైనాతో తనకున్న పోటీలో అమెరికా ఈ విషయాన్ని ఎప్పుడైనా గానీ శ్రీలంక ప్రభుత్వం పై వత్తిడి చేయడానికి ఉపయోగించుకోవచ్చు.

చైనా నయా–నాజీలకు అత్యాధునిక ఆయుధాలనూ, సహాయాల్నీ అందించడమే కాక, వేలాదిమంది పౌరుల్ని చంపినందుకు శ్రీలంకను ఖండిస్తూ ఐరాస సెక్యూరిటీ కౌన్సిల్ తీర్మానాన్ని జారీ చేసే ప్రయత్నాల్ని కూడా అది అడ్డుకుంది. భారతదేశం కూడా తీర్మానాన్ని వ్యతిరేకించడమే కాక దానికి వ్యతిరేకంగా ఓటు వేయడానికి కొన్ని ఇతర దేశాలతో కలిసి లాబీయింగ్ కూడా చేసి ఇదే పాత్రను నిర్వహించింది.

ఎన్ఎఫ్‌జెడ్‌లలో పౌరుల స్థితిగతులను పరిశోధించడానికి ఐరాస తన ప్రతినిధిగా విజయ్ నంబియార్‌ని పంపింది. ఇతగాడు శ్రీలంక ప్రభుత్వానిది ఏ మాత్రం తప్పు లేదన్నట్లుగా ప్రకటన చేశాడు. శ్రీలంక ప్రభుత్వానికి రక్షణ సంబంధిత విషయాల్లో అతని సోదరుడు సతీష్ నంబియార్ ఒక సలహాదారుగా వున్నాడనే విషయాన్ని ఇక్కడ పేర్కొనడం అసంగతంగా వుండబోదు. ఒక సోదరుడు జాతి విముక్తి పోరాటాన్ని నిర్దాక్షిణ్యంగా ఎలా అణచివేయాలో సలహాలు ఇస్తాడు, మరో సోదరుడు 'మానవ హక్కుల' ఉల్లంఘన ఎలా వుందో చూస్తాడు. జాతి ఊచకోత కాగానే పరిస్థితి ఎలా వుందో 'పరిశీలించడానికి' శ్రీలంక వచ్చిన ఐరాస సెక్రటరీ జనరల్ పైన కూడా సీరియస్ ఆరోపణలు వచ్చాయి. నిజానికి అతను అమాయకుల హత్యలనూ, శ్రీలంక మిలటరీ ఫాసిస్టులు చేసిన ఇతర యుద్ధ నేరాలనూ బయటకు రాకుండా కప్పెట్టాడు. వాస్తవానికి, ఎల్‌టిటిఇ టెర్రరిస్టుల పై శ్రీలంక ప్రభుత్వ విజయాన్ని పొగుడుతూ ఐరాస ఒక తీర్మానాన్ని ఆమోదించింది. జెనీవాలో ఐరాస కార్యాలయం ముందు ఒక ఈళం తమిళుడితో సహా 14 మంది తమిళులు ఆత్మాహుతి చేసుకున్నప్పటికీ వారు పట్టించుకోలేదు.

ప్రపంచవ్యాప్తంగా ప్రజాభిప్రాయాన్నీ, నిరసనల్నీ ఏ మాత్రం పట్టించుకోకుండా, ఈ ప్రతీఘాతుక శక్తులు అమాయకుల దారుణ ఊచకోతల్ని కొనసాగించడానికి ఒక్కటయ్యారు. అనేక సంవత్సరాలుగా పథకం ప్రకారం నిర్వహిస్తున్న జాతి నిర్మూలన కార్యక్రమాలకు బలవుతూ వస్తున్న ఈళం ప్రజలు ప్రత్యేక మాతృభూమికై, స్వేచ్ఛకై చేస్తున్న న్యాయమైన పోరాటాన్ని అణచడంలో నాగరిక సమాజానికి చెందిన ప్రజాస్వామిక నియమాలన్నిటినీ వీరంతా నిస్సిగ్గుగా వుల్లంఘించారు. ఇరాక్‌లోనూ, ఆఫ్ఘనిస్తాన్‌లోనూ, ఇప్పుడు పాకిస్తాన్‌లోని స్వాత్ ప్రాంతంలోనూ ఈ ప్రతీఘాతకులు ఇలాంటి ఊచకోతల్నే కొనసాగిస్తున్నారు. తమ వ్యాపార ప్రయోజనాల కోసం ఈ హంతకులు ఎంతటి హీనమైన నేరాలకైనా పాల్పడతారు అనడానికి ఇవన్నీ సాక్ష్యాలు. పైకి ఎటువంటి తేడాలు కనిపించినప్పటికీ, అవన్నీ కూడా తమ సామ్రాజ్యవాద/విస్తరణవాద ప్రయోజనాల్ని కొనసాగించుకోవడంలో ఆ ప్రాంతంలో వ్యూహాత్మకంగా ఎవరిది పై చేయి అవుతుందనే విషయంలోని తేడాలే తప్ప మరొకటి కాదు.

## ఎల్‌టిటిఇ ఓటమి - గుణపాఠాలు

జాతి విముక్తి పోరాటాన్ని మూడు దశాబ్దాలకు పైగా విజయవంతంగా నడిపిన ఎల్‌టిటిఇ నాలుగవ ఈళం యుద్ధంలో ఓటమి పాలవడమే కాక, తన బేసులన్నిటినీ కోల్పోయింది, దానికి చెందిన వేలాదిమంది సైనికులు మరణించారు, గాయపడ్డారు లేదా అరెస్టు అయ్యారు. తిరిగి ఒక దగ్గరకు చేరి, ప్రత్యేక మాతృభూమి కోసం పోరాటాన్ని కొనసాగించాలంటే వారికి చాలా సమయమే పడుతుంది. దోపిడీకీ, అన్యాయానికీ, అణచివేతకీ వ్యతిరేకంగా పోరాడేవారందరికీ, ముఖ్యంగా సాయుధ పోరాటం చేసే వారందరికీ ఎల్‌టిటిఇ నాయకత్వంలో నడిచిన యుద్ధం ఒక ఉత్తేజంగా వుండేది. ఎల్‌టిటిఇ ఓటమి తమిళ ఈళం ప్రజలకే కాక పీడకులకు వ్యతిరేకంగా సాయుధంగా పోరాడుతున్న వారందరికీ కూడా గొప్ప నష్టం. ఈ పోరాటానికి మద్దతుగా నిలిచి, సానుభూతిని చూపిన వారందరిలో ఇంత శక్తివంతమైన మిలిటెంట్ బలగం ఓటమి పాలవడం అనేది నిరాశా నిస్పృహల్ని కలిగించడం సహజమే. అందుకని ప్రపంచవ్యాప్తంగా అన్ని జాతుల ఉద్యమాలకూ భారతదేశంలోనూ, దక్షిణ ఆసియాలోనూ సాయుధ పోరాటం చేస్తున్న శక్తులకూ దాని ఓటమికి కారణాల్ని అర్థం చేసుకోవడం గుణపాఠాల్ని తీసుకోవడానికి ఎంతో అవసరం.

పరిగణనలోకి తీసుకోవాల్సినవిగా ఈ కింది ముఖ్యమైన పాయింట్లు వుంటాయనుకోవచ్చు:

1. ఎల్‌టిటిఇ మూడు దశాబ్దాలకు పైగా జాతి విముక్తి యుద్ధాన్ని నడుపుతుండిన ఒక మిలిటెంట్ సంస్థగా వుండింది. ఈ కాలమంతటా అనేక ఒడిదుడుకుల్ని అది ఎదుర్కొంది. ఇప్పుడు అది తన బేసులన్నిటినీ కోల్పోయింది. కానీ అది ఎన్నడూ, ఎంత కఠినమైన పరిస్థితుల్లో కూడా తన ప్రత్యేక 'తమిళ ఈళం' లక్ష్యం విషయంలో రాజీ పడింది లేదు. అయినప్పటికీ దాని సిద్ధాంతం, వర్గపునాది బూర్జువా స్వభావం కలిగినదే. ఇందువల్ల, అది తన చిరకాల ఆకాంక్ష అయిన తమిళ ఈళం మిత్రులకూ, శత్రువులకూ తేడాను చూడలేకపోయింది. తన స్వంత ప్రజల పట్లే దాని వైఖరిలో సమస్య వుండింది. తమిళ ఈళంలో భాగమైన ఉత్తర, తూర్పు శ్రీలంకలో నివసించే ఈళం తమిళులు, ముస్లింలు, శ్రీలంక మధ్య భాగంలో నివసించే తమిళులు, సింహళ ప్రజలూ, తమిళ ఈళం లక్ష్యం కోసం అన్ని రకాల సహాయాల్నీ అందించిన భారతదేశంలోని తమిళులూ, తమిళనాడులోని బూర్జువా పార్టీలూ, భారత ప్రభుత్వం, సామ్రాజ్యవాదులూ – ఈ విభిన్నమైన శక్తులన్నిటినీ అది బూర్జువా దృక్పథంతోటే చూసింది. సింహళ–బౌద్ధ జాతి ఉన్మాదంతో వ్యవహరించేటప్పుడు అది పాలకవర్గాలకూ, పీడిత ప్రజలకూ గల వర్గ బేధాలను పరిగణనలోకి తీసుకోకుండా సింహళ శ్రామిక ప్రజలను కూడా టార్గెట్ చేసింది. అప్పటికే జాతి ఉన్మాదం మీద ఆధారపడి ఉనికిని కాపాడుకుంటున్న శ్రీలంక పాలక వర్గాలకు, తమిళ వ్యతిరేక ఊచకోతల్ని రెచ్చగొట్టి, సింహళ ప్రజల్ని 'రక్షించే' పేరుతో తమిళుల మీద ఎటువంటి అత్యాచారాలనైనా చేయడానికీ, సింహళ ప్రజల్ని అసలైన సమస్యల నుండి పక్కదోవ పట్టించడానికీ అది పుష్కలమైన అవకాశాల్ని కల్పించింది. ప్రత్యేక మాతృభూమికై వారు చేస్తున్న పోరాటానికి సింహళ ప్రజల సానుభూతిని గెలుచుకోవడం సాధ్యం కాకపోయినప్పటికీ, జాతి ఉన్మాద సెంటిమెంట్లు ఆధిపత్యంలో వుండడం వల్ల అది అమాయకుల్ని చంపకుండా వుండాల్సింది. పై పెచ్చు, లంక సమ సమాజ్ పార్టీ (ఎల్ఎస్ఎస్‌పి) లాంటి సంస్థలు ఈళం ప్రజలకు గల విడిపోయే హక్కుతో సహా స్వయం నిర్ణయాధికార హక్కును ఎత్తిపట్టాయి కనక శ్రీలంక పాలకవర్గ పార్టీలకు వ్యతిరేకంగా, అది ఎంత బలహీనంగా అయినప్పటికీ, ఐక్య పోరాటం చేసే ఒక అవకాశం వుండింది. కానీ తన బూర్జువా జాతీయ దృక్పథం వల్ల ఎల్‌టిటిఇ ఎత్తుగడల్ని రూపొందించుకునేటప్పుడు ఈ పార్శ్వాల్ని పరిగణనలోకి తీసుకోలేదు. తన స్వంత ప్రజలతో సంబంధాల్లో కూడా అది వర్గ భేదాల్ని పరిగణనలోకి తీసుకోలేదు. ఇంకా సరిగ్గా చెప్పాలంటే శ్రామిక ప్రజలకూ, బూర్జువాలకూ విభేదాలు తలెత్తినప్పుడు అది బూర్జువాలకు మద్దతునిచ్చే వైఖరినే తీసుకుంది. అలాగే, అది విశాల ప్రజానీకం మద్దతుకంటే తమిళనాడులోని బూర్జువావర్గం, బూర్జువా పార్టీల మద్దతును కూడగట్టుకోడానికి ఎక్కువ కృషి చేసింది. కార్మికులు, రైతాంగం, విద్యార్థులు, యువజనులు, పెటీ బూర్జువా వర్గం, మేధావులు మొదలైన విశాల ప్రజానీకం తమకు గల తమిళ జాతి సెంటిమెంట్ల రీత్యా తమిళులకు ప్రత్యేక మాతృభూమి అనే న్యాయమైన ఆశయాన్ని ఎత్తిపడుతూ తమ మద్దతును స్వచ్ఛందంగా అందించారు. తమిళనాడు ప్రజలూ, విప్లవకారులూ, ఇతర ప్రజాస్వామిక శక్తులూ ఎల్‌టిటిఇతో సహా ఈళం పోరాటానికి ఎటువంటి ఊగిసలాట లేకుండా మద్దతును అందించారు. కానీ ఎల్‌టిటిఇ భారతదేశంలోని మావోయిస్టు సంస్థలతో ఎటువంటి సంబంధాలూ కలిగి వుండరాదని తన కార్యకర్తలకు ఖచ్చితమైన ఆదేశాలు కూడా ఇచ్చింది. అంతర్జాతీయ స్థాయిలో కూడా ఇదే కథ. ఎల్‌టిటిఇ ప్రపంచవ్యాప్తంగా గల ప్రవాస తమిళులలో ఒక బలమైన నెట్‌వర్క్‌ను నిర్మించింది. కానీ పోరాడే ప్రజలతో గానీ, సంస్థలతో గానీ దగ్గరి సంబంధాల్ని కలిగి వుండడానికి గానీ, వారి మద్దతును పొందడానికి గానీ అది ఎటువంటి సీరియస్ ప్రయత్నాల్నీ చేయలేదు. బదులుగా అది సామ్రాజ్యవాదుల ప్రభుత్వాల లేదా ప్రభుత్వాలలోని ప్రభావం గల వ్యక్తుల మద్దతును సంపాదించుకోడం పై కేంద్రీకరించింది. అది కేవలం జాతి వేర్పాటు (ఎక్స్‌క్లూసివిస్ట్)

దృక్పథం మాత్రమే కాదు, ప్రజలకంటే బూర్జువాలకే ప్రాముఖ్యతనిచ్చే వర్గ దృక్పథమే అది. సైద్ధాంతికంగా మా-లె-మా తన ప్రయోజనాలకు విరుద్ధమైనదని ఎల్‌టిటిఇకి చాలా స్పష్టత వుండింది. ఒకప్పుడు అది 'సోషలిస్టు తమిళ ఈళం' అనే నినాదాన్ని ఇచ్చింది. కానీ స్వల్ప కాలంలోనే అది తన వర్గ ప్రయోజనాలకు వ్యతిరేకమైనది కనక దాన్ని వెనక్కి తీసుకుంది.

2. ఎల్‌టిటిఇ జాతి విముక్తికై తన సాయుధ పోరాటాన్ని ఒక గెరిల్లా బలగంగా, అతి తక్కువమంది నిబద్ధత కలిగిన కార్యకర్తలతో మొదలుపెట్టింది. 1983లో పెద్ద ఎత్తున తమిళ వ్యతిరేక ఊచకోతలు జరిగిన "బ్లాక్ జులై" సమయంలో దాని బలం కేవలం ముప్ఫైమంది కార్యకర్తలు మాత్రమే. కానీ నాలుగవ ఈళం యుద్ధం మొదలయ్యే సమయానికి దాని బలం 30-40 వేల మధ్య వున్నది. శ్రీలంక మిలటరీ అధికారికంగా 22 వేల మంది ఎల్‌టిటిఇ గెరిల్లాలు చనిపోయారనీ, మరో పది వేలమంది గాయపడ్డమో, అరెస్టు కావడమో లేక యుద్ధం చివరి దశలో లొంగిపోవడమో జరిగిందనీ ప్రకటించింది. రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకోవడానికి పోరాడే ఏ సంస్థ అయినా శత్రువు నుండి భూభాగాన్ని లాక్కుని, తన/ప్రజా పాలనను నెలకొల్పాలి. కాబట్టి, గెరిల్లా యుద్ధం నుండి స్థావర యుద్ధంగానూ, గెరిల్లా సైన్యం నుండి రెగ్యులర్/సంప్రదాయ సైన్యంగానూ అది మారుతుంది. **నాలుగవ ఈళం యుద్ధం** మొదలవ్వక ముందు 2006 జులైలో ఎల్‌టిటిఇ శ్రీలంక ఉత్తర, తూర్పు ప్రాంతంలో 16 వేల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని తన అధీనంలోకి తెచ్చుకుని, తన స్వంత పౌర, మిలటరీ పరిపాలనను ఈ ప్రాంతాల్లో స్థాపించింది. తర్వాత నుండి అది క్రమంగా మూడేళ్ల కాలంలో తన భూభాగం పై అదుపును కోల్పోతూ వచ్చింది. ఒక సంవత్సరం తర్వాత 2007 జులైలో తొప్పిగలలో ఓటమి పాలయ్యాక అది తూర్పు ప్రావిన్స్‌లోని ట్రింకోమలి పై తన పట్టును పూర్తిగా కోల్పోయింది. ప్రభుత్వం వెంటనే అక్కడ ఎన్నికల ప్రహసనాన్ని నిర్వహించి తన ఏజెంటు, రెనెగేడ్ (ద్రోహి) అయిన కరుణ పార్టీని ప్రావిన్సియల్ ప్రభుత్వంలో కూచోబెట్టింది. తూర్పు ప్రావిన్సుని స్వాధీనం చేసుకున్నాక శ్రీలంక సైన్యం ఉత్తర ప్రావిన్స్ పై తన దాడిని ఎక్కుబెట్టింది. 2007 సెప్టెంబర్ నుండి ఎల్‌టిటిఇ శ్రీలంక సైన్యానికి తన భూభాగాన్ని ఒక్కొక్కటిగా కోల్పోతూ వచ్చింది. ఈ మొత్తం కాలంలో ఎల్‌టిటిఇ తన భూభాగాల్ని కోల్పోయినప్పటికీ తన స్థావర యుద్ధం విధానాన్నే వదలకుండా పట్టుకుని వుండిపోయింది. ఆ విధంగా మరింత బలహీనపడి, శత్రు దాడులకు గురయ్యే ప్రమాదం పెరుగుతూ పోయింది. అప్పుడు కూడా అది తన స్థావర యుద్ధ పద్ధతిని విడనాడి తిరిగి గెరిల్లా యుద్ధ తంత్రానికి మరలలేదు. స్థావర యుద్ధంలో వున్న సూత్రం ఏంటంటే ఒక ప్రాంతాన్ని కోల్పోకుండా వుండడం ద్వారా గానీ, లేదా శత్రువునుండి ఒక ప్రాంతాన్ని కైవసం చేసుకోవడం ద్వారా గానీ విజయం సిద్ధిస్తుంది. ఒకసారి ఆ అనుకూలతను కోల్పోయాక, స్థావర యుద్ధాన్నే కొనసాగించడం వృథా. తద్వారా మిగిలిన పొజిషన్ల మీద శత్రువు తన దాడిని కేంద్రీకరించడానికి మరింత అవకాశం కల్పించడమే అవుతుంది. శత్రువు తన దాడిని కేంద్రీకరిస్తున్నప్పుడు ఏరియా ఆఫ్ ఆపరేషన్ (తాము తిరిగే ప్రాంతాన్ని) ని విస్తరించి, గెరిల్లా పద్ధతులను అనుసరించడానికి బదులుగా, అది తన శక్తులను ప్రజలతో సహా మరింత మరింత తక్కువ ప్రాంతంలోనికి రిట్రీట్ చేస్తూ (వుపసంహరించుకుంటూ) వచ్చింది. ఈ ఎత్తుగడ ఆత్మహత్యా సదృశమైనది, ఎందుకంటే సైనిక విన్యాసాలు చేయడానికి తగినంత ప్రాంతమే కరువైపోతుంది. ఏమీ లేని దగ్గర నుండి మొదలై అత్యున్నత స్థాయి యుద్ధాన్ని ఎల్‌టిటిఇ అభివృద్ధి పరిచినప్పటికీ, యుద్ధ పరిస్థితులను బట్టీ, యుద్ధ అవసరాలను బట్టీ ఒక యుద్ధరూపం నుండి మరో యుద్ధరూపానికి మారే వెసులుబాటును (ఫ్లెక్సిబిలిటీ) ఎల్‌టిటిఇ చేపట్టలేదు. వివిధ రకాల యుద్ధతంత్ర రూపాల్లో పోరాడిన విస్తృతమైన అనుభవం వున్నప్పటికీ (గెరిల్లా, చలన, స్థావర యుద్ధతంత్రాలు) అది ఎందుకు తప్పటడుగు వేసింది? పౌరుల నష్టాలు పెరుగుతున్న కొలదీ అంతర్జాతీయ సముదాయం, అంటే సామ్రాజ్యవాద, భారత ప్రభుత్వాలు శ్రీలంక ప్రభుత్వాన్ని జాతి నిర్మూలన యుద్ధాన్ని ఆపేయమని వత్తిడి చేస్తాయని వారు ఆశించారు. కానీ మనం ముందే చూసినట్లుగా ఈ ప్రతీఘాతుకులందరూ తమ ప్రయోజనాల్ని నెరవేర్చుకోడంలోనే ఎక్కువ ఆసక్తిని కలిగి ఉన్నారు. వారిలో ఎవరికీ నిజంగా ప్రజల బాధల పట్ల అక్కర లేదు. జాతి అణచివేతకు వ్యతిరేకంగా ఒక గౌరవప్రదమైన ఒప్పందాన్ని చేసుకోడంలో వారికి సహాయం చేద్దామని అసలు లేదు. ఎల్‌టిటిఇ చీఫ్ ప్రభాకరన్ 1993లో ఒకసారి ఇలా అన్నాడు, "*ఈ ప్రపంచంలోని ప్రతి దేశం తన స్వంత ప్రయోజనాల్నే ముందుకు తీసుకెళ్తుంది. ప్రస్తుత ప్రపంచ వ్యవస్థను నిర్ణయించేవి ఆర్థిక, వ్యాపార ప్రయోజనాలే తప్ప నైతిక న్యాయ చట్టాలో, ప్రజల హక్కులో కాదు. అంతర్జాతీయ సంబంధాలూ, దేశాల మధ్య దౌత్య సంబంధాలూ ఇటువంటి ప్రయోజనాల చేతనే నిర్ణయించబడతాయి. అందువల్ల అంతర్జాతీయ సముదాయం మా లక్ష్యం యొక్క నైతిక సాధికారతను వెంటనే గుర్తిస్తుందని మేం ఆశించలేం. వాస్తవానికి, మా పోరాట విజయం మా మీద ఆధారపడి వుంటుంది తప్ప, ప్రపంచం మీద కాదు. మా విజయం మా కృషి మీద, మా స్వంత బలం మీద, మా దృఢనిశ్చయం మీద ఆధారపడి వుంటుంది...*" సామ్రాజ్యవాదుల మీద, విప్లవ ప్రతీఘాతుక శక్తుల మీద దరిదాపుగా సరైన అవగాహనే వున్నప్పటికీ, ఎల్‌టిటిఇ దాన్ని ఆచరణలోకి తేవడంలో విఫలమైంది.

3. ఎల్‌టిటిఇ శ్రీలంక ప్రభుత్వానికి వ్యతిరేకంగా, గత మూడు దశాబ్దాలుగా రాజీ లేని జాతి విముక్తి పోరాటాన్ని చేస్తూ వస్తోంది. ఈ పోరాటం శ్రీలంక దళారీ పాలక వర్గాలకు వ్యతిరేకంగా ఎక్కుపెట్టినది అయినప్పటికీ, వస్తుగతంగా అది సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఎక్కుపెట్టబడినది కూడా. కానీ ఎల్‌టిటిఇకి తన జాతి విముక్తి పోరాటంలో ఎన్నడూ సామ్రాజ్యవాద వ్యతిరేక దృక్పథం (ఓరియంటేషన్) గానీ, కార్యక్రమం గానీ లేకుండింది. స్వతంత్ర, స్వయం సమృద్ధ తమిళ ఈళంను సాధించడానికి అది రూపొందించిన కార్యక్రమం దళారీ పాలకుల నుండి దాన్ని సాధించడానికి వుద్దేశింపబడినదే తప్ప సామ్రాజ్యవాద దోపిడీ నుండీ, అణచివేత నుండీ విముక్తి కావడానికి ఉద్దేశింపబడింది కాదు. అంతే కాదు, అది సామ్రాజ్యవాద దేశాలను తమిళ ఈళంకి మిత్రులుగా పరిగణిస్తూ, తమ పోరాటానికి వారి మద్దతును సంపాదించడానికి ఎల్లప్పుడూ ప్రయత్నిస్తూ వచ్చింది. ఇటీవలి యుద్ధంలో కూడా అది ప్రపంచ ప్రజల నెంబర్ వన్ శత్రువూ, శ్రీలంకతో సహా ప్రపంచవ్యాప్తంగా విప్లవ ప్రతీఘాతుక పాలక వర్గాల నాయకుడూ అయిన అమెరికా సామ్రాజ్యవాదం, తమను ఆదుకోడానికి ముందుకొస్తుందని చివరి నిమిషం వరకూ ఆశిస్తూ వుండిపోయింది. దాంతో ఇది తమిళ ప్రజల్లోనూ, గెరిల్లాలలోనూ సామ్రాజ్యవాద వ్యతిరేక చైతన్యాన్ని మొద్దుబార్చింది.

4. ఈళం విముక్తి యుద్ధం గెరిల్లా యుద్ధతంత్రం నుండి స్థావర యుద్ధతంత్రంగా మారడంతో ఆధునిక, అత్యాధునిక ఆయుధాల మీద వారు ఆధారపడడం విపరీతంగా పెరిగిపోయింది. అది తన సరఫరాల కోసం ప్రధానంగా సామ్రాజ్యవాద దేశాల మీదా, అంతర్జాతీయ ఆయుధ మార్కెట్టు మీదా ఆధారపడింది. అందుకని అది ఈ దేశాల్లో అధికారంలో ఉన్నత స్థానాల్లో వున్నవారితో లాబీయింగ్ చేసేది. దీన్ని గుర్తించి, శ్రీలంక అధ్యక్షుడు రాజపక్షే తన దౌత్య సంబంధాల్ని వుపయోగించుకుని విజయవంతంగా ఎల్‌టిటిఇకి జరుగుతున్న ఆయుధాల సరఫరాని ఆపేయించాడు. అలాగే ఈళం పోరాటానికి యూరోప్, ఉత్తర అమెరికాల్లోని ప్రవాసులనుండి అందుతున్న నిధులను కూడా ఆపేయించారు. ఫాసిస్టు రాజపక్షేకి ఆ దేశాలు 'టెర్రరిజం పై యుద్ధం' లో సహాయం చేసినప్పుడు సామ్రాజ్యవాద దేశాల మీద ఇలా ఆధారపడ్డం అనేది ఎల్‌టిటిఇకి హానికరంగా పరిణమించింది. ఆర్థిక, రాజకీయ వ్యవహారాల్లోనే కాక, మిలటరీ సరఫరాలలో కూడా స్వయం సమృద్ధిని సాధించడం విప్లవ ప్రతీఘాతుక పాలకవర్గాల మీద పోరాడే గెరిల్లాలకు ఎంతో ఆవశ్యకమైనది.

5. ఐక్య సంఘటన విషయంలో దానికి చాలా లోపపూరితమైన అవగాహన వుండింది. అది ఉమ్మడి శత్రువుకు వ్యతిరేకంగా కలుపుకురాగల్గిన శక్తులన్నిటినీ కలుపుకోవడంలో విఫలమైంది. నిజానికి దాని వైఖరి శ్రీలంక సైన్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్న శక్తులన్నింటినీ ఐక్యం చేయడానికి వ్యతిరేకంగా వుండింది. ఆధిపత్యం కోసం, నాయకత్వ స్థానం కోసం అది ఇతర పెటీ–బూర్జువా మిలిటెంట్ గ్రూపులను (వీటిలో చాలా గ్రూపులు శ్రీలంక ప్రభుత్వానికో, భారత ప్రభుత్వానికో ఏజెంట్లుగా తయారయ్యాయి) నిర్మూలించడమే కాక, ప్రత్యేక తమిళ ఈళం కొరకు పోరాడుతున్న నిజమైన శక్తులను కూడా అది నిర్మూలించింది. మా–లె–మా సిద్ధాంతం కలిగి, నూతన ప్రజాస్వామిక కార్యక్రమం గల నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ తమిళ ఈళం (ఎన్ఎల్ఎఫ్‌టి), పీపుల్స్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ తమిళ ఈళం (పిఎల్ఎఫ్‌టి), ప్రొలిటేరియన్ వాన్‌గార్డ్ ఆర్గనైజేషన్ (ప్రోవో) వంటి విప్లవ శక్తులను తమిళ ప్రాంతాల్లో పని చేయడానికి అది అనుమతించ లేదు. వారిని తమ కార్యకాలాపాలు బంద్ చేసుకోమనైనా చెప్పారు లేదా హత్యలు గావించారు.

6. తమిళ ఈళంలోని మూడు ప్రాంతాలలోని, అంటే జాఫ్నా, వన్ని, తూర్పు ప్రాంతాల్లోని ప్రాంతీయ భేదాల్ని, ముఖ్యంగా ఉత్తర ప్రాంతానికీ, తూర్పు ప్రాంతానికీ వున్న భేదాల్ని అది పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో కరుణ వంటి ద్రోహులు ఈ సెంటిమెంటును వుపయోగించుకుని తూర్పు ప్రాంతంలోని ప్రజల్ని ఎల్‌టిటిఇకి వ్యతిరేకంగా తయారు చేయగలిగారు.

7. ముస్లింలతో తప్పుగా వ్యవహరించడంతో అది తమిళ ఈళంలోనే భాగమైన ముస్లిం సముదాయాన్ని వారికి వ్యతిరేకంగా నిలిపింది. 1990 అక్టోబర్‌లో 28 వేల మంది ముస్లింలను కొంపా బేడా సర్దుకోమని జాఫ్నానుండి బలవంతంగా తరిమివేయడం తమిళ ఈళం పోరాటం పై తీవ్రమైన దుష్ప్రభావాన్ని వేసింది. ప్రజల్ని చీలదీయడానికి అవకాశం కోసం ఎల్లప్పుడూ ఎదురు చూసే పాలకవర్గాలు తమిళులకూ, ముస్లింలకూ మధ్యన శాశ్వతంగా ఒక చీలకను సృష్టించారు. ముస్లింలోని కులీన వర్గం శ్రీలంక పాలకవర్గాలతో రాజీపడి ముస్లిం జనాభాలోని గణనీయమైన భాగాన్ని వారి నుండి దూరం చేశారు.

8. మావోయిస్టుల సూత్రం అయిన "ప్రజలే చరిత్ర నిర్మాతలు" కి భిన్నంగా, ఎల్‌టిటిఇ దృక్పథం "వీరులే చరిత్ర నిర్మాతలు" అనేది. దీనిని అనుసరించే వారు యుద్ధాన్ని అభివృద్ధి చేయడానికి, ప్రజాయుద్ధాన్ని అభివృద్ధి చేసే మావోయిస్టు పద్ధతికి భిన్నంగా బూర్జువా పద్ధతుల్ని ఎంచుకున్నారు. ఉదాహరణకు, అత్యంత శక్తివంతమైన సూపర్ పవర్ అమెరికా సామ్రాజ్యవాదానికీ, దాని తొత్తుల పాలనకూ వ్యతిరేకంగా జాతి విముక్తి యుద్ధంలో కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో మహత్తర వియత్నాం ప్రజలు "సాయుధ ప్రజా

సముద్రంలో" శతృవును ముంచెత్తారు. ఈళం విముక్తి యుద్ధంలో ప్రజలు ఎల్‌టిటిఇ చేస్తున్న యుద్ధాన్ని కేవలం సమర్ధించేవారిగా వుండిపోయారు. మూడున్నర దశాబ్దాల అంతర్యుద్ధంలో ప్రజలు ఎన్నో అకృత్యాలను సహిస్తూ వచ్చినప్పటికీ, సర్వసాధారణ బూర్జువా దృక్పథాన్ని అనుసరిస్తూ ఎల్‌టిటిఇ శ్రీలంక సైన్యానికి వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో ప్రజల్ని సాయుధం చేయలేదు. ఎంత సుదీర్ఘమైనదైనా గానీ, ఎంత మిలిటెంట్‌దైనా గానీ పోరాటాన్నీ, చరిత్రనీ నిర్మించేది ప్రజలే, ప్రజలు మాత్రమే అనే ప్రపంచవ్యాప్త పోరాట ప్రజల అనుభవాల్లోని చారిత్రక సత్యాన్ని గ్రహించడంలో అది విఫలమైంది.

## ముగింపు

ఇన్ని పొరపాట్లూ, పరిమితులూ వున్నప్పటికీ ఎల్‌టిటిఇ ఇప్పటివరకూ రాజీ లేకుండా పోరాడుతూ వచ్చింది. అది వేలాదిగా తన నాయకులనూ, కార్యకర్తలనూ ఆశయం కోసం త్యాగం చేసి ఒక ఉజ్వలమైన సంప్రదాయాన్ని నెలకొల్పింది. ఇటీవలి యుద్ధంలో ఎల్‌టిటిఇ ఓటమి వారి సుదీర్ఘ పోరాటంలో ఒక వెనుకంజ అనేది నిస్సందేహం. కానీ మూడు దశాబ్దాల సాయుధ పోరాటం, ప్రత్యేక తమిళ ఈళం మాతృభూమి గురించి ప్రజల న్యాయమైన ఆకాంక్షలూ, వారి త్యాగాలూ వృథా పోవు. శ్రీలంక ప్రభుత్వం ఒక పెద్ద విజయాన్ని సాధించి, ఎల్‌టిటిఇనీ, తద్వారా జాతి విముక్తి పోరాటాన్నీ బలహీనపరచినప్పటికీ, ఇటువంటి ఉద్యమాలు రావడానికి గల (భౌతిక) పరిస్థితులు మరింత సీరియస్‌గా ఇప్పటికీ కొనసాగుతున్నాయి. అంతే కాదు, వారు చివరి వరకూ వీరోచితంగా పోరాడారు తప్ప శత్రువు ముందు మోకరిల్లడమో, లొంగిపోవడమో చేయలేదు. గతంలోని తప్పుల నుండి నేర్చుకుని ఆయుధం పట్టడానికి ఇది మరో కొత్త తరాన్ని ఉత్తేజపరుస్తుంది.

యుద్ధం ముగిసిన రెండు నెలల తర్వాత కూడా మూడు లక్షలకు పైగా తమిళ ప్రజలు ఇప్పటికీ ఎన్‌ఎఫ్‌జెడ్‌లలో కునారిల్లుతున్నారు. ఇవి నాజీ కాన్‌సంట్రేషన్ క్యాంపులకంటే అధ్వాన్నంగా వున్నాయి. నేటికీ కూడా, స్వతంత్ర మీడియా వక్తులకు గానీ, అంతర్జాతీయ ఎయిడ్ ఏజెన్సీలకు గానీ ఆ క్యాంపులను సందర్శించడానికి అనుమతి ఇవ్వలేదు. ఈ క్యాంపులనుండి బైటకు వెలువడుతున్న వార్తలు అక్కడి తమిళులు బలవంతంగా అనుభవించాల్సి వస్తున్న ఘోరమైన పరిస్థితులను వివరిస్తున్నాయి. యువతీ యువకులను పథకం ప్రకారం వారి కుటుంబ సభ్యుల నుండి విడదీశాక వారు జాడ తెలియకుండా పోతున్నారు. తమ ఇళ్లకు తిరిగి పంపించాలని వారు పదే పదే చేస్తున్న డిమాండ్‌ను ఇప్పటికీ ఆమోదించడం లేదు. ఆహారం, నీరు, పరిశుభ్రత, ఇతర మౌలిక వసతులను ప్రజలకు అందజేయడం లేదు. పాలస్తీనాలో జియోనిస్టులు చేసినట్లుగా, రాజపక్షే ప్రభుత్వం తమిళ ప్రాంతాలను సింహళ ఆవాసాలు (సెటిల్‌మెంట్లు)గా మార్చడానికి పథకం వేస్తోంది. శ్రీలంక ఆర్మీ చీఫ్ శరత్ ఫొన్‌సెకా ఇప్పుడిక తమిళులు లంకలో రెండో శ్రేణి పౌరులుగా నివసించడానికి సిద్ధం కావాలని బహిరంగంగా ప్రకటించాడు.

తమ తప్పులనుండి నేర్చుకుంటూ తమిళులు, కేవలం జాతి అణచివేత, వేధింపుల నుండే కాక వర్గ దోపిడీ, అణచివేతల నుండి కూడా తమను తాము విముక్తి చేసుకునే లక్ష్యాన్ని సాధించేవరకూ పోరాడి తీరతారు. ప్రపంచవ్యాప్తంగానూ, భారతదేశంలోనూ అన్ని రకాల ప్రగతిశీల, ప్రజాస్వామిక, విప్లవకర ప్రజానీకం ప్రత్యేక మాతృభూమికై శ్రీలంక తమిళ ప్రజల న్యాయమైన పోరాటానికి మద్దతునిస్తూనే వుంటారు. ★

***('పీపుల్స్ ట్రూత్' ఆగస్టు 2009 సంచికలోని వ్యాసానికి అనువాదం)***

---

**"విప్లవానంతరం కమ్యూనిస్టు పార్టీ ఒక విధానంగానే మహిళ నెత్తి నుంచి కుటుంబ చాకిరీ భారాన్ని తొలగించాల్సి వుంటుంది. కానీ ఇది పురుషులు సహితం ఇంటి చాకిరిలో పాలుపంచుకోవాలని చెప్పడం ద్వారానే కాదు, ఆమెను ఇంటి చాకిరి యాతన నుంచి బయటపడవేసి ఆర్థిక వ్యవస్థనూ, సామాజిక ఆర్థిక రంగంలో ఆమెను సహితం భాగస్వామిని చేయడం ద్వారా జరగాలి. ఇంటి నాలుగు గోడల మధ్యనే పరిమితం అవుతూ ఇంటి చాకిరీకి కట్టడి అయిపోయిన మహిళను ఆ చాకిరి యాతన నుంచి పూర్తిగా విముక్తి చేయాలి. అప్పుడు మాత్రమే సామాజిక ఉత్పత్తిలో మహిళల భాగస్వామ్యం అనేది అర్థవంతం కాగలుగుతుంది. పురుషునితో సమానంగా సాంఘిక సమానత్వాన్ని సాధించడానికి ఆమెకు ప్రోత్సాహకరంగా వుంటుంది."**

'మహిళా సమస్య పట్ల మన దృక్పథం' నుంచి

# నాల్కో దాడిలో వీరోచితంగా పోరాడి అమరుడయిన

# కామ్రేడ్ రాపోలు స్వామికి విప్లవ జోహార్లు!

## నాల్కో అమరుల ఆశయాన్ని చివరి వరకు కొనసాగిద్దాం!!

భారతదేశంలో అతిపెద్ద దోపిడీ సంస్థలైన నవరత్న కంపెనీల్లో నాల్కో కంపెనీ ఒకటి. కోరాపుట్ జిల్లాలోని దామన్‌జోడి పట్టణంలో వుందిది. అనేక ప్రాంతాల్లో ఆదివాసీ పీడిత ప్రజల నివాసాలను ఖాళీ చేయించి నిర్వాసితులను చేస్తూ, గనులను వెలికితీసి పట్టుకెళ్లి దళారీ నిరంకుశ బూర్జువా వర్గాలకు కోట్లాది ఆస్తులను సమకూర్చుతున్నది నాల్కో కంపెనీ. ఈ కంపెనీకి, గనులకు రక్షణగా వున్న సి.ఐ.ఎస్.ఎఫ్ పోలీస్ బలగాలపై దాడులు చేసి, ఆయుధాలు స్వాధీనం చేసుకునే లక్ష్యంతో 2009, ఏప్రిల్ 12న రాత్రి తొమ్మిది గంటల సమయంలో పి.ఎల్.జి.ఎ.అత్యంత సాహసోపేతంగా దాడి చేసింది. మూడు అసాల్ట్ టీంలు ఈ దాడిలో పాల్గొన్నాయి. సుదీర్ఘంగా సాగిన సమరంలో కామ్రేడ్స్ కీర్తి, రఘు, సుక్‌రాంలతో పాటు 3వ అసాల్ట్ టీంలో సభ్యుడిగా వున్న కామ్రేడ్ రాపోలు స్వామి (రాజు, దామోదర్) కూడా వీరమరణం పొందాడు.



కామ్రేడ్ రాజు నల్లగొండ జిల్లాలోని వలిగొండ మండలం, దాసిరెడ్డి గూడెంలో దళిత కుటుంబంలో 25 సంవత్సరాల క్రితం జన్మించాడు. ఆ గ్రామంలోని పేదరికం అనుభవిస్తున్న మెజార్టీ దళిత కుటుంబాల్లో కామ్రేడ్ స్వామి కుటుంబం ఒకటి. అన్ని కుటుంబాల వలెనే భూస్వాముల భూముల్లో కూలి పని చేసి వారి కుటుంబం కూడా జీవనం సాగించేది. కామ్రేడ్ రాజుకు నలుగురు తమ్ములు, ముగ్గురు అక్కా చెల్లెల్లున్నారు. గత సంవత్సరం తన తండ్రి చనిపోయాడు.

దాసిరెడ్డి గూడెంలో సి.పి.ఎం., బి.జె.పి. ఉంటాయి. దళితులు సి.పి.ఎం వైపు ఆకర్షితులై వున్నారు. బి.జె.పి.కి, సి.పి.ఎం.కి తరచుగా గొడవలు జరుగుతుంటాయి. ఎ.పి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పోరాటాలు ముఖ్యంగా ఆలేరు, వరంగల్ జిల్లాల పోరాటాల ప్రభావం వల్ల ఈ గ్రామ యువత పీపుల్స్‌వార్ పార్టీ రాజకీయాల ప్రభావానికి లోనయింది. 1996-1997 నాటికి ఆ ప్రాంతంలో ఆర్గనైజేషన్ బలంగా కొనసాగడం వలన విద్యార్థులూ, యువత నిర్మాణాల్లోకి వచ్చారు. వందలాది ఎకరాలు కలిగిన భూస్వాముల భూముల్లో ఎర్రజెండాలు ఎగురవేయడం, బి.జె.పి మతోన్మాద దొంగలను నడి వీధుల్లో విచారించి, వారికి దేహశుద్ధి చేయడం వంటి ఘటనలు కామ్రేడ్ స్వామి నాయకత్వంలో జరిగాయి. ఇంటర్మీడియట్ చదువుతూనే రహస్యంగా పోరాటాల్లో పాల్గొంటూ మిలీషియా నిర్మాణాల్లో చురుగ్గా పాల్గొన్నాడు. ఈ క్రమంలో ఒకసారి అరెస్టు అయి 20 రోజులు పోలీసు రిమాండ్‌ను అనుభవించాడు.

చర్చల సమయంలో ప్రజలను బహిరంగ సభలకు విస్తృతంగా కదిలించి, అనంతరం పూర్తికాలం పార్టీ సభ్యుడిగా విప్లవంలోకి అడుగు పెట్టాడు. అప్పటి ఎ.పి సెక్రటరీకి, ఆ తర్వాత కామ్రేడ్ మాధవ్‌కు ప్రొటెక్షన్‌గా వున్న ప్లటూన్‌లో సభ్యుడిగా కొద్ది కాలం పని చేశాడు. పనుల రీత్యా బయటికి వెళ్ళి తిరిగి వచ్చే క్రమంలో ఎన్‌కౌంటర్ జరిగి పార్టీ కాంటాక్టు తప్పిపోయినా, వున్నత చైతన్యంతో ఎదో ఒక పని చేసుకుంటూ రాచకొండ రాజు(అమరుడు)ను కాంటాక్టు చేసి పార్టీలోకి తిరిగి రాగలిగాడు. పి.ఎల్ నిర్మాణంలో వుండి నల్లమల అడవుల్లో, గెరిల్లా జీవితంలో శ్రమకోర్చి చేసే పనుల్లో చొరవతో పాల్గొని తోటి గెరిల్లాల అభిమానాన్ని చూరగొన్నాడు. ఎన్‌కౌంటర్‌లో నిబ్బరంగా నిలబడడం, శత్రువును ఎదుర్కోవడంలో మెదటి నుంచీ మంచి ధైర్యంగా వుండేవాడు. ఒడిషాలోని గజపతి జిల్లాలో ఆర్. ఉదయగిరి రెయిడ్‌లో పాల్గొనడం కొరకు ఎ.పి. నుంచి వచ్చిన కామ్రేడ్ స్వామి దాడి తర్వాత, ఎ.ఒ.బి.లోని శ్రీకాకుళ-కోరాపుట్ ఉద్యమంలో భాగం అయ్యాడు. ఎ.ఒ.బి.లో తను రాజు అనే పేరుతో ప్రజలకూ, పార్టీ శ్రేణులకూ పరిచయమయ్యాడు.

కామ్రేడ్ రాజుకు మిలిటరీ రంగంలో, టెక్నికల్ (కమ్యూనికేషన్) రంగంలో మంచి ప్రావీణ్యం వుంది. ఆర్.ఉదయగిరి, నయాగఢ్ వంటి దేశవ్యాప్తంగా మంచి ప్రభావం వేసిన దాడుల్లో అసాల్ట్ బ్యాచ్‌లో వుండి దాడుల విజయానికి సాహసోపేతంగా పోరాడాడు. నయాగఢ్ రెయిడ్ అనంతరం గోసామా అడవుల్లో జరిగిన దాడిని హెూరా హెూరీ కాల్పులతో తిప్పికొట్టి శత్రువును నిర్మూలించడంలో మంచి పాత్ర పోషించాడు. పార్టీ చేపట్టిన కేంద్రీకృత దాడుల్లో తప్పని సరిగా ఎంపిక చేసుకోదగిన, ఆధారపడదగిన కామ్రేడ్‌గా

రాజు ఎదిగాడు. ఇలా శ్రీకాకుళం–కోరాపుట్ జిల్లాల్లో కొండ బారిడి, నాగావళి, నారాయణపట్నం ఎ.సి. కమిటీల్లో వుంటూ మంచి పాత్ర పోషించాడు.

కామ్రేడ్ రాజు అందరితో స్నేహ పూర్వకంగా వుంటూ కలిసిపోయేవాడు. అలవాటులేని గెరిల్లా జీవితాన్నీ, ఆహారపు అలవాట్లను అధిగమించి నిలబడ్డాడు. రాజు తన జీవితంలో ఇతరులకు సహకరించడం ప్రధానంగా వుండేది. ఇలా డివిజన్‌లోని కామ్రేడ్స్ అందరిపై చెరిగిపోని ముద్ర వేశాడు. ప్రజల్లో కూడా సునాయసంగా కలిసిపోయి ప్రజలను వివిధ నిర్మాణాల్లోకి తీసుకువచ్చి ఉద్యమంలో భాగం చేశాడు.

2007లో కా. రాజుకు పెళ్లయింది. వైవాహిక జీవితంలో సహచరులు ఎంతో కలిసి మెలసి జీవించారు, ఒకరికొకరు సహకరించుకున్నారు.

కామ్రేడ్ రాజు మంచి కవి, రచయిత, కళాకారుడు, గాయకుడు. తన పోరు గురువైన చంద్రన్న మీద చాలా చక్కగా పాట రాశాడు. అలాగే అమరులైన సహచర కామ్రేడ్స్‌పై కూడా పాటలు రాశాడు. కువ్వి భాషలోనూ పాటలు రాసి, కువ్వి ప్రజల గుండెల్లో కొలువయ్యి–వారి ఆటపాటల్లో భాగమయ్యాడు.

కామ్రేడ్ రాజు నాల్కో ఆపరేషన్‌లో మొదట కమ్యూనికేషన్ మ్యాన్‌గా ఉన్నాడు. తర్వాత అవసరరీత్యా అసాల్ట్ టీంలోకి మారాడు. కామ్రేడ్ రాజు సభ్యుడిగా వున్న మూడవ అసాల్ట్ టీంపై శత్రువు కేంద్రీకరించి రాపిడ్ ఫైర్ చేశాడు. అయినప్పటికీ కామ్రేడ్ రాజు గొప్ప సాహసంతో తన కర్తవ్య నిర్వహణలో ముందుకు దూసుకుపోయాడు. ఫెన్సింగ్‌ను కత్తిరించి లోపలికి వెళ్లే ప్రయత్నం చేస్తుండగానే తుపాకీ గుళ్ల వర్షంలో వళ్లంతా జల్లెడగా మారి కామ్రేడ్ రాజు నేలకొరిగాడు. మిలిటరీ రంగంలో అనేక రకాలుగా ఆధారపడదగ్గ కామ్రేడ్‌గా ఎదుగుతున్న రాజును కోల్పోవడం ఎంతో నష్టదాయకం. తనను కోల్పోవడం శ్రీకాకుళం– కోరాపుట్ ఉద్యమానికి కూడా ఎంతో నష్టదాయకం.

గ్రామ గ్రామంలో రాజు అమరత్వాన్ని ప్రచారం చేద్దాం. అమరుల ఆశయాల్ని తుదికంటా ముందుకు తీసుకువెళుదామని ప్రతినబూనుదాం. ★

---

(...25వ పేజీ తరువాయి)

ప్రజల డిమాండ్ మేరకు 350 రూపాయలకు కొనుగోలు చేస్తామని ఒప్పుకున్నారు. తక్కినవాటికి ఒప్పుకోలేదు.

తరువాత రోజు జి.మాదుగుల, మద్దిగరువు ప్రజలు, దళం కలిసి షావుకార్లతో చర్చలు జరపగా గొచ్చకందులు అన్నీ ఒకే రేటుకి కొనుగోలు చేస్తామని ఒప్పుకున్నారు.

బూసిపుట్ ఏరియాలో 35–39 రూపాయలకే కొనుగోలు చేస్తున్నారు. మిలీషియా, సంఘాలు రెండు వారాలు మీటింగ్ చేసి చెప్పినా వ్యాపారస్తులు, ప్రజలు నిర్ణయించిన కిలోకు 50 రూపాయల ధరకు కొనుగోలు చేయలేదు. దానితో సంఘాలు షావుకార్లు చవకగా కొన్న 30 బస్తాల కందులను బండిలో వేసి జాంగూడ గ్రామానికి తరలించారు. కిలో 50 రూపాయలకు కొనుగోలు చేస్తేనే షావుకార్లకు తిరిగి ఇస్తామని లేకపోతే ప్రజలకు పంపిణీ చేస్తామని చెప్పారు. న్యాయమైన ధరకు కొనకపోతే కొనుగోలు ఆపమని చెప్పి వ్యాపారాలు బందు పెట్టించారు.

జాంగూడ, కుముడా షావుకార్లతో దళం, ప్రజలు కలిసి చర్చించడంతో నిర్ణయించిన రేట్లకు కొనుగోలు చేయడానికి ఒప్పుకున్నారు. అలాగే పసుపు, కందులు, చీపుర్లు, చింతపండు ప్రజలు నిర్ణయించిన ధరకు కొనాలని నిర్ణయం జరిగింది. అప్పటివరకు తక్కువ ధరకు కొన్న కందులకు 45 రూపాయల చొప్పున ఇప్పించటం జరిగింది. తర్వాత వ్యాపారుల నుంచి సీజ్ చేసుకున్న బస్తాలను వాళ్లకే అప్పజెప్పడం జరిగింది. మిలీషియా, ప్రజలు కలిసి సాధించుకున్న రేట్లకే కొనుగోలు చేయాలని విస్తృతంగా ప్రచారం చేశారు. కోరుకొండ సంతలో ప్రజలు నిర్ణయించిన రేట్లకే కొనుగోలు చేయాలని మీటింగ్ చేశారు. జంతాపై పక్కతోటగూడలో కూడా జాన్బా వ్యాపారులను పిలిచి రేట్ల కోసం చర్చలు జరిపారు. వ్యాపారులు ఒప్పుకోలేదు. తరువాత జంతాపై సంతలో ప్రజలు నిర్ణయించిన రేటుకే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు బందు పెట్టించారు.

ప్రధానంగా గొచ్చకందుల రేట్లు పాడేరు డివిజన్లో 45 రూ., చింతపల్లి డివిజన్లో 50 రూ.లు (ఉద్యమ ప్రాంతాల్లో) అమలైనాయి.

బూసిపుట్ పాకెట్‌లో ప్రధానంగా ఎ.ఆర్.సి.ఎస్.లు ముందుండగా, మద్దిగరువు పాకెట్‌లో ఎ.ఆర్.సి.ఎస్.లు కలిసివచ్చే బూర్జువా పార్టీల లోకల్ లీడర్లను కలుపుకుని సంతల్లో సభలు నిర్వహించాయి.

## ప్రొక్లైనర్లను తగులబెట్టి బాక్సైట్ రోడ్లను అడ్డుకుంటున్న ప్రజలు

విశాఖ ఏజెన్సీలో వున్న బాక్సైట్‌ను తరలించుకుపోవడానికి బాక్సైట్ రోడ్లు విస్తృతంగా వేస్తున్నారు. ఒక్కొక్క రోడ్డు 45 మీటర్ల వెడల్పుతో వేస్తున్నారు. కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తున్నారు. బాక్సైట్ కోసం కాదు ప్రజల కోసమని చెప్పి వేస్తున్నారు.

ముంచింగ్‌పుట్ మండలంలో లక్ష్మిపురం పంచాయితిలో రోడ్డు పనిలో వున్న ఒక ప్రొక్లైనర్, ఒక ట్రాక్టరు, ఒక మిక్చర్ మిషన్‌ను 2009 డిసెంబర్ నెల మొదటి వారంలో మిలీషియా తగులబెట్టింది. దీనివల్ల 50 లక్షల ఆస్తి నష్టం జరిగింది.

పెదబయలు మండలం గోమంగి పంచాయితిలో 2009 డిసెంబర్‌లో రెండు ప్రొక్లైన్లు, ఒక స్కూటర్, తగులబెట్టారు. బాక్సైట్ రోడ్లను అడ్డుకుంటాం, బాక్సైట్ రోడ్లను వేస్తున్న వాహనాలను తగులబెడతాం అని రోడ్డు పనులు చేస్తున్న వాళ్లను హెచ్చరించి విడిచిపెట్టారు. దీనివల్ల 60 లక్షల ఆస్తి నష్టం జరిగింది.

చింతపల్లి మండలం, నిమ్మపాడు పంచాయితిలో నిమ్మపాడు నుంచి కొడుముసారికి వేస్తున్న రోడ్డు పనిలోని రెండు ప్రొక్లైన్లు 2009 డిసెంబరు చివరి వారంలో తగులబెట్టారు. దీనివల్ల 60 లక్షల ఆస్తి నష్టం జరిగింది. ప్రొక్లైనర్లతో రోడ్లు వేస్తుంటే పోలీసు బలగాలు వాటికి రక్షణగా ఏరియాలో కూంబింగ్‌లు చేస్తున్నాయి. శత్రువు కళ్లు గప్పి మిలీషియా వాటిని తగులబెడుతున్నది.

## బాక్సైట్ నమూనాలను తీసుకువెళ్తున్న వాళ్లను తన్నిన ప్రజలు

2009, డిసెంబర్ 13న చింతపల్లి ఏరియా జెర్రెల, గోపరం, కుంద్రుపల్లె బిడింగ్‌లకు వెళ్లి బాక్సైట్ నమూనా కోసం మట్టిని తరలిస్తున్న వాళ్లను కుంద్రుపల్లె ప్రజలు పట్టుకొని తన్నారు. సి.పి.ఐ. పార్టీ గూడెం మండల అధ్యక్షుడు సాగిన సోమలింగాన్ని కూడా తన్నారు. వాళ్లకు సంబంధించిన జీపు, మోటారు సైకిల్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. బాక్సైట్ కోసం ఎవరు వచ్చినా వదిలేది లేదని తెగేసి చెప్పారు. అంతకు ముందురోజు సుమారు 170 మంది గ్రేహౌండ్స్ పోలీసులు జెర్రెల పాకెట్‌ని కవర్ చేశారు. నమూనాలు సేకరించడం పూర్తయిన తర్వాత పోలీసులు వెళ్లిపోయారు. రాత్రివేళ బాక్సైట్ నమూనాను తీసుకెళ్తున్న జీప్‌ను ప్రజలు పట్టుకున్నారు.

పనసపుట్‌లో పోలీసు స్టేషన్ తరహాలో నిర్మిస్తున్న రెండంతస్తుల పంచాయితి భవనాన్ని మిలీషియా, ప్రజలు సుమారు 150 మంది గునపాలతో కూల్చివేశారు. ఇది డిసెంబరు 31 రాత్రి జరిగింది. ఇది కె.గుమ్మ బ్లాక్ మల్కన్‌గిరి జిల్లాలో వుంది.

## బూసిపుట్ పాకెట్‌లో జె.ఎన్.ఎం. శిక్షణ

పెద్దబయలు ఏసీ పరిధిలో బూసిపుట్ పాకెట్‌లోని 19 గ్రామాల్లోని 60 మంది యువతీ, యువకులకు 15 రోజులు జె.ఎన్.ఎం. శిక్షణ కార్యక్రమం జరిగింది. దీనికి ముందు జరిగిన కళా వర్క్‌షాప్‌లో వచ్చిన కళారూపాలు, పాటలు, ముఖ్యంగా ధింసాను ప్రజా పోరాటాలకు అనుగుణంగా మలిచి ప్రజల వద్దకు తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రోగ్రాం జరిగింది. 19 గ్రామాల నుంచి ఎంపిక చేసిన యువతీ యువకులు ఇందులో శిక్షణ పొందారు. దీనికి కావాల్సిన తిండి ఏర్పాట్లు పూర్తిగా ప్రజలే చేశారు. నేర్చుకున్న దాన్ని బూసిపుట్ సంతలో ప్రదర్శించారు. అపరాల గిట్టుబాటు ధరల పోరాటంలో భాగంగా అయిదు పంచాయితీల ప్రజలు సుమారు 4 వేల మంది ఈ ప్రదర్శనకు హాజరయ్యారు. క్రిష్టియానిటీ, హిందూ మతాలు వచ్చిన తర్వాత ధింసా వేయడం నామోషిగా మారిన కొన్ని గ్రామాల ప్రజలు తమ సంప్రదాయాలను కాపాడుకోవాలని, తమ గ్రామాలకు వచ్చి నేర్పించాలని మాట్లాడారు. ఈ ప్రదర్శనకు మిలీషియా రక్షణ ఏర్పాట్లు, తిండి ఏర్పాట్లు చేశారు.

## సారా పోరాటాలు

2009, ఆగస్ట్–సెప్టెంబర్ నెలలో మహిళలు పెద్ద ఎత్తున కదిలి మద్దిగరువు బూసిపుట్, గోమంగి, జంతాపై, కోరుకొండ సంతలల్లో అమ్ముతున్న సారాను పారబోశారు. సారా వండడం, అమ్మడం, తాగడం మానుకోవాలని సభలు నిర్వహించి చెప్పారు. జంతాపై సంత నుండి సారా వండడం కోసం తీసుకు వెళ్తున్న ఆంధ్రా షావుకారి పంచదారను మిలీషియా స్వాధీనం చేసుకుంది. సారా కోసం పంచదార గానీ బెల్లం గాని అమ్మవద్దని పోస్టర్లు మీటింగుల ద్వారా ప్రచారం చేసి చెప్పారు.

ఇంజేర్, మద్దిగరువు, బొంగరం, కిల్లంకోట, గోమంగి, బూసిపుట్, పనసపుట్ ఇలా లోపల వున్న అన్ని పంచాయితీ గ్రామాలలో సారాను పారబోశారు. అమ్మకూడదని హెచ్చరించారు.

## జి.సి.సి. అవినీతిపై ప్రచారం

ఏజెన్సీ వ్యాప్తంగా జి.సి.సి. డిపోలల్లో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతున్నది. ప్రజలకు అందాల్సిన బియ్యం నల్లబజారుకు తరలిపోతున్నది. చాలా డిపోలల్లో బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు ప్రజలకు దొరకడం లేదు. ఈ అవినీతిని బహిర్గతం చేస్తూ ప్రజలు పోస్టర్ల ద్వారా ప్రచారం చేశారు. జి.మాడుగుల మండల వ్యాప్తంగా గోడ పత్రికలు అంటించారు.

మద్దిగరువు, బూసిపుట్, జంతాపై సంతల్లో ఎ.ఆర్.సి.ఎస్.ల నేతృత్వంలో సభలు జరిగాయి. బూసిపుట్ సభకు, జాంగూడ, బూసిపుట్, పనసపుట్ పంచాయితీల ప్రజలు సుమారు రెండు వేల మంది హాజరయ్యారు.

## పి.ఎల్.జి.ఎ. ఆవిర్భావ వారోత్సవాలు

పేద ప్రజల విముక్తి కోసం అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేస్తూ దోపిడీ పాలక వర్గాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజా

విముక్తి గెరిల్లా సైన్యం ఆవిర్భావ వారోత్సవాలను గాలికొండ ఏరియా ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వారోత్సవాలను ఎలాగైనా భగ్నం చేయాలని శత్రువు పెద్ద ఎత్తున బలగాలను మోహరించి, భయానక వాతావరణం సృష్టించినప్పటికీ ప్రజలు విజయవంతంగా పి.ఎల్.జి.ఎ. పండగను జరుపుకున్నారు.

ముందుగానే గూడెం, కొయ్యూరు, చింతపల్లి, రింతాడా, కె.డి.పేట, సెంటర్లలలో పోస్టర్లు, బ్యానర్ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారు. ఈసారి కె.డి.పేట, గొలుగొండ పరిసర ప్రాంతాల్లో కూడా బ్యానర్లు, పోస్టర్లు వేయడం ద్వారా శత్రువుకు మరింత కలవరం కలిగింది. దాంతో మైదాన ప్రాంతంలో కూడా పెద్ద ఎత్తున బలగాలను మోహరించారు. అయినప్పటికీ ఏరియా మొత్తంలో నాలుగు చోట్ల సభలు విజయవంతం అయ్యాయి.

ఎర్రగడ్డ పరిధిలోనూ డిసెంబర్ 2న సైన్యం ఆవిర్భావ దినం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో 200 మంది ప్రజలు పాల్గొన్నారు, ఇందులో 70 మంది మహిళలున్నారు. సభకు ముందు ఊరేగింపు జరిగింది.

కన్నవరం పరిధిలో జరిగిన సభకు ముందు నుండే రక్షణ ఏర్పాట్లు జరిగాయి. సభ జరిగిన గ్రామంపై శత్రువు కేంద్రీకరణ ఎక్కువగా వుంటుంది. కనుక అదనపు జాగ్రత్తలు తీసుకొని సభను విజయవంతం చేశారు. సభకు హాజరైన 400 మందిలో దాదాపు 300 మంది యువతీ యువకులే వున్నారు. సభకు ముందు సాంప్రదాయక ఆయుధాలు ధరించిన యువతీ యువకులు రెండు లైన్లుగా నిలబడి పెద్దగా నినాదాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం రెండున్నర గంటలపాటు మధ్య మధ్య పాటలతో సభ ఉత్సాహంగా జరిగింది.

ఎ.ఆర్.సి.ఎస్. పాకెట్ కమిటీ ఆధ్వర్యంలో కొయ్యూరు పరిధిలో రెండు గ్రామాలలో సభలు జరిగాయి. డిసెంబర్ 2న జరిగిన ఈ సభలలో 150 మంది ప్రజలు (ఇందులో 60 మంది మహిళలు) పాల్గొన్నారు. శత్రువు తీసుకువస్తున్న గ్రీన్‌హంట్ దాడిని తిప్పికొట్టాలని, అడవిపై సర్వాధికారం ఆదివాసీలకే వుండాలని ఈ సభల్లో వక్తలు మాట్లాడారు. బాక్సైట్ వెలికితీతకు వ్యతిరేకంగా ప్రజలందరు మిలీషియా నిర్మాణాల్లోకి సంఘటితం కావాలని పిలుపునిచ్చారు.

## గ్రీన్‌హంట్‌ను నిరసిస్తూ విజయవంతమైన బంద్

దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ నాయకత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పార్టీపై, ప్రజలపై పెద్ద ఎత్తున దాడిని చేపట్టింది. దీనికి నిరసనగా ఎస్.జడ్.సి. ఇచ్చిన పిలుపు మేరకు ఏరియాలో నవంబర్ 4,5 తేదీల్లో బంద్ విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా మిలీషియా పలు మిలిటెంట్ చర్యలు చేపట్టింది.

2009, అక్టోబర్ 29న గూడెం నుండి సీలేరు వెళ్లే ప్రధాన రహదారికి అడ్డంగా చెట్లు నరికివేసి రోడ్డును తవ్వేశారు. మొత్తం ఒకటిన్నర కిలో మీటర్ల పరిధిలో అడ్డంకులు సృష్టించారు. ఇది ఎ.పి. డి.జి.పి. సందర్శించిన రోజునే చేయడం వల్ల పోలీసులకు తీవ్రమైన ఆందోళనను కల్గించింది. అలాగే కె.డి.పేట నుండి చింతపల్లి వెళ్లే ప్రధాన రహదారికీ, నర్సీపట్నం నుండి చింతపల్లికి వెళ్లే ప్రధాన రహదారికీ అడ్డంగా చెట్లు నరికి అడ్డంకులు సృష్టించారు. బ్యానర్లు కట్టి, పోస్టర్లు అంటించారు. అలాగే కొయ్యూరు మండల కేంద్రానికి దగ్గరగా వున్న ఫారెస్టు హౌస్‌ను దగ్ధం చేసారు. రోడ్డును దిగ్బంధనం చేశారు.

## ప్రొక్లైనర్‌ను ధ్వంసం చేసిన మిలీషియా

బాక్సైట్ తరలింపు కోసం వేస్తున్న రోడ్లలో భాగంగా తూర్పు గోదావరి జిల్లా వై. రామవరం మండలం పాతకోట, గుర్తేడు

**సోషలిస్టు పరివర్తనా కాలంలో పితృస్వామ్యంపై పోరాడ్డం చెప్పకున్నంత సులభంగా జరిగేది కాదు. పునాదిలోనూ, ఉపరితలంలోనూ వర్గ పోరాటాన్ని ముందుకు తీసుకుపోవడం ద్వారా మాత్రమే అది సాధ్యమవుతుంది. నూతన ప్రజాస్వామిక విప్లవ దశలో వర్గ పోరాట పురోగమనంపై మహిళా విముక్తి ఉద్యమం ఏవిధంగానైతే ఆధారపడ్డం మరోవైపు దానికి దోహదపడడం జరుగుతుందో, అలాగే సోషలిజంలో కూడా వర్గ పోరాట పురోగమనమూ ఉత్పత్తి రంగంలో బ్యురాక్రసీ ప్రతిఫలనాలకు వ్యతిరేకంగానూ, భావాల రంగంలో బూర్జువాలకు వ్యతిరేకంగానూ జరిగే పోరాటమూ, పితృస్వామిక వ్యతిరేక పోరాటం లోతును పెంచి బలోపేతం చేసి సుసంపన్నం చేస్తాయి.**

**'మహిళా సమస్య పట్ల మన దృక్పథం' నుంచి**

పంచాయితీ పరిధిలోని గుర్తేడు నుండి పాతకోట, సింగనకోట నుండి మర్రిగూడకు, అలాగే గుర్తేడు నుండి పాలగడ్డకు 12 మీటర్ల వెడల్పుతో రోడ్లు వేస్తున్నారు.

దీన్ని అడ్డుకోవడంలో భాగంగా మిలీషియా 2009, డిసెంబర్ 31న రెండు ప్రొక్లైయిన్లనూ, ఒక జీపును, ఒక రోడ్డు రోలర్‌ను తగుల బెట్టారు. దీని వలన కోటి రూపాయలకు పైనే కాంట్రాక్టర్‌కు ఆస్తి నష్టం జరిగింది.

### కాఫీ కోతలు

మర్రిపాకల కాఫీ ఎస్టేట్‌లో ఈ సంవత్సరం కూడా ప్రజలే పూర్తి స్థాయిలో కోసుకున్నారు. అదే సమయంలో తీముల బంద ఎస్టేట్‌లో పోలీసులను కాపలా పెట్టి ఫారెస్టు వాళ్ళు కూలీలతో కోయించినారు. ఈ సంవత్సరం మర్రిపాకల్లో కోస్తే అరెస్టులు చేస్తామనే నిత్య పోలీసు బెదిరింపుల మధ్య ప్రజలు పూర్తి స్థాయిలో కోసుకున్నారు. పంపకాలు జరిగిన విధంగానే ఎవరి తోటల్లో వారే కోసుకున్నారు. ప్రజలు కోతలు సాగించిన 20 రోజుల పాటు జన మిలీషియా, మిలీషియా రక్షణ ఏర్పాట్లలో వున్నాయి. మర్రిపాకల కాఫీ పళ్లు కాసి వృధాగా పోతున్నాయని పత్రికలు ప్రచారం చేశాయి. దీన్ని గేలి చేస్తూ ప్రజలు కోతలు సాగించడంతో ఫారెస్టు వాళ్ళు, పోలీసులు ఏం చేయలేక పోయారు.

## ఎన్.టి.

## వరంగల్ జిల్లా

### ప్రజాశత్రువులకు శిక్షలు

జిల్లాలోని పినపాక మండలం చొప్పల గ్రామానికి చెందిన సాలాల్ అనే వ్యక్తి ప్రతిఘటన పార్టీ కార్యకర్తగా పని చేస్తూ పోలీసు ఇన్ఫార్మర్‌గా తయారయ్యాడు. చుట్టు పక్కల గ్రామాల్లోని యువకులను కూడా ఇన్ఫార్మర్లుగా తయారు చేస్తున్నాడు. మరోవైపు ప్రతిఘటన కార్యకర్తలతో కలిసి మావోయిస్టు పార్టీ సానుభూతిపరుల, కార్యకర్తల ఇళ్లపై దాడులు చేస్తున్నాడు. ఫలితంగా 2009, అక్టోబర్ 15న సాలాల్‌ను గెరిల్లాలు చంపేశారు. ఈ చర్య ఇన్ఫార్మర్లలో భయాందోళనలు కల్గించింది.

తాడ్వాయి మండలం లింగాల గ్రామానికి చెందిన ఊకే సారయ్య ఎం.సి.పి.ఐ.లో ఇరవై యేళ్లు పని చేశాడు. గ్రామంలో అవినీతికి పాల్పడుతూ పాత ఫ్యూడల్ పద్ధతులను అమలు చేశాడు. ఇతని ప్రజా వ్యతిరేక చర్యలను 2003లో జరిపిన ప్రజాకోర్టులో గెరిల్లాలు విచారించారు. ప్రజాకోర్టులో తప్పు ఒప్పుకున్నప్పటికీ, తర్వాత సైతం అతని ఆచరణ భిన్నంగా లేదు. పైగా పోలీస్ ఇన్ఫార్మర్‌గా మారి దళానికి నష్టం చేయడానికి ప్రయత్నించేవాడు. దీనితో 2009, అక్టోబర్ 17న గెరిల్లాలు ఇతన్ని ఖతం చేశారు.

2009, అక్టోబర్ 21న కె.కె.డబ్ల్యు. డివిజన్‌కు చెందిన మైదాన దళ సభ్యుడు కామ్రేడ్ రమేష్‌ను పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్లో హత్య చేశారు. దీనికి ప్రతీకారంగా, జిల్లాలోని కొత్తగూడెం మండల స్థాయి కాంగ్రెస్ నాయకుడిని అక్టోబర్ 28న గెరిల్లాలు కాల్చి చంపారు.

## ఆదిలాబాద్ జిల్లా

### పార్టీ ఆవిర్భావ సభ

ఆసిఫాబాద్ మండలం, కౌరం మొవ్వాడ గ్రామంలో పార్టీ ఆవిర్భావ సభ జరిగింది. ఈ సభకు 13 గూడాలకు చెందిన 300 మంది ప్రజలు హాజరయ్యారు. ఈ సభకు కామ్రేడ్ పున్నం (2009 డిసెంబర్ 2న అమరుడు) అధ్యక్షత వహించి ప్రజలకు పార్టీ చరిత్రను, ప్రజా యుద్ధాన్ని ముందుకు తీస్కెళ్లాల్సిన ఆవశ్యకతను వివరించాడు. మిగతా కామ్రేడ్స్ కూడా ఈ సభలో ప్రసంగించారు.

### అమరవీరుల సంస్మరణ సభలు

నిత్య నిర్బంధంలోనూ జిల్లాలోని మంగి, ఇంద్రవెళ్లి ఏరియాలో మూడు సంస్మరణ సభలు జరిగాయి.

ఆలీగూడెంలో జరిగిన సభలో నాలుగు గూడాలకు చెందిన దాదాపు 60 మంది ప్రజలు పాల్గొన్నారు. వీరిలో 20 మంది మహిళలున్నారు. పి.టి.గూడెంలో జరిగిన సభలో 135 మంది ప్రజలు హాజరయ్యారు. పూనెగూడెంలో జరిగిన సభలో 26 మంది పాల్గొన్నారు.

ఈ సభలలో అమరవీరుల కుటుంబసభ్యులు కూడా కొంత మంది పాల్గొన్నారు. అందరూ అమరుల త్యాగాలను స్మరించుకొని వారి ఆశయాన్ని ముందుకు తీసుకుపోతామని ప్రతిజ్ఞ చేశారు. 'పార్టీని మా గుండెల్లో దాచుకుంటాం' అని ప్రజలు మాట్లాడారు.

సభలతో పాటు ఈ సందర్భంగా పోస్టర్లు, బ్యానర్లతో కూడా కొంత మేరకు ప్రచారం జరిగింది.

### డోర్లి-2 ఓపెన్ కాస్ట్‌పై దాడి

గ్రీన్‌హంట్‌నూ, ఓపెన్ కాస్టలనూ వ్యతిరేకిస్తూ జిల్లా డోర్లి-2 ఓపెన్ కాస్ట్‌పై పి.ఎల్.జి.ఎ. బలగాలు దాడి చేశాయి. ఈ దాడిలో భాగంగా వివిధ రకాల 15 వాహనాలను దగ్ధం చేశారు. నాలుగు వాకీటాకీలు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా అక్కడ చేరిన కార్మికులనూ, సంఘ నాయకులను ఉద్దేశించి పి.ఎల్.జి.ఎ. ప్రసంగించింది. ★

# ముక్రాం డెలిబరేట్ ఆంబుష్

## చిదంబరం గ్రీన్‌హంట్‌కు ప్రజాయుద్ధపు ధీటైన (రెడ్) జవాబు!

**76 మంది సి.ఆర్.పి.ఎఫ్.ను మట్టుబెట్టి ఆయుధాలు స్వాధీనం చేసుకుని ప్రజాయుద్ధంలో కొత్త చరిత్ర సృష్టించిన పి.ఎల్.జి.ఎ. బలగాలకు విప్లవ జేజేలు! సాహసంగా పోరాడి అమరులైన కామ్రేడ్స్‌కు అరుణారుణ జోహార్లు!!**

ఏప్రిల్ 6న ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు జరిగిన కాల్పుల్లో 75 మంది సి.ఆర్.పి.ఎఫ్., ఒక స్థానిక హెడ్ కానిస్టేబుల్ హతమయ్యారు. 300 మంది పి.ఎల్.జి.ఎ. బలగాలు పాల్గొన్న ఈ ఘటనలో 8 మంది కామ్రేడ్స్ సాహసంగా పోరాడి అమరులయ్యారు. అందులో ఇద్దరు సెక్షన్ కమాండర్లు, ఇద్దరు డిప్యూటీ కమాండర్లు, నలుగురు సభ్యులున్నారు. ఈ సాహసోపేతమైన గెరిల్లా దాడిలో పి.ఎల్.జి.ఎ. 21 ఎ.కె.47., ఒక ఎల్.ఎం.జి.లతో పాటు మొత్తం 75 ఆయుధాలను స్వాధీనం చేసుకుంది. చిదంబరాన్ని రాజీనామా చేయించిన ఈ ప్రతిఘటన పి.ఎల్.జి.ఎ.దాడుల చరిత్రలోనే నూతనాధ్యాయాన్ని లిఖించింది.

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతెవాడ జిల్లాలోనూ, ఇతర ప్రాంతాల్లోను ఆదివాసీ ప్రజలపై నిత్యం దాడులు, అరెస్టులు, అత్యాచారాలు, బూటకపు ఎదురు కాల్పులు చేస్తూ భయ బీభత్సాలు సృష్టిస్తున్న సి.ఆర్.పి.ఎఫ్., స్పెషల్ బలగాలపై ప్రతిదాడి చేయాలన్న 5, 6 నెలల తీవ్ర ప్రయత్నంలో భాగంగానే ఈ దాడి జరిపి విజయం సాధించామని డీకే ఎస్.జడ్.సి. అధికార ప్రతినిధి గుడ్సా ఊసెండి ఒక ప్రకటనలో వివరాలు అందించాడు. సీసీ సభ్యుడు కామ్రేడ్ పటేల్ సుధాకర్ రెడ్డి, కేంద్ర ఇంటెలిజెన్సీ డైరెక్టర్ కామ్రేడ్ శాఖమూరి అప్పారావుల బూటకపు ఎదురుకాల్పుల లాంటి ఘటనలకూ, గ్రీన్‌హంట్ దాడులకు వ్యతిరేకంగా ఈ ఘటన జరిగినట్లు చెప్పాడు.

దోపిడీ పాలకవర్గాల గుండెల్లో గుబులు పుట్టించిన ఈ ఘటన విప్లవ శ్రేణుల్లో గొప్ప ఉత్సాహాన్ని నింపింది. బలమైన శత్రువుతో గెరిల్లా పద్ధతుల్లో పోరాడి విజయం సాధించగలమన్న విశ్వాసాన్ని పెంచింది.

కిరాయి సైనిక బలగాల్లో తీవ్ర స్థాయిలో నిరాశ నిస్పృహలు నెలకొన్నాయి. దోపిడీ వర్గ రాజకీయ పార్టీలయిన బి.జె.పి., కాంగ్రెస్‌లు నక్సలైట్ల అణచివేతకు తీవ్ర చర్యలు తీసుకోవాలని సైన్యాన్ని దింపినా, విమాన దాడులు చేసినా అన్ని రకాల మద్దతు వుంటుందని సిగ్గు విడిచి నగ్నంగా వర్గ దురహంకారాన్ని చాటుకున్నాయి. తక్షణ చర్యలు చేపట్టాలంటూ సి.పి.ఎం. తన రివిజనిస్టు స్వభావాన్ని బయటపెట్టుకుంది.

కేంద్ర, రాష్ట్ర కేబినేట్ మంత్రులు అప్పటికప్పుడు ఢిల్లీ, రాయపూర్, హైదరాబాద్ లాంటి చోట్ల హడావుడిగా సమావేశాలు జరిపి పరిస్థితి మీద అంచనాలు వేస్తూ తక్షణ చర్యలకు పథకాలు వేసినా, హై అలర్టు, రెడ్ అలర్టులు ప్రకటించినా పెద్ద సంఖ్యలో బలగాలనూ, హెలికాప్టర్లను సమకూర్చినా పోయిన పరువు దక్కలేదు. అందుకే నాలుగు రోజుల తర్వాత కేంద్ర హోంమంత్రి చిదంబరం దంతెవాడ సంఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ ప్రధానికి రాజీనామా లేఖ రాశాడు, బహిరంగంగా ప్రకటించాడు. తమ బలగాల్లో నైతిక స్థైర్యాన్ని నింపకపోయినా శవాలకు 38 లక్షల నష్టపరిహారం ప్రకటించడమే కాకుండా కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తూ, మరల మరల బలిపశువులను వారి నుండే సిద్ధం చేస్తున్నారు. సి.పి.ఐ.(మావోయిస్టు) పేరుతో కరపత్రాలు తీసి సాధారణ పోలీసులకు చేసిన విజ్ఞప్తిలో "పోలీసులారా మీరు బలిపశువులు కావద్దు. దోపిడీ వర్గాల సేవలో పీడిత ప్రజలకు వ్యతిరేకం కావద్దు" అని కోరింది. ఈ సంఘటన తర్వాతనైనా మరొకసారి ఆలోచించాల్సిందిగా సాధారణ పోలీసులను కోరుతున్నాం.

పీడిత ప్రజల్ని ఖాళీ చేయించి, సామ్రాజ్యవాదులకు, దళారీలకు భారత ఖనిజ సంపదలను దోచిపెట్టే బృహత్తర పథకంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజలపై తలపెడుతున్న యుద్ధాన్ని విప్లవ ప్రజలు ప్రతిఘటిస్తారు. దోపిడి వర్గాలు, వారి పాలక ప్రభుత్వాలు ప్రజాయుద్ధంలో కుక్క చావు చావక తప్పదు. 2009 లోనే 200 మందికి పైగా ఛత్తీస్‌గఢ్ ప్రజల్ని, పార్టీ నాయకుల్ని హత్యగావించి పదుల గ్రామాల్లో వందల ఇండ్లు తగలబెట్టి, అనేక మంది మహిళలపై అత్యాచారం చేసిన బలగాలపై ప్రజలు తీవ్ర కసితో ఉన్నారు. నరమేధం ఇలానే సాగితే ప్రతిఘటన ఇంకా తీవ్ర స్థాయిలో వుంటుంది. ప్రజాయుద్ధ పురోగమనంలో నష్టాలు, కష్టాలు భరిస్తూ అమరుల త్యాగాలను ఎత్తిపడుతూనే మరిన్ని విజయాలు సాధిస్తాం. పశ్చిమ మిద్నాపుర్ రెయిడ్, కోరాపుట్ ఆంబుష్‌లలో శత్రువును మట్టుబెట్టి ఆయుధాలు స్వాధీనం చేసుకున్న పి.ఎల్.జి.ఎ. బలగాలకు ఈ సందర్భంగా జేజేలు చెబుదాం.